అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరెట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటి, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరెట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆ ప్రాజెక్టుల్లో జల కళ..
సీఎం చంద్రబాబు రియాక్షన్

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :340 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ సోమవారం- 11 - ఆగస్టు- 2025

హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న సీఎం
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ యంత్రాంగం సూచన
- వరద నివారణ చర్యలపై అధికారులకు సూచనలు
- వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు

భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబాద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని - మిగతా 2 లో

బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో కలిసి ప్రధాని మోదీ మెట్రో రైడ్

- బెంగళూరు ఎల్లో లైన్ మెట్రో ప్రారంభోత్సవంలో ఆసక్తికర దృశ్యం
- ప్రధాని మోదీతో సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఆప్యాయ సంభాషణ
- మెట్రోలో ప్రధానికి ఇరువైపులా కూర్చుని ముచ్చటించిన కాంగ్రెస్ నేతలు
- రాజకీయ విమర్శలు పక్కనపెట్టి నవ్వుతూ కనిపించిన నేతలు
- టెక్ హబ్ ఎలక్ట్రానిక్స్ సిటీని కలుపుతూ ఎల్లో లైన్ మెట్రో ప్రారంభం

కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తరచూ తీవ్ర విమర్శలు చేసే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు... ఆయనతో ఎంతో ఆప్యాయంగా, - మిగతా 2 లో

జనసేన కేంద్ర కార్యాలయంలో ల్యాండ్ అయిన తెలంగాణ మంత్రులు

- మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలోని తెలంగాణ మంత్రులు ప్రైవేటు కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు
- జనసేన పార్టీ కార్యాలయం హెలిప్యాడ్‌లో దిగిన హెలికాప్టర్
- ఉప ముఖ్యమంత్రి భట్టి బృందానికి పవన్ కల్యాణ్ తరపున స్వాగతం
- స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హరిప్రసాద్
- తిరుగు ప్రయాణంలో మంత్రులకు కొండపల్లి బొమ్మలు
- బహూకరించిన జనసేన నేతలు
- భట్టితో పాటు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు

బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- కాషాయ దళంలో చేరిన గువ్వల బాలరాజు
- హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కండువా కప్పి
- ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర చీఫ్
- గువ్వలతో పాటు మరికొందరు నియోజకవర్గ నేతలు కూడా బీజేపీలో చేరిక
- బీఆర్ఎస్‌లో సరైన గుర్తింపు లేదనే అసంతృప్తితో ఉన్న గువ్వల
- ఆయన చేరికతో తమ పార్టీ మరింత బలపడుతుందన్న బీజేపీ నేతలు
- కొద్దిరోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఊహాగానాలకు ముగింపు

ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక దేశీయ సాంకేతికత

- మేక్ ఇన్ ఇండియా: ప్రధాని మోదీ
- ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- ఈ ఆపరేషన్ విజయంలో సాంకేతిక, మేక్ ఇన్ ఇండియా పాత్ర ఉందని వెల్లడి
- దేశీయ టెక్నాలజీ, మేక్ ఇన్ ఇండియా కొన్ని గంటల్లో పాకిస్థాన్‌ను మోకరిల్లేలా చేశాయన్నారు మోదీ
- పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేయడంలో దాని సామర్థ్యాన్ని ప్రదర్శించిందని స్పష్టం చేశారు
- ప్రస్తుతం భారత్ ప్రపంచంతో పోటీ పడుతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు
- బెంగళూరు మెట్రో రైలు ఎల్లో లైన్‌ను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు
- నగరంలోని ఐటీహబ్‌ను అనుసంధానించే అనేక కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంతో దీన్ని తీసుకొచ్చారు

'ఆపరేషన్ సిందూర్' విజయం వెనుక భారతీయ సాంకేతికత, మేక్ ఇన్ ఇండియా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశీయ టెక్నాలజీ, మేక్ ఇన్ ఇండియా కొన్ని గంటల్లో పాకిస్థాన్‌ను మోకరిల్లేలా చేశాయన్నారు. 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా ప్రపంచం మొదటిసారిగా భారతదేశం తాలుకా కొత్త ముఖాన్ని చూసిందని, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేయడంలో దాని సామర్థ్యాన్ని ప్రదర్శించిందని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ బెంగళూరులో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు."ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం విజయవంతమైంది. మన భూభాగానికి అవతల చాలా కిలోమీటర్లు చొచ్చుకెళ్లి మరీ - మిగతా 2 లో

ఏపీలో ఎటూ తేలని ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ఆందోళనలో విద్యార్థులు

రాష్ట్రంలో స్థానిక, స్థానికేతర సమస్యతో ఇంజినీరింగ్ రెండోవిడత కౌన్సెలింగ్ వాయిదా పడింది. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు మొదటి విడతలో సీట్లు పొంది, కాలేజీల్లో రిపోర్ట్ చేసినవారు వెంటనే చేరాలని యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కొన్నిచోట్ల హాస్టల్ సదుపాయం కావాలంటే ముందుగానే డబ్బులు చెల్లించాలని, లేదంటే వసతి ఉండదని చెబుతున్నాయి. ఫలితంగా విద్యార్థులు ఏంచేయాలో - మిగతా 2 లో

- స్థానిక, స్థానికేతర కోటాపై హైకోర్టులో కేసు
- పరిష్కారం ఎప్పటికో తెలియక విద్యార్థుల వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది
- తొలివిడతలో సీట్లు పొందినవారు చేరాలంటున్న యాజమాన్యాలు
- మొదటి విడతలో సీట్లు పొంది, కాలేజీల్లో రిపోర్ట్ చేసినవారు వెంటనే చేరాలని యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి
- ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపును వాయిదా వేసిన సాంకేతిక విద్యాశాఖ 'హైకోర్టు ఆదేశాలతో కేటాయింపులు ఆలస్యమవుతాయి
- విద్యార్థులు ఏంచేయాలో తేల్చుకోలేకపోతున్నారు

చిన్న పట్టణాలకూ ఐటీ... కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్

- ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందన
- చిన్న పట్టణాలకు కూడా ఐటీ విస్తరణను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచన
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం
- స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం

'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రచారం

- ఈసీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణలు
- ఈ క్రమంలో ఓటు చోరీ అంశంపై వెబ్ పేజీ ప్రారంభించిన పార్టీ
- వెబ్ పేజీలో ప్రజలు ఈసీ నుంచి జవాబుదారితనం, డిజిటల్ ఓటరు జాబితాల కోసం రాహుల్ చేస్తున్న డిమాండ్ కు మద్దతు తెలియజేయడానికి నమోదు చేసుకోవచ్చు
- భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి మాతో చేరండి" అని పోర్టల్ లో సందేశం ఉంది
- ఓటు చోరీకి వ్యతిరేకంగా తమతో కలిసిరావాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అందులో మేసేజ్

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలపై దేశవ్యాప్త ప్రచారానికి హస్తం పార్టీ శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఒక వెబ్ పేజీని ప్రారంభించింది. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఆ వెబ్ పేజీలో రిజిస్టర్ చేసుకోవాలని దేశ ప్రజలను విజ్ఞప్తి చేసింది. ఆ వెబ్ పేజీలో ప్రజలు ఈసీ నుంచి జవాబుదారితనం, డిజిటల్ ఓటరు జాబితాల కోసం రాహుల్ చేస్తున్న డిమాండ్ కు మద్దతు తెలియజేయడానికి నమోదు చేసుకో వచ్చు. ఈ పోర్టల్ లింక్ పై క్లిక్ చేసి 'ఓటు చోరీ రుజువు, ఈసీ జవాబుదారితనం, డిజిటల్ ఓటరు జాబితా డిమాండ్' - మిగతా 2 లో

డోలీ రహిత ఏజెన్సీనే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గిరిజన ప్రాంతాల్లో రహదారులు లేక అల్లాడుతున్న ప్రజలు
- గిరిజన ప్రాంత ప్రజలు డోలీ కష్టాలు పడుతూనే ఉన్నారు
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు
- గిరిజన ప్రాంతాల్లో అడవిబాట పేరిట కొత్త రోడ్లు ,ఇప్పటికే ప్రారంభించిన పనుల్లో వేగం పెంచాలని పవన్ సూచించారు
- 625 గిరిజన ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు

గిరిజన ప్రాంతాల్లో రహదారులు లేక ఇప్పటి ప్రజలు అల్లాడుతున్న విషయం తెలిసిందే. ఇక గర్భిణిల ప్రసవ వేదన అయితే చెప్పాల్సిన పని లేదు. ఆస్పత్రికి వెళ్లేలోపే పండంటి బిడ్డకు జన్మినిచ్చిన ఘటనలు సైతం ఈ రాష్ట్ర ప్రజలు చాలా చూశారు. ప్రభుత్వాలు మారుతున్నా ఇప్పటికీ గిరిజన ప్రాంత ప్రజలు డోలీ కష్టాలు పడుతూనే ఉన్నారు. దీంతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఆ శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.గిరిజన ప్రాంతాల్లో అడవిబాట పేరిట కొత్త రోడ్లు నిర్మించాలని.. ఇప్పటికే ప్రారంభించిన పనుల్లో వేగం పెంచాలని పవన్ సూచించారు. 625 గిరిజన ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డోలీ రహిత ఏజెన్సీనే ప్రభుత్వ లక్ష్యమని, - మిగతా 2 లో

సంపాదకీయం

ట్రంప్ వృషభ వీరంగాలు

భారత్ ఒకప్పుడు విదేశీ వాణిజ్యానికి సుముఖంగా ఉండేది కాదు. ముఖ్యంగా దిగుమతులను వ్యతిరేకించేది. సహచర అలీనోద్యమ దేశాలతోనైనా, తోటి వర్ధమాన దేశాలతోనైనా అదే వైఖరితో వ్యవహరించేది. వాణిజ్యం, విదేశీ పెట్టుబడుల విషయంలో అన్య దేశాలతో వ్యవహరించడంలో అత్యంత అప్రమత్తంగా ఉండేది. వాణిజ్య భారతావని తలుపులు పూర్తిగా మూసివేశాం. నాలుగు దశాబ్దాల పాటు వాటిని తిరిగి తెరువనే లేదు. పైగా ఎగుమతి దిగుమతులకు భయంకరమైన నిబంధనలు నిర్దేశించాం. అవును, ప్రతి ఎగుమతికీ, ప్రతి దిగుమతికీ లైసెన్స్‌లు, పర్మిట్‌లు తప్పనిసరి. మన దిగుమతులలో అత్యధికం, ఎగుమతులలో కొన్ని ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్ల ద్వారా విధిగా జరుగుతుండేవి. 'చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్' అనే అధికారి ఒకరు మనకు ఉండేవారు. ఆయన కింద ఒక విస్తృత అధికార గణం ఉండేది. వారు దేశవ్యాప్తంగా ఉండేవారు. ఈ అధికార గణం చేసే ఏకైక పని దిగుమతులు, ఎగుమతులకు లైసెన్స్‌లు జారీ చేయడమే! అదొక లాభసాటి వ్యవహారం. ఎవరూ ఎప్పుడూ ఒక ప్రశ్న అడిగిన పాపానికి పోలేదు: 'మంచిదే, దిగుమతులను నియంత్రించే అధికారి ఒకరు ఉండడాన్ని అర్థం చేసుకుంటున్నాం, అయితే ఎగుమతులను నియంత్రించే అధికారి ఎందుకు ఉన్నారు?'. ప్రశ్న స్పష్టమే. సమాధానమే లేదు. ఈ విధానం ఎగుమతులను పెంపొందించలేదు. ఎగుమతుల ఆధారిత తయారీ పరిశ్రమల రంగాన్ని అభివృద్ధిపరచలేదు. విదేశీ మారకద్రవ్య నిల్వలను సమృద్ధం చేయలేదు. ఇదిలా ఉండగా భారత్‌తో సమస్థాయి ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమయ్యే బహిరంగ ఆర్థిక వ్యవస్థ (ఓపెన్ ఎకానమీ)ను అభివృద్ధిపరచుకోవడానికి సంకల్పించాయి. స్వేచ్ఛా వాణిజ్యాన్ని అనుమతించి సుసంపన్నమయ్యాయి.అనేక కారణాల వల్ల భారత ఆర్థిక వ్యవస్థ 1990%-%91లో సంక్షోభం అంచుకు చేరింది. ఆర్థిక సంస్కరణలను అమలుపరచడం భారత ప్రభుత్వానికి అనివార్యమయింది. వాణిజ్య, పారిశ్రామిక విధానాలలో మౌలిక మార్పులతో ఆర్థిక క్రమశిక్షణకు అగ్ర ప్రాధాన్యమివ్వడం ద్వారా భారత్ ఆ సంక్షోభం నుంచి గట్టెక్కింది. అభివృద్ధిపథంలోకి ప్రవేశించి వడివడిగా ముందుకు సాగింది. సుంకాలు తగ్గించాం (సగటు సుంకాన్ని 2013లో 12 శాతానికి తీసుకువచ్చాం), సుంకాలేతర అవరోధాలను తొలగించాం. 'సుంకాలు, వాణిజ్య సాధారణ ఒప్పందం' (జనరల్ అగ్రిమెంట్ ఆన్ టారిఫ్స్ అండ్ ట్రేడ్)పై సంతకం చేసి ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీఓ)లో సభ్య దేశంగా చేరాం. వివిధ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఆర్థిక వ్యవస్థ అనేది ఎటువంటి ప్రతిబంధకాలు లేకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమై ఉండే బహిరంగ ఆర్థిక వ్యవస్థగా ఉండాలనే యథార్థాన్ని భారతీయులు అంగీకరించారని ఆత్మవిశ్వాసంతో చెప్పగలం.దిగ్భ్రాంతికరమైన విషయమేమిటంటే అభివృద్ధి చెందుతున్న దేశాలు బహిరంగ ఆర్థిక వ్యవస్థలుగా మార్పు చెందుతుండగా స్వేచ్ఛా వాణిజ్యానికి ఆద్యులు అయిన అభివృద్ధి చెందిన దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల 'సంరక్షణ' విధానాలకు మళ్లాయి. ఈ విషయంలో అమెరికా పథనిర్దేశం చేసింది. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో ఆ దేశం ఈ విషయంలో మరింత ముందంజ వేసింది. తాత్కాలిక సంక్షోభాన్ని నివారించేందుకు 'సంరక్షణ' చర్యలు చేపట్టడాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే 'సంరక్షణవాదం'ను అధికారిక ఆర్థిక విధానంగా మార్చుకోవడాన్ని ఎలా చూడాలి? భారీ సుంకాలు విధించడమే ట్రంప్ అభిమతం. అందుకు ఆయన ఎవరికీ ఎటువంటి సంజాయిషీ ఇవ్వరు. అపారదర్శక టారిఫేతర చర్యలకు పూర్తిగా అనుకూలుడు. అంతేనా? దిగుమతులను ఆయనెంతగానో నిరుత్సాహపరుస్తున్నారు, పనిగట్టుకుని ప్రతి దేశంతో వాణిజ్య సమతౌల్యతను సాధించేందుకు ఆరాటపడుతున్నారు. అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను అమెరికాలోనే నెలకొల్పుకోవాలి, అమెరికాయేతర దేశాలలో వాటిని నిర్వహించకూడదని ఆంక్షలు విధిస్తున్నారు. తన ఆకాంక్షలను తాను విధించే సుంకాలు నెరవేరుస్తాయని ట్రంప్ విశ్వసిస్తున్నారు.అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను మళ్లీ స్వదేశానికి తీసుకురావాల్సిందేనని ట్రంప్ గట్టిగా వాదిస్తున్నారు. అలా 'దేశభక్తి' చూపని కంపెనీలు అనేక ఆంక్షల నెదుర్కోవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. 'ఇది చేయడం కంటే చెప్పడం తేలిక 'అని హార్వర్డ్ బిజినెస్ రివ్యూ వ్యాఖ్యానించింది, లేదు, నిరసించింది. 'ఒక వస్తువును ఉత్పత్తి చేయడంలో అనేక ప్రక్రియలు ఉంటాయని, వాటన్నిటినీ ఒకే కంపెనీ చేయగలగడం సాంకేతికతలు సంక్లిష్టమైపోయిన ప్రస్తుత కాలంలో అసాధ్యమని, అందుకు అవసరమైన నైపుణ్యాలను ఒకే ఒక్క ప్రదేశంలో సమీకరించడం అంతకంటే అసాధ్యమని' ఆ పత్రిక నిష్కర్షగా చెప్పింది. 21వ శతాబ్ది వస్తూత్పత్తి కార్యకలాపాల సంక్లిష్టతలపై ట్రంప్‌కు ప్రాథమిక అవగాహన కూడా లేదని, ఆయన కాలానికి అనుగుణమైన అధునాతన ఆలోచనలు ఉన్న వ్యక్తి కానేకాదని' అర్థశాస్త్ర విజ్ఞుడు ఒకరు విమర్శించారు. తన లక్ష్యాల సాధనకు సుంకాలను ఆయుధాలుగా ట్రంప్ ఉపయోగించుకుంటున్నారు. తనతో ఏకీభవించి తన షరతులకు అంగీకరించిన ఆస్ట్రేలియా, ఇండోనేసియా, జపాన్, దక్షిణ కొరియా ప్రయోజనాలకు అనుకూలంగాను, తనతో విభేదించిన కెనడా, ఫ్రాన్స్, బ్రిటన్, బ్రెజిల్ ప్రయోజనాలకు ప్రతికూలంగాను ఆయన నిర్ణయాలు తీసుకున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు జరిమానాతో సహా భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. ట్రంప్ సుంకాలపై ఆవశ్యక చర్యలు చేపడతామని న్యూఢిల్లీ ప్రతిస్పందించింది.భారత్ లోబడదు, మోకరిల్లదు అనేది స్పష్టం. ధిక్కరించాల్సిన అవసరం కూడా భారత్‌కు లేదు చర్చల ప్రక్రియ ఎంత సుదీర్ఘమూ, బాధాకరమైనా సుంకాలపై సంప్రతింపులకు మనం మన సుముఖతను స్పష్టంగా ప్రకటించాలి. ట్రంప్ తన సుంకాల విధానంపై పునరాలోచన చేసేలా ఆర్థిక సూత్రాలు ఆయనను బలవంతం చేస్తాయి, సందేహం లేదు. అమెరికా ప్రజలు నిత్యం వినియోగించుకునే వందలాది వస్తువులు, సేవలపై అధిక సుంకాలతో ధరలు పెరుగుతాయి. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను స్వదేశానికి తీసుకురావడంలో తాత్సారం చేస్తాయి. అమెరికాలో ఉద్యోగాలు పెరగవు. అనివార్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు మందగిస్తుంది. 2026లో కాంగ్రెస్ మధ్యంతర ఎన్నికలు ట్రంప్ దురహంకారానికి మంగళం పాడే అవకాశం ఎంతైనా ఉన్నది.ఏ దేశమైనా మరొక దేశానికి లోబడినా, మోకరిల్లినా, అనుగ్రహానికి ప్రాకులాడినా ఆ దేశం అనివార్యంగా మట్టికరుస్తుంది, సందేహం లేదు. విదేశీ సంబంధాలలో మొదటి పాఠమిది. డోనాల్డ్ ట్రంప్‌తో దోస్తీ చేయడంలో నరేంద్ర మోదీ ఈ కఠోర రాజనీతిని మరచిపోయారు. అదృష్టవశాత్తు ట్రంప్ తెంపరితనాన్ని మోదీ ప్రతిఘటిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇది నాకూ, ప్రతి భారతీయునికీ చాలా సంతోషకరమైన పరిణామం. భారత్ కొండలా నిలబడుతుంది, తన ప్రయోజనాలను కాపాడుకుంటుందని వాషింగ్టన్‌కు ఎటువంటి శషభిషలకు తావు లేకుండా న్యూఢిల్లీ స్పష్టం చేయాలి. భారత్ అన్నిటా న్యాయబద్ధంగా ఉంటుంది, న్యాయమైన వాణిజ్యాన్నే చేస్తుంది. పరస్పర లాభదాయకమైన వాణిజ్యానికై సంప్రదింపులు జరిపేందుకు, ఒప్పందాలు కుదుర్చుకునేందుకు సంసిద్ధంగా ఉన్నామని అమెరికాకు తెలియజేయాలి. ఎన్ని కష్టనష్టాలు ఎదుర్కోవలసివచ్చినా భారత్ సదా సదరు బాటలోనే సుస్థిరంగా ముందుకు సాగుతుంది. ఇది ప్రతి భారతీయుని మాట, ప్రధాని మోదీ అనుసరించే బాట.

డోలీ రహిత ఏజెన్సీనే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి - రోడ్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని, రెండు వారాలకు ఒకసారి శాఖా పరంగా సమీక్షించి పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మన్ పథకం ద్వారా రూ.555.6 కోట్లు నిధులు కేటాయించి సహకారం అందించిందని, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకొంటున్నామని, ఇన్ని అవకాశాలు ఉన్నందున అడవి తల్లి బాట పనుల విషయంలో అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అధికారులకు సూచించారు. సవాళ్ళు, అవరోధాలు ఎదురైతే ప్రణాళికాబద్ధంగా అధిగమించాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు.

బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

మొదటిపేజీ తరువాయి - నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజ కవర్గ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. ఆదివారం నాడు హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బాలరాజుకు కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గువ్వలతో పాటు ఆయన అనుచరులు, నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కూడా బీజేపీ సభ్యత్వం స్వీకరించారు.కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుంచి గువ్వల బాలరాజు ఏ పార్టీలో చేరతారనే దానిపై తీవ్రమైన చర్చ నడిచింది. గతంలో తనపై దాడి జరిగినప్పుడు పార్టీ నాయకత్వం అండగా నిలవలేదని, తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీని వీడగా, తాజాగా బీజేపీలో చేరడంతో ఊహాగానాలకు తెరపడింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి గువ్వల బాలరాజు పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన సేవలను పూర్తిగా వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు ఇతర సీనియర్ నాయకులు పాల్గొని గువ్వల బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక దేశీయ సాంకేతికత

మొదటిపేజీ తరువాయి - ఉగ్రవాదుల తండాలను నేలమట్టం చేయడానికి అవసరమైన సత్తా, ఉగ్రవాదులను కాపాడుతున్న పాకిస్థాన్‌ను కొద్ది గంటల్లోనే మోకాళ్లపై కూర్చోబెట్టడానికి అవసరమైన శక్తిసామర్థ్యాల తలూకూ.. నవ భారత్ శక్తిరూపాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతం వెనుక పెద్దఎత్తున మన సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా శక్తిసామర్థ్యాలు ఉన్నాయి."

'ప్రపంచంతో భారత్ పోటీ'

ప్రస్తుతం భారత్ ప్రపంచంతో పోటీ పడుతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. అలాగే నాయకత్వం వహించే స్థితిలో ఉందన్నారు. "మన నగరాలు స్మార్ట్?గా, వేగంగా, సమర్థవంతంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ఆధునిక మౌలిక సదుపాయాలను పూర్తి చేయడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. 21వ శతాబ్దంలో పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు చాలా అవసరం. బెంగళూరు వంటి నగరాలను భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉంచాలి. బెంగళూరుకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. బెంగళూరు ఎల్లప్పుడూ నగర స్థాపకుడు కెంపే గౌడ వారసత్వాన్ని నిలబెట్టుకుంది. ఆయన కలలను నిజం చేస్తోంది. బెంగళూరును న్యూ ఇండియా ఎదుగుదలకు చిహ్నంగా మనం చూస్తున్నాం. దీని ఆత్మ ఆధ్యాత్మిక, సాంకేతిక జ్ఞానాన్ని కలిగి ఉంది" అని మోదీ స్పష్టం చేశారు.

ఎల్లో లైన్‌ను ప్రారంభించిన మోదీ

బెంగళూరు మెట్రో రైలు ఎల్లో లైన్‌ను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. నగరంలోని ఐటీహబ్‌ను అనుసంధానించే అనేక కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంతో దీన్ని తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రధాని ఆర్వీ రోడ్డు నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మెట్రో స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ప్రయాణ సమయంలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, శోభా కర్లాందజే, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కెఎస్ఆర్ బెంగళూరు రైల్వే స్టేషన్ నుంచి ఆర్వీ స్టేషన్ వైపు ప్రధాని కాన్వాయ్ వెళ్తుండగా రోడ్డుకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో గుమిగూడిన ప్రజలు 'మోదీ, మోదీ' అని నినాదాలు చేశారు. మోదీ కాన్వాయ్‌పై పూల వర్షం కురిపించారు.బెంగళూరు మెట్రో ఫేజ్-2 ప్రాజెక్ట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారని అధికారులు తెలిపారు. ఆర్వీ రోడ్డు నుంచి బొమ్మసంద్ర వరకు 19 కి.మీలకు పైగా ఉన్న ఈ మార్గంలో దాదాపు 16 స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ.7,160 కోట్లని స్పష్టం చేశారు. ఎల్లో లైన్ ప్రారంభంతో బెంగళూరులో ఆపరేషనల్ మెట్రో రైలు నెట్ వర్క్ 96 కి.మీలకు పైగా పెరుగుతుందన్నారు. "కొత్త ప్రాజెక్ట్ వల్ల హెూసూర్ రోడ్, సిల్క్ బోర్డ్ జంక్షన్, ఎలక్ట్రానిక్స్ సిటీ జంక్షన్ వంటి అనేక రద్దీగా ఉండే కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. ఎల్లో లైన్ కోసం 3 రైలు సెట్లు వచ్చాయి. నాలుగోది ఈ నెలలో వస్తుంది" అని అధికారులు స్పష్టం చేశారు.

ఏపీలో ఎటూ తేలని ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ఆందోళనలో విద్యార్థులు

మొదటిపేజీ తరువాయి -

తేల్చుకోలేకపోతున్నారు.ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపును వాయిదా వేసిన సాంకేతిక విద్యాశాఖ 'హైకోర్టు ఆదేశాలతో కేటాయింపులు ఆలస్యమవుతాయి. ధర్మాసనం నిర్దేశించినట్లు కచ్చితమైన తేదీని తెలియజేస్తాం' అని వెబ్‌సైట్‌లో సమాచారాన్ని ఉంచింది. ఇక ఈ కేసు ఎప్పటికి తేలుతుందో, సీట్లు ఎప్పటికి కేటాయిస్తారో స్పష్టత లేదు. మరోవైపు మొదటి విడతలో సీట్లు పొందిన అభ్యర్థులకు ఈ నెల 4 నుంచి తరగతులు ప్రారంభించాలని ఉన్నత విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. దీంతో ప్రైవేట్, డీమ్డ్, ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరిన వారికి తరగతులు కొనసాగుతు న్నాయి. దీంతో రెండోవిడతపై ఆశలు పెట్టుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.చేరిన తర్వాత మార్పు : ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తవడంతో రాష్ట్రప్రభుత్వం స్థానిక, స్థానికేతర రిజర్వేషన్‌కు మే నెల 12న ఉత్తర్వులు జారీచేసింది. దీని ప్రకారం బీటెక్ కంటే ముందు నాలుగేళ్లలో ఒక్క సంవత్సరం బయట రాష్ట్రాల్లో చదివినా వారు స్థానికేతరులే అవుతారు. తల్లిదండ్రులు పదేళ్లు సొంత రాష్ట్రంలో ఉన్నట్లు సర్టిఫికెట్లు సైతం సమర్పించాలి. ఏపీలో పదోతరగతి వరకు చదివి, ఇంటర్మీడియట్ తెలంగాణలో చదివినా స్థానికేతరులుగా పరిగణిస్తారు. ఈ జీఓ కంటే ముందే 2023-2024లోనే చాలామంది తెలంగాణలో ఇంటర్మీడియట్‌కు ప్రవేశాలు పొందారు. ఆ తర్వాత వచ్చిన జీఓతో తమ పరిస్థితి మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమను స్థానికేతరులుగా పరిగణించడంపై ముగ్గురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లను ఏపీలో స్థానిక అభ్యర్థులుగా పరిగణించి, వారి దరఖాస్తులు స్వీకరించాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో వారు సాంకేతిక విద్యాశాఖను సంప్రదించారు. ఇలా ఆ ముగ్గురికే సీట్లు కేటాయిస్తే ఇబ్బందు లుంటాయని సాంకేతిక విద్యాశాఖ సీట్ల కేటాయింపును తాత్కాలి కంగా నిలిపివేసి, హైకోర్టును ఆశ్రయించింది.

మరోవైపు ఇంజినీరింగ్‌లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీ¬సెట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు కన్వీనర్ కోటాలో చేరేందుకు ఆసక్తి కనబరచడం లేదు. ఐఐటీ, నీట్, ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో చేరేందుకు తరలిపోతు న్నారు. ఈఏపీసెట్‌లో 1 నుంచి 200 లోపు ర్యాంకులు సాధించిన వారిలో కేవలం ఇద్దరు మాత్రమే కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. 500 లోపు ర్యాంకులు వచ్చిన వారిలో 12 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్?లో ఇంజినీరింగ్ విద్య చదివేందుకు మొగ్గుచూపారు. మెరికల్లాంటి, మంచి ర్యాంకులు సాధించిన పిల్లలు ఐఐటీ, నిట్, బిట్స్‌లాంటి ప్రముఖ విద్యా సంస్థల్లో చేరేందుకు వెళ్లిపోతున్నారు. 1000 లోపు ర్యాంకులను సాధించిన వారిలో 80 మందే ఇందులో ప్రవేశాలను పొందారు. దాదాపు 10,000 లోపు ర్యాంకులు వచ్చిన వారిలో 5806 (58 శాతం)మంది ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. ఈఏపీసెట్ కన్వీనర్ కోటా సీట్ల కేటాయింపును పరిశీలిస్తే 50,000ల నుంచి లక్ష మధ్య ర్యాంకులు వచ్చిన విద్యార్థులే ఎక్కువ మంది ప్రవేశాలను

'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి - అని ఉన్నదాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ పోర్టల్ లింక్ లో భారతీయ జనతా పార్టీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ నేరపూరిత మోసాలకు పాల్పడ్డాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణల వీడియో ఉంది. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి, కర్ణాటకలోని ఒక నియోజకవర్గం డేటాను రాహుల్ విశ్లేషించారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన నేరంగా అభివర్ణించారు. ఓటు భారత ప్రజాస్వామ్యానికి పునాది అని, కానీ ఈసీ సహాయంతో బీజేపీ ఓటుపై దాడి చేస్తుందని రాహుల్ ఆరోపించిన వ్యాఖ్యలు పోర్టల్ లో ఉన్నాయి."బెంగళూరు సెంట్రల్ లోని ఒకే ఒక అసెంబ్లీ సెగ్మెంట్ లో ఆ లోక్ సభ స్థానాన్ని బీజేపీ గెలవడానికి సహాయపడిన లక్షకు పైగా నకిలీ ఓటర్లను మేము గుర్తించాం. 70-100 సీట్లలో ఇలా జరిగిందని ఊహించుకోండి. ఇది స్వేచ్ఛా ఎన్నికలను నాశనం చేస్తుంది. మహారాష్ట్రతో సహా కాంగ్రెస్, ఇండియా కూటమి ఇలాంటి హెచ్చరికలు గతంలోనే చేసింది. ఇప్పుడు మా దగ్గర రుజువు ఉంది. ఈ ఓటు చోరీ గురించి పోరాడటానికి మాకు శక్తి ఉంది. భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి మాతో చేరండి" అని పోర్టల్ లో సందేశం ఉంది. ఓటు చోరీకి వ్యతిరేకంగా తమతో కలిసిరావాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అందులో మేసేజ్ ఉంది.

సర్టిఫికెట్ జారీ

ఒక వ్యక్తి పోర్టల్ లో నమోదు చేసుకున్న తర్వాత, అతని పేరు మీద ఒక సర్టిఫికెట్ జారీ అవుతుంది. అది అతడు ఓటు చోరీని వ్యతిరేకిస్తున్నట్లు సూచిస్తుంది. 'రాహుల్ గాంధీ ఈసీ నుంచి డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్ ను నేను సమర్థిస్తున్నాను' అని సర్టిఫికెట్ లో ఉంటుంది. అలాగే ప్రజలు ఒక నంబర్ కు కాల్ చేసి, ఎస్ఎంఎస్ లోని లింక్ ను ఫిల్ చేసి ఈ పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చు. ఈ సర్టిఫికెట్ లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కోశాధికారి అజయ్ మాకెన్ సంతకాలు ఉంటాయి. ఇప్పటికే చాలా మంది కాంగ్రెస్ నాయకులు, మద్దతుదారులు ఈ పోర్టల్ లో నమోదు చేసుకున్నారు. ఈ క్రమంలో సర్టిఫికెట్ లను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

డిక్లరేషన్ కోరిన ఈసీ

ఓట్ల చోరీపై ఓవైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో ఈసీ మరోసారి డిక్లరేషన్ సమర్పించాలని ఆయనను కోరింది. నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలని పేర్కొంది. లేదా తాను చేసిన తప్పుడు ఆరోపణలకు క్షమాపణైనా చెప్పాలని వెల్లడించింది.గతేడాది జరిగిన లోక్ సభ, శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని రాహుల్ ఆరోపించిన తర్వాత కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాకు చెందిన ప్రధాన ఎన్నికల కమిషనర్లు ఓటర్ల జాబితాల నుంచి తీసివేసిన లేదా మోసపూరితంగా చేర్చిన పేర్ల వివరాలతో పాటు సంతకం చేసిన ఓ డిక్లరేషన్ ను సమర్పించాలని కాంగ్రెస్ నేతను కోరారు. ఎంపీ రాజ్యాంగాన్ని కాపాడతానని తానిప్పటికే ప్రమాణం చేశాను కాబట్టి ఎలాంటి డిక్లరేషన్ సమర్పించనని రాహుల్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మరోసారి ఈసీ రాహుల్‌ను డిక్లరేషన్ కోరడం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

విపక్ష నేతలకు ఖర్గే విందు

రాహుల్ గాంధీ 'ఓటు చోరీ' ఆరోపణలు, బిహార్ లోని ఎస్ఐఆర్ పై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ఇండియా కూటమి నాయకులకు సోమవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విందు ఇవ్వనున్నారు. ఇండియా కూటమి నాయకులు ఆగస్టు 11న పార్లమెంటు నుంచి ఈసీ ప్రధాన కార్యాలయం వరకు కవాతు చేయనున్నారు. కాగా, వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పార్లమెంట్ ఉభయసభల్లో విపక్షాలు ఎస్ఐఆర్ పై నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఎస్ఐఆర్ పై చర్చకు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఉభయసభలు పలుమార్లు వాయిదా పడ్డాయి.ఇటీవలే (ఆగస్టు 8న) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విపక్ష నేతలకు విందు ఇచ్చారు. ఈ క్రమంలో బిహార్ లో ఎస్ఐఆర్ గురించి తమ వ్యూహాన్ని ఇండియా కూటమి నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో రాహుల్ 'ఓటు చోరీ' అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా సహా దాదాపు 24 పార్టీల నాయకులు హాజరయ్యారు.

హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి - గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బస్తీవాసులు తమ సమస్యలను రేవంత్ రెడ్డికి విన్నవించుకున్నారు. వరద వల్ల రాత్రంతా మెలకువతోనే ఉన్నామని ఆయనకు వివరించారు. బుద్ధనగర్?లో డ్రైనేజీ వ్యవస్థను రేవంత్ రెడ్డి పరిశీలించారు. వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముంపు ప్రాంతాలను హైడ్రా కమిషనర్? రంగనాథ్?తో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. వరదనీరు నిలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హెూల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

అవసరమయితే తప్ప బయటకు రావొద్దు :

మరోవైపు భారీ వర్షాలు ఉన్నాయనే సమాచారం నేపథ్యంలో హైడ్రా సిబ్బందిని అప్రమత్తం చేసినట్లుగా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. వరద సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆయన అధ

కీ. శే. అల్లం ఉమా రాణి ప్రథమ వర్ధంతి ఘన నివాళులు

బిషప్ దుర్గం ప్రభాకర్

తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : హుజూర్నగర్ శ్రీ నగర్ కాలనీలోని విజయ విద్యా మందిర్ స్కూల్ ప్రాంగణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్, ప్రస్తుత కబడ్డీ సూర్యాపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అల్లం ప్రభాకర్ రెడ్డి సతీమణి అల్లం ఉమా రాణి ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో ఆర్. సి. యం ఫాదర్ మరియు సిస్టర్స్ వారి కొరకు, వారి కుటుంబం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవులు నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్, ఐ. యన్. టీ. యు. సి రాష్ట్ర కార్యదర్శి మరియు దక్షిణ ఇండియా రైల్వే మెంబెర్ యర్రగాని నాగన్న గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా సి. సీ. టీ. చైర్మన్ పోకల అశోక్ (గాబ్రియేల్), హెబ్రోన్ సొసైటీ చైర్మన్ బ్రదర్ పీతరా చారి హైదరాబాద్ ,కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ రాష్ట్ర నాయకులు ఉటుకూరి రాజు, పేతురు పాల్గొని చిత్ర పాఠానికి నివాళులు అర్పించారు.

తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించిన వరంగల్ క్రాస్ రోడ్ శ్రీ రామ్ నగర్ వాసులు

అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ :- నగర పరిధిలోని శ్రీ రామ్ నగర్ వాసులు తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించడం జరిగింది.ఈ పండుగ బంజారా సంస్కృతి, సాంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలను తెలియజేయుటకు ప్రతి సంవత్సరం శ్రావణ మాసం లో తొమ్మిది రోజులు పెండ్లి కానీ అమ్మాయిల చేత గోధుమలను బుట్టలో నానబెట్టించి మొలక వచ్చేంత వరకు ఉంచి తొమిదవ రోజు చెరువు లో నిమర్జనం చేయడం ఈ పండగ యొక్క ప్రత్యేకత.ఈ తొమ్మిది రోజులు బంజారా సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయుటకు ఆటలు పాటలు బంజారా చరిత్ర ను తెలియజేయడం పాడి పంటలు సంవృద్ధి గా ఉండాలని,వర్షాలు కురవాలని మరియు అందరి ఆరోగ్యాలు బాగుండాలని బంజారా ప్రజలు కోరుకుంటారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,వేంకటనారాయణ,కమిటీ సభ్యులు మాజీ ఎం పి పి బానోత్.శ్రీనివాస్, జర్పుల. వీరన్న,బి. రామారావు,బి వస్యా,బి.నెహ్రూ,బి.రవి, డి. లాలు, డి.రాములు, బి.శోభన్, డి.వీరన్న, మరియు కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ తండ్రికి నివాళులర్పించిన ముత్యాల మహేందర్

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరి గూడ గ్రామ మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి తండ్రి స్వర్గీయ బూడిద వెంకట్ రెడ్డి ద్వితీయ వర్ధంతి ఉప్పరగూడ గ్రామంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తోట దామోదర్, రాజు కురుమ, ముద్దం మహేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

13న ఇందిరమ్మ ఇళ్ల "మార్కింగ్ మహా మేళా"

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఈ నెల 13వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల "మార్కింగ్ మహా మేళా" నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఇందిరమ్మ ఇళ్ళ మార్కింగ్ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రొసీడింగ్స్ పూర్తి అయి మార్కింగ్ చేసుకోలేకపోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 13వ తేదీన మార్కింగ్ పూర్తి చేసి, ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17,301మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, వాటిలో ఇప్పటికే 9486 ఇండ్లు గ్రౌండింగ్ జరిగాయని కలెక్టర్ వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పొందిన లబ్ధిదారులు మార్కింగ్ మహా మేళాను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీన మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

డివిఆర్ పుట్టినరోజు విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి హృదయాలను గెలుచుకున్న లియఖత్

అక్షర విజేత చేవెళ్ల : ప్రజా సేవలో నాయకుడిగా నిలిచిన చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి (డివిఆర్) పుట్టినరోజు సందర్భంగా ఆదివారం విశేష సేవా కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్లలోని కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి, శీతాకాలం ముందస్తు జాగ్రత్తగా విద్యార్థుల మనసులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ (లియఖత్) స్వయంగా ముందుండి నిర్వహించారు. తన స్వంత వ్యయంతో ఈ దుప్పట్లు అందజేసిన లియఖత్ డివిఆర్ ప్రజా సేవలో ఆదర్శప్రాయ నాయకుడని ఆయన పుట్టినరోజున విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రాంత ప్రజలు, స్థానిక నాయకులు లియఖత్ చేసిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. పార్టీలో గొప్ప పదవులు చేపడుతూ నాయకుడిగా ఎదగాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మొయినాబాద్ మాజీ జడ్పిటిసి సభ్యులు కాలే శ్రీకాంత్, చేవెళ్ల సహకార సంఘ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్, మండల మైనార్టీ నాయకులు హలీమ్, రషీద్, ఖదీర్, సిపిఐ కాలనీ వాసులు మహేష్, బాబు, భాను, స్థానిక నేతలు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాలకు ఆదర్శంగా గాండ్ల సంఘం నిలువాలి

అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సిర్నాపల్లి గడి గాండ్ల పట్టణ సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందూర్ పట్టణ గాండ్ల సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేవిదంగా ఐక్యమత్యంతో అంచలంచెలుగా ఎదుగుతుందని అభినందించారు. సంఘాల ద్వారా సామాజిక సమైక్యత పెంపొందుతుందని,గాండ్ల సంఘం తన సేవా కార్యక్రమాల ద్వారా మంచి మార్గదర్శిగా నిలవాలని ఆశిస్తున్నామన్నారు. గాండ్ల సంఘం అభివృద్ధికి, నూతన కమిటీకి నా పూర్తి మద్దతు ఉంటుంది" అని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని తన చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు నాగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి , కాంగ్రెస్ నాయకులు, నరాల రత్నాకర్, రాంభూపాల్, గాండ్ల సంఘం కార్యవర్గం ఉపాధ్యక్షులు ఆసోల్ల రాజేంద్ర, గోపి, సెక్రటరీ కాసర్ల మోహన్, జాయింట్ సెక్రెటరీ సాయన్న, క్యాషియర్ హనుమండ్లు, గాండ్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ నియోజకవర్గ పర్యటనలో జీవన్ రెడ్డి బిజీ బిజీ

బీ ఆర్ ఎస్ నేతలు, కార్యకర్తల తో సమావేశాలు

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావడం పై దిశానిర్దేశం

అక్షర విజేత, నందిపేట్ : ఆర్మూర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న జీవన్ రెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించి పలు సభలు, సమావేశాల తో బిజీ బిజీగా గడిపారు. మారంపల్లి, నూత్ పల్లి, కుద్వాన్ పూర్, మనోహరబాద్, గంగాసరం గ్రామాలతో పాటు ఆర్మూర్ పట్టణంలో జీవన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమై గ్రామాలలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి ఆరాతీశారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా ఉందని పార్టీ నేతలు ఆయన దృష్టికి తీసుకువచ్చా రు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి పార్టీ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు, పదేళ్ల బీ ఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు విడమర్చి చెప్పాలని దిశా నిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం సాధించేలా పార్టీ నేతలు కృషి చేయాలని ఆయన చెప్పారు. కేసీఆర్ ను మూడో సారి ముఖ్యమంత్రి చేయడమే ఏకైక లక్ష్యంతో పార్టీ శ్రేణులు పని చేయాలన్నారు. బీఆర్ఎస్ కు త్వరలోనే మంచి రోజులు వస్తాయని, ఆపద సమయంలో పార్టీకి అండగా ఉన్న నేతలు, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇదిలాఉండగా అనేక గ్రామాలకు వెళ్లిన ఆయన పలువురు పార్టీ నేతలు, కార్యకర్తల ఇండ్లకు వెళ్ళి వారి కుటుంబాల యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. పలు శుభ కార్యక్రమాలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పెర్కిట్ వెంకటేశ్వర గార్డెన్ లో జరిగిన ఆయన ఆత్మీయుడు జక్రాన్ పల్లి బసంత్ రెడ్డి కూతురు వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మనోహరబాద్ గ్రామంలో తన సోదరుడు బసంత్ రెడ్డి ఇంట్లో జరిగిన పెళ్ళి పందిరి కార్యక్రమంలో పాల్గొన్నారు. కుద్వాన్ పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నాగన్న ఇటీవల కంటికి ఆపరేషన్ జరిగిన విషయాన్ని తెలుసుకున్న జీవన్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించారు. గంగాసరం గ్రామంలో గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. మారంపల్లి గ్రామానికి చెందిన బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిన్నారెడ్డి ని కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన ఇటీవల కొన్న నూతన వాహనాన్ని నడిపి శుభాకాంక్షలు తెలిపారు. మారంపల్లి గ్రామంలో తన సమీప బంధువు లోక లింగారెడ్డి అమ్మ ఇటీవల పరమపదించడంతో జీవన్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఆర్మూర్ పట్టణంలోని పిప్రి గల్లీలో పార్టీ నేత చూర చిన్నారెడ్డి అల్లుడు అకస్మాత్తు గా మరణించడంతో ఆయన నివాసానికి కూడా వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నూత్ పల్లి గ్రామంలో ఇటీవల మరణించిన శంకురి భూషణ్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కాగా నందిపేట్ మండలం లోని కుద్వాన్ పూర్ వంతెనను జీవన్ రెడ్డి పరిశీలించారు.

బీసీ ఓట్లు లేకపోతే బిజెపి అడ్రస్ గల్లంతే

బీసీ రిజర్వేషన్ అడ్డుకుంటున్న బిజెపికి బీసీ ఓటర్లు సరైన గుణపాఠం నేర్పాలి

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : బీసీ ఓటు లేకపోతే బిజెపి అడ్రస్సు గల్లంతై పోతుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. ఆదివారంనాడు ఆయన సూర్యాపేటలోని జిల్లా బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం లో జరిగిన ముఖ్య బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఇవాళ్ల కేంద్రంలో.. వివిధ రాష్ట్రాల్లో అధికార హోదా అనుభవిస్తున్న బిజెపి నాయకులకు బీసీలు ఓట్లు వేసి గెలిపించారు అన్న సోయి మరచి, బీసీ రిజర్వేషన్లకు మోకాలు అడ్డుతున్న బిజేపీ నాయకులకు అలాగే తెలంగాణ రాష్ట్రంలో 8 ఎంపీలు 8మంది ఎమ్మెల్యేలు గెలవటం లో ప్రధాన పాత్ర బీసీల దేదని, బీసీలు వేసిన ఓట్ల బిక్షతో ఎమ్మెల్యేలు గా ఎంపీలుగా కార్పొరేటర్లుగా వివిధ హోదాల్లో అధికారం అనుభవిస్తున్న బిజెపి వారు, నిస్సిగ్గుగా బీసీ రిజర్వేషన్ పట్ల రాష్ట్రంలో ఒక మాట కేంద్రంలో ఒక మాట మాట్లాడుతూ బీసీలకు మరో 10 ఏళ్ల పాటు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయాల్లో రిజర్వేషన్ రాకుండా అడ్డుకుంటున్నారని ఇది వారి నిజస్వరూపమని బీసీ ఓటర్లు గ్రహించిన నాడే బీసీ చైతన్య%శీ% వచ్చినట్లు అవుతుందని, లేని ఎడల బిజెపికి ఓట్లు వేసుకుంటూ పోతే వారు బీసీలను తొక్కుకుంటూ పోతుంటారన్న విషయాన్ని బీసీ ఓటర్లు గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు సందర్భంలో అందుకు మద్దతు ఇచ్చిన బిజెపి వారు కేంద్రంలో రాష్ట్రపతి ఆమోదం ముద్ర వేయకుండా ఎందుకు అడ్డుపడుతున్నారని, ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య బీసీ రిజర్వేషన్ పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది అని తరచూ ప్రకటిస్తున్నారని అది బాధ్యతా రాహిత్యమైన ప్రకటన అని రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంచగానే సుప్రీంకోర్టుకు వెళ్లి 50 శాతం రిజర్వేషన్ దాటకూడదనే నెపంతో అడ్డుకుంటానికి ప్రయత్నం చేస్తారని అందువల్ల షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చితే ఖచ్చితంగా తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్ సాధ్యమవుతుందని అట్టి విషయం ఆర్ కృష్ణయ్యకు తెలిసినప్పటికీ కావాలనే విషయాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించడం బీసీలకు ద్రోహం చేయడమేనని ఆయన మండిపడ్డారు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్

యల్లబోయిన సింహాద్రి, జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాపురపు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు

నేతాజీ నగర్ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

నూతనంగా నిర్మించిన కమాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..

అక్షర విజేత,కాప్రా: మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని నేతాజీ నగర్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.కాప్రా డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ నందు నూతనంగా నిర్మించిన కమాన్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు.కమాన్ కి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన యువ నాయకుడు బైరీ నవీన్ గౌడ్ ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ శాస్త్రుల అద్వైత, సుబ్రహ్మణ్య శర్మ వివాహ మహోత్సవ వేడుక!!

అక్షర విజేత ,శివంపేట : శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామ పురోహితులు, వేద పండితులు శ్రీ శాస్త్రుల వామన శర్మ, మాధవి దంపతుల ఏకైక కుమార్తె శ్రీ శాస్త్రుల అద్వైత,కు సుబ్రహ్మణ్య శర్మ తో శాస్త్రుల ప్రేమ దత్తు శర్మ, మరియు లక్ష్మీ వెంకటేశ్వర శర్మ శుభాశీస్సులతో, వేద పండితుల మధ్య వేదమంత్రాలతో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా వివాహ మహోత్సవం జేఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ అత్తెల్లి మేడ్చల్ లో జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా,శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రామ శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, శివంపేటస్థానిక గ్రామ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు వివాహ మహోత్సవవేడుకల్లో పాల్గొన్నారు.

రాయపోల్ లో ముగిసిన ఆదివారం వేసవి క్రికెట్ టౌర్నమెంట్

యువతను క్రీడల వైపు మళ్లించేందుకు క్రికెట్ పోలీసుల టోర్నమెంట్ నిర్వహణ.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- గత వేసవి కాలం నుండి రాయపోల్ పోలీసుల ఆధ్వరంలో నిర్వహించిన క్రికెట్ టౌర్నమెంట్, మే 18న ఆదివారం ప్రారంభమైన క్రికెట్ టౌర్నమెంట్ లో 6 టీంలు పాల్గొని హోరాహోరీగా కొనసాగాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో ఆదివారం జరిగిన ఉత్కంఠ భరిత ఫైనల్ మ్యాచ్ లో రాయపోల్ సూపర్ జెయింట్స్ విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్ ఫైనల్లో రాయపోల్ సూపర్ జెయింట్స్ వర్సెస్ రాయపోల్ రైజర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో మొదట టాస్ గెలిచి బ్యాట్టింగ్ ఎంచుకున్న రాయపోల్ సూపర్ జెయింట్స్ 12 ఓవర్లో 42 పరుగులకు ఆలౌట్ అయింది. రాయపోల్ రైజర్స్ 12 ఓవర్లో 42 పరుగులు చేసి మ్యాచ్ నిటై చేసింది, ఉత్కంఠ భరిత పోరులో సూపర్ ఓవర్లో రాయపోల్ సూపర్ రైజర్స్ 12 పరుగులు చేసింది, రాయపోల్ సూపర్ జెయింట్స్ లాస్ట్ బాల్ కి సిక్స్ తో జట్టు విజయం సాధించింది. రాయపూర్ గ్రామ పోలీసులు నిర్వహించిన ఈ టోర్నమెంట్ యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా క్రీడల వైపు ప్రోత్సహించేందుకు నిర్వహించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.

పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా పుస్తకాలను పంపిణీ

అక్షర విజేత, చేవెళ్ల : చేవెళ్ల మున్సిపాలిటీ డివిఆర్ (దేవర వెంకట్ రెడ్డి) జన్మదిన సందర్భంగా పేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమని సామాజికవేత్త, పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా గర్ల్స్ హై స్కూల్ చేవెళ్ల,బాయ్స్ హై స్కూల్ చేవెళ్ల మరియు చేవెళ్లలోని కస్తూర్బా బాలికల వసతి గృహంలో చేవెళ్ల మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఖదీర్ పాషా, సయ్యద్ ఫరూక్ లు కథల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దేవర వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలను అందరూ స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ జెడ్పీటీసీ మాజీ సభ్యులు కాలే శ్రీకాంత్ , సహకార సంఘ చైర్మన్ వెంకట్ రెడ్డి, సహకార సంఘ డైరెక్టర్ మధుసూదన్,టేకులపల్లి శ్రీనివాస్ తో పాటు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అంతరాయం లేకుండా నియంత్రిక ఏర్పాటు

అక్షర విజేత ఎర్రుపాలెం: ఎర్రుపాలెం మండల పరిధిలోని మామునూరు విద్యుత్తు సబ్ స్టేషన్ లో నూతనంగా(5 ఎంవి ఏ)పవర్ ట్రాన్స్ఫార్మర్ను ఆదివారం ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం అనురాధ తెలిపారు. రానున్న వ్యవసాయ డిమాండ్ను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలో భాగంగా నూతన నియంత్రికులు ఏర్పదటం చేయటం జరిగిందని ఆమె అన్నారు. విద్యుత్తులో లోపాలు లేకుండా కరెంటు కోతలేకుండా నిరంతరాయంగా రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలని ఉద్దేశంతో ఈ ట్రాన్స్ఫార్లను ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.సబ్ ఇంజనీర్ ఈ శ్రీనివాస్చారి, డివిజనల్ ఇంజనీర్ బద్రుపవర్, బండి శ్రీనివాసరావు,అసిస్టెంట్ ఇంజనీర్ వీ గణేష్, సిబ్బంది పాల్గొన్నారు

నిరుపేద అనాథ విద్యార్థులకు కైండ్లీసొసైటీ వారు నోటు పుస్తకాలు వితరణ

అక్షర విజేత ఎర్రుపాలెం: దీనాత్ములు వెనకబడిన నిరుపేద విద్యార్థులు ఆర్థిక స్తోమత లేక విద్యలో వెనకబడిన అనాథలను గుర్తించి కైండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ తమ దాతృత్వాన్ని చాటుకుంది.ఎర్రుపాలెం మండల పరిధిలోని కొత్తపాలెం బీసీ కాలనీ అనాథ విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని ఆదివారం ఆ సంస్థ అధ్యక్షురాలు మున్నంగి శారద పెన్నులు, పెన్సిల్లు,నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని దానిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తమ స్థితిగతులను మెరుగుపరచుకొని విద్యలో ముందుకు కొనసాగాలని,తమ వెనుకబాటు తనంతో కుంగిపోవద్దని వారికి భరోసా కల్పించారు. వితరణ చేసిన దాతను గ్రామస్తులు అభినందించారు.కార్యక్రమంలో అనిల్ కుమార్, మల్లెల శ్రీనివాసరావు,సొసైటీ సభ్యులు కృష్ణారెడ్డి, జయమ్మ, కనకవల్లి,బాబురావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

శ్రావణమాస బోనాల ఉత్సవాలలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో: కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 3 కారా?నా మహంకాళీ దేవాలయం, మడ్ ఫోర్ట్ మహంకాళీ దేవాలయం, కంటోన్మెంట్ క్వార్టర్స్ లోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం, ఉత్తరయ్య హట్స్ లోని నల్ల పోచమ్మ దేవాలయం, సేవాలాల్ తండ, కొమురయ్య హట్స్ లలోని నల్ల పోచమ్మ తల్లి దేవాలయాలలో ఆదివారం శ్రావణ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆయా దేవాలయాలలోని అమ్మవార్లను దర్శించుకుని, దేవాలయాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజలందరూ అమ్మవార్ల అనుగ్రహంతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

శ్రావణ మాస బోనాల జాతరలో ఆలయ దర్శనం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జంపన ప్రతాప్

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో: శ్రావణ మాస బోనాల జాతర పురస్కరించుకుని ఆదివారం కంటోన్మెంట్ మూడవ వార్డు కార?నా మహంకాళి ఆలయం, మడ్ ఫోర్ట్ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాలను సందర్శించిన కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్..ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్ ను శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ..శ్రావణ మాసం చాలా పవిత్ర మైనదని, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మాధవ్ సింగ్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, జనరల్ సెక్రటరీ సంతోష్ కుమార్, జితేందర్,మురళి,అంబేద్కర్నగర్, కిరణ్. కుమార్,రామారావు, విజయరావు,మహేందర్,అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పబ్బ మహేష్ గుప్తా పి ఎం జియువసేన సభ్యులు!!

అక్షర విజేత,శివంపేట : శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామ పురోహితులు, వేద పండితులు శ్రీ శాస్తుల వామన శర్మ, మాధవి దంపతుల ఏకైక కుమార్తె శ్రీ శాస్తుల అద్వైత,కు సుబ్రహ్మణ్య శర్మ తో వేద పండితుల మధ్య వేదమంత్రాలతో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా వివాహ మహోత్సవం జేఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ అత్తెల్లి మేడ్చల్ లో జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా హాజరై నూతన వధూవరులను తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రామ శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, శివంపేటస్థానిక గ్రామ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు వివాహ మహోత్సవవేడుకల్లో పాల్గొన్నారు.

పిఎంబిజెపి వేర్‌హౌస్ ప్రారంభోత్సవంలో కిషన్ రెడ్డి, ఎంపీ ఈటెల కు రాఖీ కట్టిన కార్పొరేటర్ దీపిక

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో : పిఎంబిజెపి (ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ ప్రయోజన) కార్యక్రమం భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర జన ఔషధీ మందుల వేర్‌హౌస్ మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో 150వ వార్డు కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మరియు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌లకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ దుర్గాదేవి ఆలయ నూతన అధ్యక్షులుగా అమందు విజయ్ కృష్ణ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలోని గుమస్తా కాలనీలో శ్రీ దుర్గాదేవి ఆలయ సర్వసభ్య సమావేశం జె. మల్లేష్ యాదవ్, ఆకుల సందీప్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు అమందు విజయ్ కృష్ణ, ఉపాధ్యక్షులుగా సంతోష్, అనిల్ కుమార్, కిషన్, ప్రధాన కార్యదర్శిగా బోడికే బాబురావు, కార్యదర్శి గా, రాజేష్, వెంకటేష్, కోశాధికారి: దాత్రిక వేణుగోపాల్, లవంగ స దాశివ్, గౌరవ సలహాదారులు, రాజేందర్, భీమన్నా, కార్యవర్గ సభ్యులుగా దానాజీ, దుబ్బయ్య, సంతోష్, ఉషన్న, శ్రీనివాస్, రామకృష్ణ, ప్రవీణ్, నియమించినట్టు మల్లేష్ యాదవ్, సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అమందు విజయ్ కృష్ణ మాట్లాడుతూ" నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని అప్పగించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, అమ్మవారి సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టమని, అందరితో కలసి అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో గుమస్తా కాలోని సభ్యులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఖమ్మం వారిచే జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ

అక్షర విజేత ఖమ్మం:- లైన్స్ క్లబ్ ఖమ్మం వారు పర్యావరణ పరిరక్షణ కోసం మరియు ప్లాస్టిక్ వాడకం తగ్గించడం కొరకు 100 జూట్ బాగ్స్ వెజిటబుల్ మార్కెట్ దగ్గర కూరగాయలు మరియు పళ్ళు కొనుగోలు దారులకుపంచటమైనది. ఈ కార్యక్రమానికి క్రింద తెలిపిన ఖమ్మం లైన్స్ క్లబ్ సభ్యులు లయన్ డాక్టర్ బి శ్రీనివాస్ రావు దుర్గా నాగేశ్వరావు ఎన్ కృష్ణమూర్తి డాక్టర్ డి పి సి రావు కే విశ్వేశ్వరరావు కే వర్ధన్ రావు వి వెంకయ్య మరియు అయ్యదేవర రాంబాబు హాజరైనారు.

కేటీఆర్ పై బండి సంజయ్ ఆరోపణలు నిరాధారం

మీడియా సమావేశంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

అక్షర విజేత : కేటీఆర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ లో కేటీఆర్ కు సబందం లేకున్నా బండి సంజయ్ అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ఫోన్ ట్యాపింగ్ తో మాకు సంబంధం లేని అంశం అని కేటీఆర్ చాలాసార్లు చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఫోన్ టాపింగ్ పూర్తిగా అధికారులకు సంబంధించిందని. అయిన బండి సంజయ్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. ఒక కేంద్ర మంత్రి స్థాయి హోదాలో ఉండి బజారు బాషా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. ఆ పదవికి ఉన్న స్థాయిని, గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నదని, ఇలాగే మాట్లాడితే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ కార్యకర్తలు బండి సంజయ్ కి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ జెడ్పి చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, బాజిరెడ్డి జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటరిగా ఎవరు ప్రయాణించొద్దు

అక్షర విజేత, ఆర్మూర్ : ఆర్మూర్ పట్టణ శివారులోని పెద్దమ్మ తల్లి గుడి శివారులో భక్తులకు చిరుత పులి కనిపించిందని పలువురు చెప్పిన నేపథ్యంలో సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ ను వివరణ కోరగా.. ఇప్పటివరకు ఎటువంటి చిరుత పాదముద్రలు లభించలేదని స్పష్టం చేశారు. చిరుత ఎవరికైనా కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అయితే ఎవరూ ఒంటరిగా ప్రయాణించొద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రైతు బీమా రైతు కుటుంబానికి ధీమా

అక్షరవిజేత. దేవరకొండ : నేరడుగొమ్ము మండల పరిధిలోని కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులంతా. 2025 - 26 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా సైట్ ప్రారంభం కావడం జరిగింది ఈనెల 5వ తేదీ వరకు పాస్ పుస్తకాలు పొందిన రైతులందరూ అర్హులని మండల ఏఈవో వెంకటేష్ అన్నారు. రైతు బీమా పథకానికి కావలసిన ధ్రువ పత్రములు 1) పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్.2) పట్టాదార్ ఆధార్ కార్డు జిరాక్స్.3) నామిని ఆధార్ కార్డు జిరాక్స్.4) అప్లికేషన్ ఫారములు జతచేసి నేరేడు గొమ్ము మండల కేంద్రంలో సంప్రదించగలరు. ఆఖరు తేది. 13-8-2026. ఉన్నందున అప్లై చేసుకోగలరు. రైతు బీమా రైతు కుటుంబానికి ధీమా.అని ఆయన అన్నారు

ముదిగొండ మండలంలో విస్తృతంగా పర్యటించిన లింగాల కమల్ రాజు

అక్షర విజేత ఖమ్మం:- మొదటిగా గంధసిరి గ్రామంలో వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన స్వామీజీని మరియు పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం బాణాపురం గ్రామంలో వివాహ శుభకార్యానికి హాజరై,పలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వల్లపురం గ్రామంలో అప్పి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో జరుగుతున్న నామవరం ఉప సర్పంచ్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి , సామినేని హరిప్రసాద్ ,పోట్ల ప్రసాద్ , గడ్డం వెంకట్ , తోట ధర్మారావు , ఎర్ర వెంకన్న ,సీతారామయ్య ,బిక్షం ,ధనాకుల వీరస్వామి , కంది శ్రీనివాస్ , వీరబాబు ,కొండల్రావు,మాధవరావు,తదితరులు పాల్గొన్నారు.

మండల రైతు సోదరులు రైతు బీమాను నమోదు చేసుకోండి! పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.!!

అక్షర విజేత, శివంపేట : శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూరైతు సోదరులు రైతు బీమాను నమోదు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతు బీమా నమోదుకు 13.08.2025 చివరి తేదీ05-06-2025నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారుల వివరాలు మరియు కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి అందిన ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టు హెూల్డర్ల వివరాలు ఆధారంగా పాత/కొత్త అర్హులైన రైతుల బీమా నమోదు జరుగుతుంది. అని అన్నారు. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు (పుట్టిన తేదీ 14-08-1966నుండి 14-08-2007 వరకు) ఉన్నవారు మాత్రమే అర్హులు. నమోదు కోసం రైతు తప్పక ఈ పత్రాలు ఒరిజినల్ మరియు జీరాక్స్ కాపీలను తీసుకురావాలి అని అన్నారు.

1. రైతు ఆధార్ కార్డు2. భూమి పట్టా పాస్ బుక్, 3. నామిని ఆధార్ కార్డు 4, రైతు బీమా మరియు ఎన్రోల్మెంట్ ఫామ్ తీసుకువచ్చి రైతులు రైతు బీమాను నమోదు చేసుకోవాలని శివంపేట మండల పి ఎస్ సి చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీ తిరుమల నర్సింగ్ హెూమ్ ప్రారంభించిన రాయలనాగేశ్వరావు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

అక్షర విజేత ఖమ్మం రూరల్:- ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ సమీపంలో ముదిగొండ మాజీ ఎంపీపీ పసుపులేటి లక్ష్మి - దేవేందర్ ల ఆధ్వర్యంలో శ్రీ తిరుమల నర్సింగ్ హెూమ్ హాస్పటల్ ని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వళ్ళ దుర్గాప్రసాద్ లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు జిల్లా కాంగ్రెస్ నాయకులు అయినాల నరసింహారావు ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు చిమ్మ సత్తి ఎల్లయ్య బీసీ సెల్ అధ్యక్షులు పల్లపాటి కృష్ణ బిక్షాల బిక్షం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య చిలకల రామకృష్ణ తదితరలు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాల కోసం, రూ.5 లక్షలు

అక్షరవిజేత, చేవెళ్ల : చేవెళ్ల బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాల కోసం, పాఠశాల ముందు రోడ్డు ఏర్పాటుకు రెడ్డి శెట్టి శ్రీనివాస్ పర్యవేక్షణలో చేవెళ్ల ప్రభుత్వ పాఠశాల 1990, 7తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బండారి చెన్నారెడ్డి, కనకామామిడి తిరుపతిరెడ్డి, దేవర వెంకటరెడ్డి,ముప్వ అమరేందర్ యాదవ్, మల్గారి లక్ష్మారెడ్డి, గడ్డం దయానంద్ మరియు 1990, 7 తరగతి బ్యాచ్ సభ్యులు మొత్తం రూ.5 లక్షలు అందించనున్నారు బండారి చెన్నారెడ్డి, కనకమామిడి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పనులు జరగనున్నాయి. చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రూ. 1 లక్ష అందజేశారు.నాయకులు గ్రామస్తులు ఆయనను అభినందించారు.

శ్రీ శ్రీ శ్రీ మర్రి ఈదమ్మ దేవాలయం బోనాల జాతర వేడుకలు

అక్షరవిజేత. దేవరకొండ : వావిలాకోల్ అష్టమ 8వ బోనాల వార్షికోత్సవ జాతరలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆలయ నిర్మాణ ధర్మకర్త పేరువాల జగత్ రెడ్డి పేరువాల సుధాకర్ రెడ్డి పేరువాల లక్ష్మా రెడ్డి,బైరెడ్డి కొండల్ రెడ్డి,ఒడ్లకొండా బుచ్చియ్య యాదవ్, మల్లయ్య యాదవ్,గుడూర్ తెల్లయ్య యాదవ్ గ్రామ ప్రజలకు తదితరులు పాల్గొన్నారు

వదినపై దాడి చేసిన మరిది పై ఫిర్యాదు

అక్షర విజేత మల్యాల కొండగట్టు : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టుకు చెందిన జంగోని వర్షిని(భర్త నరేష్)ని తన మరిది జంగోని వెంకటేష్(25) తరచూ వారితో గొడవ పడుతూ ఇబ్బందుల గురిచేస్తున్నాడని,ఆదివారం మధ్యాహ్నం 1:30 సమయంలో తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి బూతులు తిట్టి దాడి చేశాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ ప్రకటనలో తెలిపాడు.

మాసాయిపేటలో శ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు

అక్షర విజేత మాసాయిపేట : మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి తెల్లవారుజామునుంచే భక్తులు మహా మంగళ హారతి ఇచ్చారు. అనంతరం ఉదయకాలం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. అఖిలపక్ష రాజకీయ నాయకులతో పాటు గ్రామ ప్రజలు మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. నేడు శ్రావణమాసం ఆదివారం పురస్కరించుకొని నిర్వహించిన జాతర ఉత్సవాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామంలో బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం తీసుకొని డప్పు చప్పులతో, పోతరాజుల విన్యాసాల మధ్య బోనాల ఊరేగింపు తో తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

ఘనంగా అన్నేపర్తి రాణి జన్మదిన వేడుకలు

అన్నేపర్తి రాణి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్పీలు

ఆర్ పి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాణిని సన్మానించిన ఆర్పిలు

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : ఆర్పీల యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణం వినాయక నగర్ లో ఆమె నివాసంలో జన్మదిన వేడుకలను ఆదివారం ఆర్పీలు మరియు స్నేహితుల సమక్షంలో కేక్ కట్ చేసి సాలువాతో సన్మానం చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఆర్పిలకు మరియు స్నేహితులకు మరియు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కట్ట రాజేశ్వరి, కార్యదర్శి కోలమంగా, కోశాధికారి మంత్రాల పద్మ, ఉపాధ్యక్షురాలు గోన విజయమ్మ, ఎస్.కె నూర్జాన్, ఎస్.కె సైదాబీ, దంతాల భారతి, దాసరి మనీ తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లోనే దొంగతనం చేసిన నిందితుడి అరెస్ట్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ పిలుపు.

13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం.

అక్షర విజేత రామకృష్ణాపూర్ : రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య తన నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు. అదే రోజు రాత్రి 11:00 గంటల సమయంలో నిద్రకు ఉపక్రమించగా మరుసటి రోజు ఉదయం 09 ఆగస్టు 2025 03:00 గంటలకు లేచి చూసేసరికి బ్యాగులో ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబార్ కిషోర్ ఝా, ఐపీఎస్ (డీఐజీ) ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారం. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేశారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత తమ సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా, అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా, బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా, దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి. విచారణలో నిందితుడు 09 ఆగస్టు 2025 న పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపాడు.నేరస్తుడి వివరాలు పేరు జాడి సురేష్,తండ్రి పేరు బావుజీ,వయస్సు 28 సంవత్సరాలు. అతను రాజీవ్ నగర్,మంచిర్యాల లో ఉంటాడు. పూర్వ నేర చరిత్ర నిందితుడిపై గతంలో (05) కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. పోలీసులు నిందితుడి వద్ద నుండి పూర్తి సొత్తు అయిన 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సీసీ కెమెరా తప్పనిసరి అన్నారు ఈ కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించింది. నేరాల నియంత్రణలో, నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయి. ప్రజలు తమ నివాస గృహాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇది మీ భద్రతకే కాక, సమాజ భద్రతకు కూడా దోహదపడుతుంది. సీసీ కెమెరాలు దొంగలకు నిరోధకంగా పనిచేస్తాయి. నేరం జరిగినప్పుడు అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయి. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, తమ పరిసరాలను సురక్షితంగా మార్చుకోవాలి అని ప్రజలను కోరారు.కేసును 24 గంటల్లో ఛేదించి, అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత, హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్, సత్తయ్య,సిబ్బంది జంగు, రాము,రాజేశ్వర్ రావు, వెంకటేష్, రాకేష్, మహేష్, సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్, శ్రీనివాస్‌లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేశారు.

ఖమ్మం జిల్లా "మీ సేవ" నిర్వాహకుల ఆత్మీయ సమ్మేళనం

కామిశెట్టి శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు.

అక్షర విజేత ఖమ్మం:- రాష్ట్రవ్యాప్త మీసేవ నిర్వాహకులకు త్వరలో వెల్ఫేర్ బోర్డు అమలు కానుందని టీజీఎమ్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ అన్నారు స్థానిక ఖమ్మంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా మీసేవ నిర్వాహకుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షులు కామిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి మీసేవ ఆపరేటర్లు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం కమిషన్ పెంచేందుకు అసోసియేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో మీ సేవ ఆపరేటర్ల పై దాడులకు పాల్పడ్డారని ఈ విషయాన్ని సంఘం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా దాడులకు పాల్పడ్డ వారిని బి ఎన్ఎస్ చట్టప్రకారం చర్యలకు ఒక చట్టం రూపొందించిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎం డి మోయిద్ మాట్లాడుతూ ఇటీవల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల వల్ల పెండింగ్ సమస్యలకు పరిష్కారం దొరికిందని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లీగల్ సెల్ కన్వీనర్ రాయల ఉదయ్ కుమార్ మరియు బూరుగు ముఖేష్ పాల్గొన్నారు.

జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక:

ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా మీసేవ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడిగా కామిశెట్టి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా జాజం శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షులుగా కుర్ర అనిల్ కుమార్ కోశాధికారిగా ఎండి బహదూర్ ఉపాధ్యక్షులుగా రామిని వెంకటేశ్వర్ రెడ్డి పుచ్చకాయల అచ్యుతరావు తూమాటి మధు , యరమల శ్రీనివాసరెడ్డి జాయింట్ సెక్రెటరీగా నల్లపరెడ్డి శిరీష వేణుగోపాల్ రెడ్డి , గద్దె సౌమ్యా వినయ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిర్రా నాగయ్య, కొనతం కాలేశ్వర్ రెడ్డి వేములపల్లి అశోక్ గౌరవ సలహాదారులుగా సీతయ్య, ఆనంద్ పాల్గొన్నారు. అనంతరము నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర నాయకుల ఘనంగా సత్కరించారు

పిల్లుట్ల గ్రామంలోశ్రావణమాసం

బోనాల పండుగ సంబరాలు!

ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి బండారి గంగాధర్!!

అక్షర విజేత ,శివంపేట : శివంపేట మండలం కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో గ్రామదేవతలకు బోనాలు, తీయడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈ సంవత్సరం కూడా గ్రామదేవతలకు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి, అమ్మవారికి ఓడి బియ్యం, కోడిపుంజులు, మేకపోతులు, గొర్రెపోతులు అమ్మవారికి బలి ఇవ్వడం జరుగుతుంది. గ్రామంలోని పెద్ద చిన్న,ధనిక పేద, అని తారతమ్యం లేకుండా అమ్మవారికి వైభవవేతంగా బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గ్రామదేవతలను ఆడపడుచులు మొక్కులు చెల్లించి, గ్రామాన్ని చల్లగా చూడాలని, గ్రామ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో, పాడి పంటలతో, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ఆరాధిస్తారు.ఈ కార్యక్రమంలో. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి. ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్. కాంగ్రెస్ నాయకులు బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు. ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్. వైస్ చైర్మన్ మంగళపర్తి స్వామి యాదవ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నగేష్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హంసాన్పల్లి రాఘవరెడ్డి గారు. చిరంజీవులు. బోయి సంగం అధ్యక్షులు బండారి వెంకటేష్ . బండారి సాయి కిరణ్ . బండారి శ్రీకాంత్. బాసంపల్లి నర్సింలు. గాండ్ల ఆంజనేయులు. బండారి ప్రవీణ్ . బండారి రమేష్. మ్యద్దర్ల రాజు. బండారి క్రాంతి.గ్రామ పెద్దలు, గ్రామస్తులు, వివిధ పార్టీలకు చెందినరాజకీయ,నాయకులు,కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రారంభమైన జర్నలిస్టుల క్రీడా పోటీలు

తొలి రోజు హెూరా హెూరీ గా క్రికెట్ మ్యాచ్

క్రీడా స్ఫూర్తి చాటిన జర్నలిస్టులు

అక్షర విజేత, నిజామాబాద్ ఆగస్టు 10 : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న క్రీడా పోటీ లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్ విజేతగా సాక్షి రాజు టీం, రన్నర్ గా నిలిచిన సతీష్ జట్టు జర్నలిస్టుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యమని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైర శేఖర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకొని జర్నలిస్టులకు క్రీడల్లో భాగంగా మొదటి రోజు క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. క్రికెట్లో కట్ట సతీష్ జట్టు, సాక్షి రాజ్ కుమార్ జట్టు పోటీ పడగా టాస్ గెలిచిన కట్ట సతీష్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 12 ఓవర్లలో 89 పరుగులు చేసి మూడు వికెట్లను కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన సాక్షి రాజు టీం 8 ఓవర్లలో 90 పరుగుల లక్ష్యాన్ని చేదించి విజయం సాధించారు. సాక్షి రాజు జట్టు 1 వికెట్ కోల్పోగా ఓపెనర్ గా బ్యాటింగ్ చేసిన 10 టీవీ కృష్ణ 53 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 26, ఆగస్టు 15, జర్నలిస్టులకు నిర్వహించే క్రీడల్లో భాగంగా ఈ సంవత్సరం కూడా యధావిధిగా నిర్వహించామని తెలిపారు. నిర్విరామంగా ప్రతిరోజు వార్తలలో జర్నలిస్టు నిమగ్నమై ఒత్తిడికి గురవుతున్న జర్నలిస్టులకు ఈ పోటీ లు ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా జర్నలిస్టుల క్రీడాల కోసం పోలీసు మైదానం కేటాయించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు, ఏ ఆర్ హెడ్ క్వార్టర్ పోలీసులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. క్రీడాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే క్రికెట్ మ్యాచ్ ను ఆర్గనైజింగ్ చేసిన కట్ట సతీష్, షేక్ హైమద్ లకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భీమా కుటుంబానికి బీమా

రైతు సోదరులు రైతు బీమాకు మళ్ళీ చాన్స్...!

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోండి.. కావాల్సిన పత్రాలు ఇవే..!

అక్షర విజేత, తాండూరు : జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం మాట్లాడుతూ రైతు సోదరులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకాన్ని రైతు సోదరులు ఇప్పటికే భూములు కలిగి ఉండి భీమాకు దరఖాస్తు చేసుకొని రైతులతో పాటు కొత్తగా రిజిస్ట్రేషన్ భూములను కొనుగోలు వచ్చినవారు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2025 జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చివరి తేది 13 ఆగస్ట్, 2025 లోపు దరఖాస్తు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు..

1. దరఖాస్తు ఫారం,
2. రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్
3. రైతు ఆధార్ కార్డు జిరాక్స్
4. నామిని ఆధార్ కార్డు జిరాక్స్

పత్రాలను సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన ఆధార్ కార్డులో 18

సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా చేసుకోవాలన్నారు. ఇంతకు ముందు బీమా చేసుకొని ఏమైనా మార్పులు చేసుకోవాల్సిన వారు 12 ఆగస్టు వరకు ఆయా గ్రామాలకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. రైతు వేదికలో రైతు బీమా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని.. నియోజకవర్గంలో వివిధ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు గానీ.. నేరుగా మండల రైతు వేదిక కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులు సకాలంలో అందించి రైతులు సహకరించాలని పేర్కొన్నారు. రైతుల కోసం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం ఎంతో ప్రయోజనం చేకూరుతుందని. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని సూచించారు.

జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి.

630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

సంవత్సర కాలంలో జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి

సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తాం

బనకచెర్ల ప్రాజెక్టు అన్ని దశలలో అడ్డుకుంటాం.

అక్షర విజేత మధిర :- ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు రెండవ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా, మున్నేరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు. కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాజెక్టు తీసుకుని వచ్చి, సర్వే నిర్వహించి, నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపి కు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత, వరద జిల్లాలో మన హక్కు తేలిన తర్వాతే కింది రాష్ట్రాలు ప్రాజెక్టుల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను గత పాలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు. వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని బియ్యం గా మార్చి పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. వైద్య , విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్ గా జవహర్ ఎత్తిపోతల పథకం ఉంటుందని అన్నారు. 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులను సంవత్సరం లోపు పూర్తి చేయాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, వైరా నదిలో 120 రోజులలో 4 టీఎంసీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూప కల్పన చేశామని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుందని దీనికోసం ప్రత్యేకంగా 45 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మధిర మండలంలో 13 వేల ఎకరాల, ఎర్రుపాలెం మండలంలో 19 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గత పాలకులు చేసిన అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని, అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని, అదే సమయంలో పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి నది జలాలు తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేస్తుందని, గోదావరి నది బోర్డు నుంచి సిడబ్ల్యుసి వరకు ప్రతి దశలో ఆ ప్రాజెక్టును అడ్డుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో గత పాలకులు చేసిన అవినీతి కారణంగానే ఆ ప్రాజెక్టు కూలిపోయిందని జస్టిస్ కమిషన్ రిపోర్ట్ అందించిందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, దిండి, సీతారామ, పాలమూరు, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. భూ భారతితో పేద రైతులకు న్యాయం చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. రూ. 1200 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. వంగవీడుకు డబల్ రోడ్ వేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జోన్ 3 లో ఉన్న బ్రాంచీ కేనాల్ మీద మధిర, ఎర్రుపాలెంలో 33 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా నీరు సరిగ్గా అందక రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. 630 కోట్ల 30 లక్షల రూపాయలను ఖర్చు చేసి జవహర్ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా ఆంధ్ర తో సంబంధం లేకుండా జోన్ 3 ఆయకట్టు జోన్ 2 పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. గోదావరి నీటిని పాలేరు తీసుకొని వచ్చి కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న 33 వేల ఎకరాల రెండు పంటలు పండుతూ సస్యశ్యామలంగా పండించడం కోసం ఈ స్కీం ఉపయోగపడుతుందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, ఉగాది నుండి రేషన్ కార్డు ద్వారా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఎమెదటి విడత కింద 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా డబ్బులు పడుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఇర్రిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ మాస బోనం.. వైభవం...

ప్రగతి నగర్ అమ్మవారికి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ కమిటీ..

ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ ...

అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ : మేడ్చల్ మల్కాజిగిరి, కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాల ఉత్సవాలు కన్నుల విందుగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా 21వ మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీలన్నీ ఆధ్యాత్మిక శోభతో వెదజల్లుతూ, పలు ఆలయాలు సైతం విద్యుత్ కాంతులతో వెదజల్లుతూ, వయోబేదం లేకుండా గల్లీలో నెలకొన్నా ఉత్సాహం, ప్రత్యేక పూజ నిర్వాహణలో నెలకొన్న తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ, ఉదయం కుమ్మరి బోనం తో ప్రారంభించిన బోనాలు, డప్పులు వాయిద్యాలు, శివసత్తుల, పోతరాజుల విన్యాసంతో ముందుకు సాగి అమ్మవారికి బోనం కాలనీ కమిటీ సాంప్రదాయాలతో, భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ పద్ధతిలో అమ్మవారి దర్శనానికి కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. పలువురి ప్రముఖులతో ఆలయం, బోనాల వైభవం కన్నుల పండుగ గా కొనసాగింది. కార్యక్రమంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, అధ్యక్ష కార్యదర్శులు బాల నరసింహ, ప్రకాష్, కాత శ్రీనివాస్, నాగసముద్రం కుమారస్వామి, లక్ష్మీ బాయ్, యాదగిరి, కడారి గణేష్, బద్రి, ప్రసాద్, శ్రీను, జోజి, వెంకటేష్, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

అక్షర విజేత మహేశ్వరం : మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ కేఎల్ఆర్, కార్యాలయంలో 45 చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ, చేశారు, కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్యశ్రీని నాటి వైఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే వైద్య సేవలను నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ.చికిత్సకు అయ్యే ఖర్చులను రూ.10 లక్షలకు పెంచింది.అత్యవసర ఆరోగ్య చికిత్సలు చేయించుకున్నమధ్య, పేద తరగతికి సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంగా మారింది. మహేశ్వరం నియోజకవర్గంలో 45 చెక్కులను రోగుల, కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఆరోగ్యం బాగు చేసుకునేందుకు అనేక మంది పేదలు ఉన్న ఆస్తులు, బంగారం అమ్ముకోవటం, తనఖా పెట్టడం లాంటి పనులు చేస్తున్నారని కేఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి డబ్బులు రోగులకు కొంత ఉపసమనం కలిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జబ్బు బారిన పడి ఇంటికి వచ్చిన రోగుల కుటుంబాల్లో సీఎంర్ఫ్ సాంత్వన చేకూర్చుతుందని లబ్ధిదారులు, రోగుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవలకు అందించే సీఎంర్ఫ్ అప్లై చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసిన కిచ్చెన్నగారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళా, యూత్ వింగ్ నాయకులు పాల్గొన్నారు.

పేపర్ బాయ్ నుండి డాక్టరేట్ వరకు..

పేదరికంలో ఉన్న విద్యతో ఉన్నత స్థాయికి వెళ్ళవచ్చు: డాక్టర్ అబ్దుల్ మతీన్

ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన మతీన్

అక్షర విజేత బిచ్కుంద : పేదరికం చదువుకు అడ్డంకి కాదని నిరూపించారు కామారెడ్డి జిల్లా పిట్లంకు చెందిన అబ్దుల్ మతీన్. చిన్నతనంలోనే తండ్రి అబ్దుల్ హమీద్‌ను కోల్పోయి, పినతండ్రి అబ్దుల్ మజీద్, అన్నయ్య అబ్దుల్ మాలిక్ పర్యవేక్షణలో పెరిగారు. ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా చదువును మాత్రం మానివేయలేదు. పిట్లం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూనే పేపర్ బాయ్‌గా పనిచేసి, తన జీవితాన్ని కష్టపడి ముందుకు నడిపించారు. హైదరాబాద్‌కు వెళ్లి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీఏ, ఎంకమ్ పూర్తి చేశారు. ప్రస్తుతం, ఒక ప్రఖ్యాతిగాంచిన డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆయన "రియల్ ఎస్టేట్ పెట్టుబడులపై ప్రవర్తనా అంశాల ప్రభావాన్ని అన్వేషించడం, హైదరాబాద్ పెట్టుబడిదారులపై ఒక అధ్యయనం" అనే అంశంపై పీహెచ్ డీ పూర్తి చేశారు. సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా కిరణ్ ఆధ్వర్యంలో మతీన్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తన విజయం గురించి అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ "తలచుకుంటే మనిషి ఏదైనా సాధించవచ్చు, పేదరికం ఉన్నా కష్టపడితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చు" అని పేర్కొన్నారు. తన పట్టుదల, కష్టంతో పేదరికాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదిగిన అబ్దుల్ మతీన్ ఎందరికో ఆదర్శంగా నిలిచారు. మతీన్ డాక్టరేట్ పట్టా పొందడంపై ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

అన్నా చెల్లెళ్లకు అక్క తమ్ముళ్లకు రక్షాబంధన్ ప్రతీక కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

అక్షర విజేత మహేశ్వరం : ఆస్తులు కాదు,ఆత్మీయత ముఖ్యం అన్నా చెల్లెలు,అక్కా తమ్ముడి రక్తబంధం, అనుబంధాలకు గుర్తుగా రాఖీ పండుగను జరుపుకుంటామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,అన్నారు. ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో పలువురు మహిళలు కిచ్చెన్నను కలిసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాఖీ కట్టిన చెల్లెమ్మలను ఆశీర్వాదించారు. భవిష్యత్ లో రాజకీయ పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మహిళా సోదరీమణులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక, సామాజిక అవకాశాలు, సాధికారత సాధించేందుకు కృషి చేస్తున్నారని కేఎల్ఆర్, కొనియాడారు.

పదవ తరగతి మెమో పోయినది

అక్షర విజేత గరిడేపల్లి : జీరాక్స్ తీయించడానికి వెళ్తుండగా పదవ తరగతి మెమో జారి పోయిన సంఘటన గత వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో జరిగింది.బాధితుడు మహేశ్వరపు సాయి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 02 వ తారీఖున పదవ తరగతి మెమో జీరాక్స్ తీపించడానికి బైక్ కవర్ లో పెట్టి కల్మల్ చెరువు నుంచి గరిడేపల్లి వెళ్ళే క్రమంలో ఎక్కడో జారిపోయినవి. కాగా తాను జడ్పీ పి పాఠశాల కల్మల్ చెరువు లో 2017-18 వ సంవత్సరంలో పదవ తరగతి చదివానని, హాల్ టికెట్: 1830101612 అని తెలిపాడు. సర్టిఫికెట్ లు దొరికినవారు 8297455237 నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

అక్షరవిజేత. దేవరకొండ : మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - మాధవి కుమారుడు సాయి ప్రసన్న కుమార్,వెన్నెల వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా గుంటూరు జిల్లా,మంగళగిరి సి కే కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, రాష్ట్ర,జిల్లా ముఖ్య నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు

గణపురంలో అదుపు తప్పి బైక్ ప్రమాదం

గాయపడిన యువకులు

అక్షర విజేత, గణపురం : గణపురం మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం లో ఇద్దరు యువకులు గాయపడిన ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది .గణపురం మండలంలోని కోట కాల్వ మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడినారు .విషయం తెలుసుకున్న గణపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురి అయిన యువకులను108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి పంపడం జరిగింది. ప్రమాదానికి గురైన యువకుల వివరాలు తెలియాల్సి ఉంది.

సూర్యాపేటలో ఘనంగా బోనాల పండుగ..

మాజీ కౌన్సిలర్ 29 వార్డు అనంతుల యాదిగిరి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : జిల్లా కేంద్రంలో ఆదివారం వైభవోపేతంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లి దేవాలయంతో పాటు తిరుమలనగర్ లో గల భేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల పండుగ వేడుకకు అనంతల యాదగిరి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల నిర్వాహకులు, పూజారులు ఘనస్వాగతం పలికి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవాలయాల్లో చిన్నారులు, పెద్దలు, మహిళలు పెద్ద దిగి సందడి చేశారు

సూర్యాపేటలో ఘనంగా బోనాల పండుగ..

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : జిల్లా కేంద్రంలో ఆదివారం వైభవోపేతంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లి దేవాలయంతో పాటు తిరుమలనగర్ లో గల భేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల పండుగ వేడుకకు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల నిర్వాహకులు, పూజారులు ఘనస్వాగతం పలికి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవాలయాల్లో చిన్నారులు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున సెల్ఫీలు దిగి సందడి చేశారు

శరీర దానంతో కోటయ్య సజీవుడు

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరు కోటయ్య మృతి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : సీనియర్ స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరు కోటయ్య వయోభారంతో మృతి చెందారు. పట్టణంలోని చర్చి కాంపౌండ్ లో నివాసం ఉంటున్న కోటయ్య మరణం పట్ల స్పందన అవయవ దాన సేవా సంస్థ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. ఈ సందర్భంగా టంగుటూరు కోటయ్య పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యుల అనుమతితో స్పందన సేవా సంస్థకు అప్పగించగా వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం కోటయ్య మృతదేహాన్ని దిండిగల్ అరుంధతి వైద్య కళాశాలకు అందజేశారు. మరణ వార్త తెలియగానే స్పందన సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుండా రమేష్, మిట్ట కోల కోటయ్య, కోశాధికారి హనుమాన్ల పిచ్చిరెడ్డి సంస్థ సభ్యులు శ్రీనివాసులు దివంగత టీ కోటయ్య మృతదేహానికి పుష్పమా ల లు అర్పించి ఘన నివాళులు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తదనంతరం సంస్థ అధ్యక్షులు గుండా రమేష్ మాట్లాడుతూ కోటయ్య జీవించి ఉన్నంతకాలం మన దేశం కొరకు పోరాడి స్వాతంత్ర సమరయోధునిగా సేవలందించారని పలు సామాజిక సంస్థల ద్వారా త్యాగనిరతిని ప్రదర్శిస్తూ నేడు మరణానంతరం సహితం తన పార్థీవదేహాన్ని దానం చేయడం ద్వారా అందరి హృదయాల్లో చిరస్థాయిగా సజీవంగా నిలిచిపోయారని అన్నారు. శోకాతప్త హృదయాలతో అశ్రు నివాళులు అందించారు. అవయవ దాన జాతీయ పక్షోత్సవాలలో వారు దివికేగడం యాదృచ్ఛికమైనప్పటికీ వారి మృతి అందరినీ కలి చి వేసింది.

మున్సిపాలిటీ చారికి స్వర కిరీటి జాతీయ ప్రతిభా పురస్కారం



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్గా పనిచేస్తున్న గుండెపురి ఉపేంద్ర చారి కి స్వర కిరీటి జాతీయ ప్రతిభా పురస్కారం పొందారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులోని మహాలక్ష్మి గోపాల స్వామి కళ్యాణ మండపంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సింగర్ ఫీస్ట్ 2025 లో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ కుమార్ చేతులమీదుగా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలుగు సినీ ప్రపంచ సింగర్స్ ఫెస్ట్ 2025 లో భాగంగా గానం, కళల రంగంలో ప్రత్యేక ప్రతిభకు గుర్తింపుగా ఉపేంద్ర చారి కి స్వరకిరీటి జాతీయ ప్రతిభా పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పూలమాలలు, శాలువాలు కప్పి పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఈశ్వరి భూషణం, లలిత, టి పార్థసారథి, శ్రీహరి కోటి తదితరులు పాల్గొన్నారు. పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ఉపేంద్ర చారి కి మున్సిపల్ అధికారులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

వర్షాకాలం పూర్తి అయ్యే వరకూ నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు,సమస్యలు తలెత్తకుండా చూడాలి

రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో : వర్షాకాలం పూర్తి అయ్యే వరకూ నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో వ్యవహరించాలని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డు లోపల వర్షా కాలంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు ,సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి జిహెచ్ఎంసి, హైడ్రా, జలమండలి, ట్రాఫిక్ , విద్యుత్ , ఇరిగేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దూరం చేసేందుకు చేపట్టిన మాన్సూన్ సంబంధిత పనులు, రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైన్ వర్క్స్, డీ %-% సీలింగ్, రోడ్డు సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా చేపట్టిన రోడ్డు మరమ్మత్తు, క్యాచ్ పిట్ పనులు, హైడ్రా సమన్వయంతో చేస్పడుతున్న పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ మంత్రికి వివరించారు. సివరేజ్, స్టార్మ్ వాటర్ కలిసే ప్రదేశాలను గుర్తించి వాటిని వేరు చేసే ఓవర్ ఫ్లో సమస్యల పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంత్రి కి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం లో అధికారులకు పలు సూచనలు చేశారు. హైదరాబాద్ సహా ఓ ఆర్ ఆర్ లోపల ప్రజలకు ఇబ్బందులు దూరం చేసేందుకు జిహెచ్ఎంసి, హైడ్రా, జలమండలి, ట్రాఫిక్ , విద్యుత్ , ఇరిగేషన్, రెవెన్యూ , లేక్స్ విభాగం అధికారులు,సిబ్బంది మరింత సమన్వయం , మరింత ప్రభావంతంగా పనిచేయాలన్నారు. వర్షకాలంలో వేగంగా సమస్యల పరిష్కారానికి లైజనింగ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఆ ప్రధాన బాధ్యత జిహెచ్ఎంసి తీసుకోవాలన్నారు. వర్షకాలంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సెలవులు రద్దు చేయాలన్నారు. సంక్షోభ, సంక్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు సమర్థత చూపుతూ వాటిని పరిష్కరించేందుకు ఉమ్మడిగా, కలసికట్టుగా కదలాలని చెప్పారు. వర్షాకాలం పూర్తి అయ్యే వరకూ తాను 24ఐ7 అందుబాటులో ఉంటానని అన్నారు. పభుత్వ పరంగా ఏమైనా జోక్యం అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందిస్తానని మంత్రి తెలిపారు. సి %డ% డి వ్యర్థాలను లేక్ లు, చెరువులు, నాలా లలో వేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. వర్షపు నీటి సంరక్షణ సామాజిక బాధ్యత వర్షపునీటి సంరక్షణ సామాజిక బాధ్యత అని మంత్రి తెలిపారు. నగరంలో వాటర్ మేనేజ్మెంట్ కు జిహెచ్ఎంసి, హైడ్రా, జలమండలి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పైనే కాకుండా, ప్రజల పైన కూడా ఉందన్నారు. నగర ప్రజలను ఆ దిశగా చైతన్యం చేయాలన్నారు. వినని వారిని సామదాన దండోపాయాలను ఉపయోగించి ఇంకుడు గుంతలు, ఇతర మార్గాలను ఉపయోగించి వర్షపునీటి సంరక్షణ చేసేలా చూడాలన్నారు. అనంతరం మంత్రి అన్ని విభాగాల అధికారులతో కలిసి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వర్షాల వల్ల నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి ఇప్పటికే విస్పష్ట ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ప్రభుత్వ ముందుచూపుతోనే నగరంలో ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లలేదన్నారు. ప్రజలకు ఇబ్బంది వస్తే తమ దగ్గర ఉన్న ఏ వ్యవస్థ కైనా తమ సమస్యలను చెబితే వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో స్వల్ప సమయంలో అధిక వర్షాల వల్ల వరద ఓవర్ ఫ్లో అవుతుందని, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. దశాబ్దాలుగా ఉన్న ట్రాఫిక్ జామ్ సమస్యలతో పాటూ...వరద ముంపుకు శాశ్వత పరిష్కారం కోసం మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్,జోనల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికిబోనమెత్తిన పిలుట్ల గ్రామ ఆడపడుచులు!

ముఖ్యఅతిథిగా హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్. చిలుముల సువాసిని రెడ్డి,బండారి గంగాధర్.!!

అక్షర విజేత శివంపేట : శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో గ్రామదేవతలకు బోనాలు, తీయడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈ సంవత్సరం కూడా గ్రామదేవతలకు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి, అమ్మవారికి ఓడి బియ్యం, కోడిపుంజులు, మేకపోతులు, గొర్రెపోతులు అమ్మవారికి బలి ఇవ్వడం జరుగుతుంది. గ్రామంలోని పెద్ద చిన్న,ధనిక పేద, అని తారతమ్యం లేకుండా అమ్మవారికి వైభవవేతంగా బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గ్రామదేవతలను ఆడపడుచులు మొక్కులు చెల్లించి, గ్రామాన్ని చల్లగా చూడాలని, గ్రామ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో, పాడి పంటలతో, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ఆరాధిస్తారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి. ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్. కాంగ్రెస్ నాయకులు బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,వైస్ చైర్మన్ మంగళపర్తి స్వామి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హంసాన్పల్లి రాఘవరెడ్డి, చిరంజీవులు బోయి సంగం అధ్యక్షులు బండారి వెంకటేష్, బండారి సాయి కిరణ్, బండారి శ్రీకాంత్, బాసంపల్లి నర్సింలు, గాండ్ల ఆంజనేయులు, బండారి ప్రవీణ్,బండారి రమేష్, బండారి క్రాంతి, మధ్యర్ల రాజు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ,నాయకులు,కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ పుట్టినరోజు వేడుకలు....

అక్షరవిజేత, దేవరకొండ : స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ యందు ఆదివారం కె. లక్ష్మి నారాయణ చారి రిటైర్డ్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, సంఘం సభ్యులు 71వ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ మా మిత్రులు వారి వారి పుట్టినరోజు వేడుకలు సేవాసదనం నందు మిత్రుల మధ్య జరుపుకోవడం ఆనందం కలిగిస్తుంది అన్నారు. చారి మాట్లాడుతూ పిల్లలు పెద్దవారై వారి, వారి పనులలో ఉండడం వల్ల రాలేకపోవుచున్నారు అనే బాదను మా సంఘం వారు పుట్టినరోజులు గుర్తుచేస్తూ సంఘం సేవాసదనం నందు పెన్షనర్స్ మిత్రుల మధ్య నిర్వహించుకోవడం సంతోషం కలిగిస్తుంది. మా సంతోషమే వారి సంతోషంగా పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ షరీఫ్, గుమ్మడవల్లి కోటయ్య, అప్పం వీరయ్య, అలంపల్లి శ్రీనివాసు, వనం నరసింహ, రేటోజ్జు పండరి తదితరులు పాలుగోన్నారు.

బోనాల పండగ సంబరాలు అంబరాన్ని అంటాయి

అక్షర విజేత:రఘునాధపల్లి : రఘునాథపల్లి మండలంలోని నూనెముంతల గ్రామంలో ఆదివారం రోజున జరిగిన బోలన పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ ప్రజలు చిన్న పిల్లలు ఆడబిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ నూనెముంతల పెద్ద యాదగిరి ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు. ఈ సంవత్సరం కూడా బోనాల పండుగను వైభవంగా నిర్వహిస్తారు.మన రాష్ట్రంలో జరిగే ప్రతి ఏటా బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారు అని తెలిపారు.మన ఊరి దేవత అమ్మవారి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపారు.పంట పొలాలు పచ్చగా వుండాలని వనాలు బాగా కురవాలని గ్రామ ప్రజలు సంతోషంగా వుండాలని పోచమ్మ తల్లిని కోరారు. అనంతరం గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు గ్రామ ప్రజలు నూనెముంతల లక్ష్మీనరణ గౌడ్,నూనెముంతల సంతోష్ గౌడ్,నూనెముంతల పరుశురాములు గౌడ్,నూనెముంతల రమేష్ గౌడ్,నూనెముంతల రుద్రయ్య గౌడ్ నూనెముంతల మురళి గౌడ్ నూనెముంతల సంతీష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

ఇప్పుడు ఖమ్మంలోనే "నిశ్చయం" మ్యాట్రిమోనీ

పరిచయం మా వంతు - పరిణయం మీ వంతు,

అక్షర విజేత ఖమ్మం:- ఖమ్మం జిల్లా పరిసర ప్రజానీకానికి అన్ని కులాల మతాల వర్గాల వారికి అందుబాటులో నిశ్చయం మ్యాట్రిమోనీ తీసుకురావడానికి సంతోషిస్తున్నాము. ఆగస్టు 11 2025 ఉదయం 10 గంటలకు పసుమర్తి బాంకెట్ హాల్ వైరా రోడ్ నందు ప్రారంభించుటకు సంతోషిస్తున్నాము అని ప్రోపరేటర్ వి రామకృష్ణ తెలిపారు. బ్రాంచ్ ఆఫీస్ నిశ్చయం మ్యాట్రిమోనీ ఇంటి నెంబర్ 8 -3- 224 / ఏ మొవ్వ లక్ష్మీ రాజేశ్వరి హాస్పిటల్ సమీపాన వైరా రోడ్, ఖమ్మం. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 81255 85 311. అనే యాజమాన్యం తెలిపారు.

పిల్లుట్ల బోనాల ఉత్సవాలకు హాజరైన సంఘ సేవకులు.!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

అక్షర విజేత ,శివంపేట : శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, అంసన్పల్లి నరసింహారెడ్డి లు అమ్మవారిని దర్శించుకున తరువాత ఇరువురిని ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి పిల్లి శివకుమార్, వైస్ చైర్మన్ మంగల్పర్తి స్వామి యాదవ్,శాలువతో సత్కరించి గ్రామ పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రజక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులుగా అంతగిరి శ్రీనివాస్.

అక్షర విజేత ఇల్లంతకుంట : మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో ఆదివారం ఉదయం మల్లేశ్వర రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో రజక సంఘం గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, ఈ కార్యవర్గ అధ్యక్షులుగా అంతగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తాడూరి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తాడూరి అనిల్, కోశాధికారిగా తాడూరి అనిల్ ను కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్, ప్రశాంత్, ప్రకాష్,లచ్చయ్య,రవి,అనంతగిరి పరుశురాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్షులు అంతగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, గ్రామంలో మండలంలో సంఘానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులతో పాటు,కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బోనం ఎత్తిన మండల కేంద్రంలోని భక్తులు

అక్షర విజేత నర్సింహులపేట : మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగను గ్రామ ప్రజలు జరుపుకున్నారు. బోనాల పండుగ శ్రావణ మాసంలోని ఆశ్లేషకార్తె లో నర్సింహులపేట మండల కేంద్రంలో తోపాటు వివిధ గ్రామాలలో ఆదివారం నాడు ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. గ్రామ బొడ్రాయి వద్ద గ్రామ ప్రజలు ఉదయం పూజలు, నిర్వహించి అమ్మవార్లకు ధూప,దీప నైవేద్యాలను . గ్రామాల్లో గ్రామదేవతలు దుర్గమ్మ, ఎల్లమ్మ, పోశమ్మ, మైస్మమ్మ, నల్లపోచమ్మ, కట్టమైసమ్మ, పెద్దమ్మ, ముత్యాలమ్మ, మహంకాళమ్మ, మారెమ్మ, పోలేరమ్మలకు ప్రత్యేక పూజలు చేసి. డబ్బు చప్పులు, డోలు వాయిద్యాల మేళ తాళాల శివశక్తు పూనకాలమధ్య భక్తిశ్రద్ధలతో మహిళలు బోనం ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరి ముత్యాలమ్మ తల్లి ఆలయానికి చేరుకొనిఅమ్మవారికి ఇష్టమైన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో పి రాధిక. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు దసురు నాయక్. పిఎసిఎస్ డైరెక్టర్ రజనీకాంత్ రెడ్డి. వెన్నం రవీందర్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి ఎర్రనాగి రమేష్. మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్ దోర్నకల్ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్. కాస యాకయ్య. గౌని యాదగిరి. అల్వాల శ్రీనివాస్.పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు. శివకుమార్, గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మానవత్వం చాటుకున్న

రమావత్ రమేష్ నాయక్...

అక్షరవిజేత, దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం రేకుల గడ్డ గ్రామానికి చెందిన బొమ్ము మంగమ్మ రాఖీ పండగ సందర్భంగా తన పుట్టింటికి వెళ్లే సందర్భంలో అంగడిపేట లో తన పర్సును పోగొట్టుకోవడం జరిగింది. అదే సమయంలో అంగడిపేట లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ పరుసును చూసి తీసుకొని అందులో ఉన్న ఆధార్ కార్డు ద్వారా అడ్రస్ తెలుసుకొని రేకుల గడ్డ గ్రామానికి చెందినటువంటి వారికి సమాచారం ఇచ్చి ఆదివారం ఉదయం దేవరకొండ లోని తన నివాసం వద్ద బొమ్మ మంగమ్మ ను పిలిపించుకొని తన పరుసును అందులో ఉన్న డబ్బును అందించి తన మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా బొమ్మ మంగమ్మ తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ నేను పోయినా అనుకున్న డబ్బులు తిరిగి ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చామకూరి వెంకటనారాయణ 19వ డివిజన్ కార్పొరేటర్

అక్షర విజేత ఖమ్మం: 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కార్యకర్తలతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి భార్యా-భర్తలను పరామర్శించి వారితో మాట్లాడి లబ్ధిదారులకు మూడు చెక్కులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, ఎస్. రాము, ఎస్. నాగరాజు, వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

బోయిన్పల్లి మల్యాలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం మొదటి అంతస్తు ప్రారంభం

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్‌లోని వల్లబ్ నగర్‌లో బోయిన్పల్లి మల్యాలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం మొదటి అంతస్తు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో చైర్మన్ వి. అప్పుకుట్టన్ నాయర్, సెక్రటరీ మరియు ఓల్డ్ బోయిన్పల్లి వార్డ్ మెంబర్ బాబు అన్నా, ట్రెజరర్ వేణు స్వామి, జాయింట్ సెక్రటరీ పద్మ నాబన్, కనకదాస్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇకిగాయ్ తో శతమానం భవతి

నిండు నూరేండ్ల మనిషి జీవితకాలం తగ్గుతూ వస్తున్నది. మన దేశంలో మనిషి సగటు ఆయుష్షు 67.7 సంవత్సరాలే! అదే జపాన్‌లో అయితే ఇది 85 వసంతాలు! అంతేకాదు, అక్కడ వందేండ్ల జీవితం అనుభవిస్తున్న వాళ్ల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. దీనికి కారణం, జపనీయులు ఆచరించే 'ఇకిగాయ్' జీవన విధానమే అని చెబుతున్నారు. ఈ జీవనశైలిని ఆచరిస్తే.. ఆయురారోగ్యాలు పెరుగుతాయని శాస్త్రవేత్తల ఉవాచ.

ఇంతకీ ఏంటీ ఇకిగాయ్?

ఇకిగాయ్ అంటే ఎప్పుడూ ఏదో ఒక వ్యాపకంలో ఉండటమే! జీవించడానికి ఒక కారణాన్ని వెతుక్కోవడం, అలాగే జీవితానికి ఒక అర్థాన్ని, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవడం. నవ్వుతూ ఉండటం, నచ్చినవారితో ఉండటం కూడా ఇకిగాయ్‌లో భాగమే. అప్పుడు ప్రతీ మనిషి తాను చేస్తున్న పనిని ఆస్వాదిస్తూ ఆనందంగా ఉంటాడు. దానివల్ల జీవితంలో అసంతృప్తి దూరమై సంతోషంగా జీవించగలుగుతాడు.

02

అన్వేషణ

ఎవరి ఇకిగాయ్‌ని వారే అన్వేషించుకోవాలి. వారివారి ఇష్టాలకు అనుగుణంగా దీన్ని ఎంచుకోవాలన్నమాట.

మీరు దేన్ని ప్రేమిస్తున్నారు?

మీరు ఎందులో నిష్ణాతులు?

మీరు నచ్చిన దానికోసం ఏం ఇవ్వగలరు?

ప్రపంచానికి మీ నుంచి ఏం కావాలి?

ఇలా మీకు మీరు అనుకొని.. ఇకిగాయ్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.

01

ప్రయోజనాలుజి

సొంతంగా వర్క్ లైఫ్‌స్టయిల్‌ను రూపొందించుకోవచ్చు.

పని చేసే చోట సత్సంబంధాలు ఏర్పడతాయి.

వర్క్-లైఫ్ రెండూ సంతృప్తికరంగా సాగుతాయి.

కెరీర్ కోసం కన్న కలలను త్వరగా నిజం చేసుకోవచ్చు.

పనిని ఇష్టంగా, ఆనందంగా చేస్తారు.

వెతుకులాటలో వెతలా?!

ఎవరి జీవితానికి వారే తమ ఇకిగాయ్‌ను వెతుక్కోవాలి. అయితే మొదట్లో అది కష్టంగా అనిపిస్తుండొచ్చు.

తెలుగుజాతి వెలుగు రేఖ.. తుర్లపాటి

'అందరినీ ప్రేమించు! అందరినీ పలకరించు! మరల ఈ దారిన వస్తానో, రానో!' రాము, రాబోము. ఈ మహత్తర మానవ జీవిత సందేశాన్ని పాటించడమే మానవ జీవిత ప్రస్థానానికి సాఫల్యం. చివరగా ఒక మాట. నేను ఎప్పుడూ చేప్పే మాటే. 'జాతి, మత, కుల, వర్ణ, వర్గ, స్త్రీ, పురుష విభేదాలకు అతీతమైన, మానవుడు మానవునిపట్ల మానవుడుగా వ్యవహరించే మానవీయ వ్యవస్థ మన లక్ష్యం కావాలి' అని పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు తన 'నా కలం%-%నా గళం' ఆటో బయోగ్రఫీలో రాసుకున్నారు. మహాత్మాగాంధీ ఆటోగ్రాఫ్ సంపాదించిన తుంటరి తుర్లపాటి... ఐరన్ లేడీ ఇందిరాగాంధీ ఇంటికొచ్చి పరామర్శించేంత గొప్ప వ్యక్తిత్వం... మా జాతిపితకు నోబెల్ ఎందుకివ్వరు అంటూ నిర్వాహకుల్ని నిలదీసిన తెగువ... ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి, ఆంధ్రకేసరి త్యాగాలను రికార్డు చేసిన కలం... మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, రాజాజీలతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపిన మహా మేధావి.. బిల్ క్లింటన్‌నూ భారతదేశానికి ఉత్తరం ద్వారా రప్పించిన జనహితుడు. ఉత్తరాలతోనూ ఉద్యమాలను నడిపించిన సత్తా.. నిరసన తెలిపిన చాతుర్యం సొంతం చేసుకున్న తుర్లపాటి కుటుంబరావు తాను నడిచిన దారి నిండా మంచితనం, మానవత్వం మొక్కలు నాటుకుంటూ మహావృక్షాలుగా చేసి వార్తలలో వ్యక్తిగా.. బహుముఖ ప్రజ్ఞాశక్తిగా శాశ్వతత్వం సాధించారు. కలకాలం నిలిచే ఆయన కలం.. తెలుగు భాష ఉన్నంతవరకూ ప్రతిధ్వనించే ఆయన గళం ఒక చరిత్ర. ఏడు దశాబ్దాల పాటు నిర్విరామంగా పాత్రికేయునిగా కొనసాగిన తుర్లపాటి కుటుంబరావు తెలుగుజాతి వెలుగు రేఖ. 14 ఏళ్లకే రచనా వ్యాసంగంలోకి వచ్చి పాత్రికేయుడైన తుర్లపాటి కుటుంబరావు 1933 ఆగస్టు 10న సుందర రామారావు, శేషమాంబ దంపతులకు విజయవాడలో జన్మించారు. విద్యాభ్యాసం గన్నవరం, విజయవాడలలో కొనసాగించారు. నార్ల వేంకటేశ్వరరావు గారికి ఏకలవ్య శిష్యుడు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి 'ఆంధ్ర కేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు వద్ద కార్యదర్శిగా పనిచేశారు. తుర్లపాటి వంటి ఘనాపాఠీని పరిచయం చేయడానికి భారీ కాన్వాస్ అవసరం. తెలుగు నేలపైనే కాదు, దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అరుదైన వ్యక్తి.. ఒక దేశ ప్రధాని కుటుంబంతో నాలుగుతరాలుగా అనుబంధం కొనసాగడం అంటే మాటలా? జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ ఇలా నాలుగు తరాలు మారినా తరగని స్నేహబంధం ఏర్పడింది. ప్రధానమంత్రులు, రాష్ట్రపతులు, ఇప్పటి మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ దగ్గర నుంచి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వరకు, ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు నుంచి నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వరకూ 20 మంది ముఖ్యమంత్రులకు తలలో నాలుకలా వ్యవహరించినా, ఏ రాజకీయ పార్టీకి చెందని అజాతశత్రువు.

నాటి ప్రధానమంత్రులు.. కేంద్రంలో కీలక నేతలైన ఇందిరాగాంధీ, మొరార్జీ దేశాయ్, రాజీవ్‌గాంధీ, జగ్జీవన్‌రామ్ లాంటి ఉద్దండుల ఇంగ్లీష్ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించే ఒకే ఒక తెలుగు గళం తుర్లపాటి. ఒకసారి వేదిక ఎక్కి మాట్లాడితే మురిసిపోతాం.. స్వాతంత్ర్యం రాక ముందు నుంచీ, స్వర్ణోత్సవ కాలం ముందు వరకూ 20 వేల ఉపన్యాసాలు ఇచ్చిన 'ఉపన్యాస కేసరి' గురించి కొత్తగా మనం ఏం ఉపన్యసించగలం? 'వార్తల్లోని వ్యక్తి' అనే శీర్షికను తొలుత ఆంధ్రజ్యోతిలో తర్వాత వార్త దినపత్రికలో మొత్తం దాదాపు 50 సంవత్సరాలు కొనసాగించి రికార్డ్ నెలకొల్పారు. ఈ శీర్షిక ద్వారా వికిపీడియాను మించిన కచ్చితమైన సమాచారాన్ని అందించిన 'వార్తల్లోని వ్యక్తి' కుటుంబరావు. దాదాపు 6,000 మంది జీవితచరిత్రలు రాసి, చరిత్ర సృష్టించిన ఆటోబయోగ్రఫీస్ స్పెషలిస్ట్ మన తుర్లపాటి. పద్మశ్రీ అందుకున్న తొలి తెలుగు పాత్రికేయ ఎవరెస్ట్ శిఖరం కుటుంబరావు.. చివరికి సొంతిల్లు కూడా లేదు. మంచితనం, మానవత్వం, నిజాయితీ, నిబద్ధత.. వీటినే ఆయన తరతరాలకు తరగని ఆస్తిగా మురిసిపోయేవారు. పాత్రికేయుడిగా, అనువాదకుడిగా, జీవిత చరిత్రలు రచించిన రచయితగా, ఉపన్యాసకుడిగా, రాజకీయ నేతలకు కార్యదర్శిగా ఏ బాధ్యతనైనా తుర్లపాటి కుటుంబరావు మాత్రమే నిర్వర్తించగలరు అన్న బలమైన ముద్ర వేసుకోగలిగారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ కుటుంబంలో తుర్లపాటి ఇంటిపెద్ద వంటి వారు. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్‌ను స్థాపించి నటీనటులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహించేవారు. ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం 'నంది' అవార్డులు ప్రవేశపెట్టటానికి కుటుంబరావు ఇచ్చిన అవార్డులే ప్రేరణ. అక్కినేని నాగేశ్వరరావుకి 1957లో 'నటసామ్రాట్' బిరుదుని, హీరో కృష్ణకి 'సూపర్ స్టార్' బిరుదుని ఇచ్చింది కుటుంబరావే. నేషనల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్‌గా, నంది అవార్డ్స్ కమిటీ సభ్యుడిగా, 'జ్యోతిచిత్ర' ఎడిటర్‌గా, నేషనల్ ఫిల్మ్ అడ్వైజర్‌గా వివిధ హోదాలలో పనిచేశారు. తుర్లపాటి బహుముఖ ప్రతిభకు 'ఉపన్యాస కేసరి', 'దశ సహస్ర సభా కేసరి' అనే బిరుదులుబీ ఆంధ్రా యూనివర్సిటీ వారి 'కళా ప్రపూర్ణ', తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు చేతుల మీదుగా 'నేషనల్ సిటిజన్స్' అవార్డ్, ముట్నూరి కృష్ణారావు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్, అమెరికన్ బయోగ్రాఫికల్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా 'ఇంటర్నేషనల్ మాన్ ఆఫ్ ద ఇయర్' అవార్డులు వరించాయి. 2002లో అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ' అందుకున్న ఏకైక తెలుగు జర్నలిస్ట్ తుర్లపాటి కుటుంబరావు కలం నుంచి జాలువారిన రచనలు కలకాలం నిలిచే ఉంటాయి. ఆయన గళం తెలుగు భాష ఉన్నంతవరకూ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆయనకు జననమే కానీ మరణం లేదు. తుర్లపాటి జీవించు ప్రజల నాలుకల యందు.. తుర్లపాటి కుటుంబరావు జీవితచరిత్ర భావితరాలకు అందేలా పునర్ముద్రించాలని, ఆయన పేరుతో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు ఇవ్వాలని ఒక జర్నలిస్టుగా ఆయన జయంతి సందర్భంగా ప్రభుత్వాన్ని వినమ్రంగా కోరుతున్నాను.

వినోద రంగంలో వినూత్న మార్పులు

సరళీకృత ఆర్థిక విధానాల ఆలంబనతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం సమాచార, వినోద రంగాల రూపురేఖలను నిత్యనూతనంగా మార్చి వేస్తోంది. ఒకప్పుడు టెలివిజన్ అంటే సంపన్నులకు ఒక ప్రతిష్ఠా చిహ్నం. అందులోనూ రంగుల టీవీ మరీ కొద్దిమందికి మాత్రమే పరిమితం. 1982లో ఢిల్లీలో ఆసియా క్రీడోత్సవాలు మొదలయ్యే వరకు భారతదేశంలో రంగుల టీవీ అనేది అత్యధికులకు తెలియదు. ఆసియాడ్ క్రీడోత్సవాలు దుబారా ఖర్చు అని జనతా ప్రభుత్వం వాటి నిర్వహణ నుంచి తప్పుకోవాలని యోచిస్తున్న సమయంలోఇందిరా గాంధీ మళ్ళీ అధికారంలోకి వచ్చారు. దేశప్రతిష్ఠను ఇనుమడింపజేయడానికి ఆసియాడ్ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆమె నిర్ణయించారు. ఇందిరా గాంధీ ఆసక్తిని ఎక్కడో దుబాయిలో ఉంటున్న మనూ (మనోహర్) ఛాబరియా అనే ప్రవాస భారతీయుడు గమనించి భారత్‌లో విదేశీ టీవీ సెట్ల బహుమతి పథకానికి శ్రీకారం చుట్టాడు. ప్రవాస భారతీయులు స్వదేశంలో ఎవరికైనా ఒక కలర్ టివి సెట్‌ను రాయితీతో కూడిన 190 శాతం కస్టమ్స్ సుంకం చెల్లించి బహుమతిగా ఇవ్వవచ్చునే ఇందిరా గాంధీ ప్రభుత్వ నిర్ణయం వెనుక మనూఛాబరియా ప్రేరణ, ప్రోత్సాహం ఉంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో సుప్రసిద్ధ జపనీస్ సంస్థ సోనీకి దుబాయిలో విక్రేతగా ఉన్న జంబో ఎలక్ట్రానిక్స్ యాజమాని మనూ ఛాబరియా. దుబాయితో పాటు మొత్తం గల్ఫ్ దేశాల నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళే ప్రతి భారతీయుడి వెంట ఒక టీవీ సెట్ పంపించిన వ్యాపారశ్రేష్ఠుడు మనూ ఛాబరియా. అంతేకాకుండా ఒక్క దుబాయి నుంచే ఏడు ప్రత్యేక కార్గో విమానాల ద్వారా కలర్ టెలివిజన్లను భారతదేశానికి పంపించగా వాటికి కస్టమ్స్ సుంకం చెల్లించడానికి జనాలు ఉదయం నుంచి రాత్రి వరకు క్యూలో నిలబడేవారు! చెన్నై, ముంబైలలో క్యూల వద్ద తొక్కిసలాట జరిగి పోలీసు లాఠీ చార్జి వరకు పరిస్థితి చేయిదాటిపోయిన సందర్భాలూ ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో మొదటిసారిగా మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని ప్రభుత్వం అంచనా వేసిన సందర్భం అది.

నలుపు, తెలుపు సాంకేతికత మాత్రమే తెలిసిన దూరదర్శన్, రంగుల సాంకేతికతల్లో శిక్షణ పొందడానికై తమ సిబ్బందిని విదేశాలకు పంపించింది. రంగుల టీవీలో ఆసియాడ్ క్రీడోత్సవాలను వీక్షించడం ఒక అద్భుతం. ఆ తరం వారికి ఒక అవిస్మరణీయమైన అనుభవం.పరుగుల రాణి పి.టి. ఉషాను,నాటి ప్రధాని ఇందిరా గాంధీనిరంగులలో చూడడం భారత ప్రజలకు అదేతొలిసారి. ఆసియాడ్ ప్రత్యక్ష ప్రసారం తర్వాత, హిందీ సీరియల్ హమ్ లోగ్ భారతదేశంలో ప్రథమ రంగుల ప్రసారం కాగా ఆ తర్వాత వచ్చిన రామానంద్ సాగర్ 'రామాయణ్' ఒక చరిత్రను సృష్టించి పరోక్షంగా బిజెపి బలం పుంజుకోవడానికి దోహదం చేసింది. గల్ఫ్ దేశాల నుంచి ఏరికోరి మరీ తీసుకువచ్చే కలర్ టీవీ సెట్లే ప్రధాన దిక్కుగా ఉన్న కాలం నుంచి థియేటర్‌కు వెళ్ళకుండానే చేతిలోని మొబైల్ ఫోన్‌పై సినిమాలు వీక్షించే నేటికాలం వరకు వినోద రంగంలోఅనేకానేక మలుపులు చోటు చేసుకున్నాయి. ఓటీటీ విధానానికి దేశ వ్యాప్తంగా హిందీ కంటే తెలుగు, తమిళభాషా సినిమాలకు ఆదరణ అధికంగా ఉంది. వకీల్ సాబ్, జై భీం, తాజాగా పుష్ప సినిమాలే ఇందుకు నిండు నిదర్శనాలు. ఇప్పుడు దేశంలో ఉన్న స్మార్ట్ టీవీసెట్లలో యూ ట్యూబ్ వీక్షణ సదుపాయం ఉండటమే కాకుండా టీవీ ఉత్పాదక సంస్థలే కొన్ని చానళ్ళను ప్రమోట్ చేస్తున్నాయి. వీటిలో అత్యధికం చైనాకు చెందినవి కావడం ఇక్కడ గమనార్హం. పది బిలియన్ డాలర్ల భారతీయ వినోద టీవీ మార్కెట్‌పై సోనీ టీవీ ఉత్పాదక సంస్థకు అనుబంధంగా ఉన్న సోని ఎంటర్‌టైన్‌మెంట్, జీటీవీ రెండు కలిసి రానున్న కాలంలో ఒక నూతన ఒరవడి సృష్టించనున్నాయి. ఒక్క వార్తలే కాదు, ఏ రకమైన వినోదం ప్రజలకు అందించాలి, ప్రజలు ఏది చూసి నవ్వాలి, ఏడ్వాలి అనేది కూడ ప్రజలకు సంబంధం లేకుండా జరుగనుంది. ఇప్పుడు దేశంలోని వార్తాప్రసార రంగంలో ఉన్న సంకుచిత ధోరణి మున్ముందు వినోద రంగానికి కూడ వ్యాపించనుంది. రంగుల టీవీని ఒక్క వినోద రంగానికే కాకుండా అధికార పీఠం పదిలపర్చుకోవడానికి ఏ విధంగా మలుచుకోవాలో పాలకవర్గాలపెద్దలు ఇప్పటికే చేసి చూపించారు. ఇక ముందు కూడ సామాజిక మాధ్యమాల ఆసరాతో వారు అదే వ్యూహాన్ని అనుసరిస్తారనడంలో సందేహం లేదు.

కోపైలట్.. చూసుకుంటుంది!

ఫోన్‌లో యాప్‌లే కాదు.. వెబ్ విహారానికి వాడే బ్రౌజర్లు కూడా ఏఐ సపోర్ట్‌తో ముందుకొస్తున్నాయి. బ్రౌజింగ్‌లోనూ వినూత్నమైన ఫీచర్స్ పరిచయం అవుతున్నాయి. మైక్రోసాఫ్ట్ 'కోపైలట్' ఇలాంటి ఫీచరే! మనం బ్రౌజర్ వాడుతున్నప్పుడు చాలా ట్యాబ్‌లు ఓపెన్ చేస్తుంటాం. వాటిని పదే పదే యాక్సెస్ చేయడం విసుగు తెప్పిస్తుంది. 'కోపైలట్' మోడ్ ఎంపిక చేసుకుంటే బ్రౌజింగ్ ఎక్స్‌పీరియన్స్ పూర్తిగా మారిపోతుంది. కోపైలట్ చాట్‌బాట్‌ను ఉపయోగించి ఓపెన్ చేసిన అన్ని ట్యాబ్స్‌ను సులభంగా మేనేజ్ చేయొచ్చు. అన్ని ట్యాబ్‌లను ఎక్స్‌ప్లోర్ చేస్తూ.. రెస్టారెంట్ బుకింగ్‌లు, ప్రొడక్ట్ కంపారిజన్‌లు, కంటెంట్‌ను సమ్మరైజ్ చేయడం.. లాంటి పనులు క్షణంలో చక్కబెట్టొచ్చు. వేర్వేరు ట్యాబ్‌లలో ఓపెన్ చేసిన హోటల్ లిస్టింగ్‌లను పోల్చవచ్చు. ఈ-షాపింగ్‌లో ఉత్తమ ప్రొడక్ట్‌ను ఎంచుకోవడానికి సాయం తీసుకోవచ్చు. వీటన్నిటికీ మీరు ట్యాబ్‌లను మార్చాల్సిన అవసరం లేదు. ఒకే క్లిక్‌తో అన్ని పనులూ జరిగిపోతాయి. అంతేకాదు.. వాయిస్ కమాండ్స్‌తో బ్రౌజర్‌ని ఆపరేట్ చేయొచ్చు. దీంతో బ్రౌజర్‌తో ఇంటరాక్ట్ అవ్వడం చాలా సులభం అవుతుంది. ఈ ఏఐ అసిస్టెంట్ యూజర్లకు సందర్భోచితంగా సాయం చేస్తుందన్నమాట. కోపైలట్ గురించి ఎడ్జ్ ప్రొడక్ట్ వైస్ ప్రెసిడెంట్ సీన్ లిండర్‌సే మాట్లాడుతూ.. 'భవిష్యత్తులో ఈ మోడ్ యూజర్ల వర్క్‌ఫ్లోకు అనుగుణంగా టాపిక్-బేస్డ్ జర్నీని రూపొందించడానికి సహాయపడుతుంది. యూజర్ పర్మిషన్‌తో, బ్రౌజర్ హిస్టరీ, క్రెడెన్షియల్స్‌ను కూడా యాక్సెస్ చేసే సామర్థ్యాన్ని కోపైలట్ మోడ్‌కు ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ ప్లాన్ చేస్తున్నద'ని చెప్పుకొచ్చారు. సింపుల్‌గా చెప్పాలంటే.. కోపైలట్ మోడ్ రాకతో బ్రౌజింగ్ మరింత సులభంగా, వ్యక్తిగతంగా మారుతుందన్నమాట! అయితే, ఏఐ అందించే సమాచారంలో కొన్నిసార్లు తప్పులు ఉండవచ్చు. కాబట్టి, ఏదైనా చర్య తీసుకునే ముందు, వాస్తవాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవడం ముఖ్యమని మైక్రోసాఫ్ట్ హెచ్చరిక చేయడం గమనార్హం.

మలబద్ధకం సమస్యా? పెరుగుతో ఈ పదార్థాలను కలిపి తినండి..!

మలబద్ధకం సమస్య తీవ్రమైతే సర్వరోగాలకూ కారణమవుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లకుండా అలాగే ఉండిపోవడమే ఇందుకు కారణం. ఈ సమస్యను సహజంగా తగ్గించుకునేందుకు ఒక చక్కటి మార్గం ఉంది. రోజూ క్రమం తప్పకుండా పెరుగును ఈ పదార్థాలతో కలిపి తింటే జీర్ణక్రియ సవ్యంగా సాగి మలబద్ధకం సమస్య తొలగిపోతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఈ రోజుల్లో చాలా మంది మలబద్ధకంతో బాధపడుతున్నారు. అలాంటి వారు ఈ సమస్య గురించి ఎవరికైనా చెప్పుకోవాలన్నా సిగ్గుపడతారు. ఒక వ్యక్తికి మలబద్ధకం ఉన్నప్పుడు అతడి దృష్టి నిరంతరం కడుపుపై ఉంటుంది. ఇది రోజువారీ పనులలో ఇబ్బందిని కలిగిస్తుంది. చాలా బాధాకరంగా ఉంటుంది. మలబద్ధకం వల్ల అపానవాయువు, నొప్పి, అసౌకర్యం కలుగుతుంది. అందుకే ఇలాంటి వ్యక్తులు ఏకాగ్రతతో పనిచేయలేరు. ఈ సమస్యతో బాధపడుతున్న వ్యక్తులు బాత్రూంకు వెళితే గంటల తరబడి కూర్చున్నా శరీరం తేలికగా అనిపించదు. తరచుగా కడుపు నొప్పి, గ్యాస్, తలనొప్పి వంటి సమస్యలు మొదలవుతాయి. అటువంటి పరిస్థితిలో, వారు కొన్ని మందుల సహాయం తీసుకోవడానికి ప్రయత్నిస్తారు. కానీ, మీరు కొన్ని జాగ్రత్తలు తీసుకొని..ఈ ఇంటి నివారణలను పాటిస్తే మలబద్ధకం సమస్య నుండి బయటపడవచ్చు. ముఖ్యంగా, ఇంట్లో ఉండే కొన్ని ఆహార పదార్థాలు ఈ సమస్యను పూర్తిగా తొలగించగలవు. దీని కోసం, డైటీషియన్లు ఒక చిట్కాను సూచిస్తున్నారు. మీరు కొన్ని పద్ధతుల్లో పెరుగు సేవిస్తేఈ సమస్య నుండి బయటపడవచ్చు.

పెరుగును ఇలా తినండి

తక్కువ ఫైబర్ ఉన్న ఆహార పదార్థాలు తినడం, శారీరక శ్రమ లేకపోవడం, తరచుగా ప్రయాణాలు చేయడం, ఒత్తిడి, కొన్ని సమస్యలకు మందులు అధికంగా తీసుకోవడం, జీర్ణవ్యవస్థ సమస్యలు, థైరాయిడ్ సమస్యలు, నాడీ సంబంధిత సమస్యల వల్ల మలబద్ధకం సంభవించవచ్చు. అటువంటి పరిస్థితిలో, ఈ సమస్యను తగ్గించుకోవడానికి, రోజుకు కచ్చితంగా 100 గ్రాముల తాజా పెరుగు తీసుకోవాలి. దానికి ఒక టీస్పూన్ అవిసె గింజలు లేదా అవిసె గింజల పొడి వేసి బాగా కలిపిన తర్వాత.. ఉదయం ఖాళీ కడుపుతో లేదా రాత్రి భోజనం తర్వాత తీసుకోండి. ఇది కొన్ని రోజుల్లో ఈ సమస్య నుంచి బయటపడటానికి మీకు సహాయపడుతుంది.పెరుగు ఒక ప్రోబయోటిక్ ఆహారం. ఇందులో మన కడుపును ఆరోగ్యంగా ఉంచే బ్యాక్టీరియా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ, ప్రేగు కదలిక మెరుగుపడుతుంది. పెరుగులో కాల్షియం, భాస్వరం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తాయి. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా చేస్తాయి. మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. దీనితో పాటు, ఇందులో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. వ్యాధులతో పోరాడుతుంది. ఇందులోని తక్కువ కేలరీలు శరీర బరువును నియంత్రణలో ఉంచుతాయి. పెరుగులో ప్రోటీన్ ఉంటుంది. ఇది బరువును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె సంబంధిత సమస్యలను నివారిస్తుంది. అవిసె గింజల్లో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. అవి మలాన్ని మృదువుగా చేసి కడుపును శుభ్రపరుస్తాయి. వాటిలో ఉండే ఫైబర్ మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫైబర్ కడుపు నిండుగా ఉంచడంలో, బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, వాటిలో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లం గుండె సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. అవిసె గింజల వినియోగం చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజల వినియోగం కొన్ని రకాల క్యాన్సర్‌లను నివారించవచ్చు.

జీవనశైలిలో కింది మార్పులు చేసుకోవడం కూడా ముఖ్యం

పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, బీన్స్, పప్పుధాన్యాలు వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తినడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది.

రోజూ తగినంత నీరు తాగండి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

ఒత్తిడిని నియంత్రించుకోవాలి.

చింతచిగురు - చింత చెదురు

దింత్రిణి పల్లవోత్కరముంగూడ,బొరంటి..." వానాకాలపు సొగసును, ముసురుబడిన గగనాన్ని, రైతుల సహజ జీవనాన్ని రాజకవి రాయలవారు ఆముక్తమాల్యదలో ఇలా వర్ణించారు. గురుగు, చెంచలి, తుమ్మి, తమిరిశ, చింతచిగురుతో కూడిన ఐదాకుల కూర గురించి ఇందులో చెప్పారు. వీటిలో చింతచిగురు రుతుచక్రాన్ని అనుసరించే ఆహార సాంప్రదాయంలో భాగం! తలచుకోగానే నోట్లో నీళ్లూరుతాయి కాబట్టి 'చింత' అన్నారు!

"తింత్రిణీ పల్లవయుక్తమౌ నుదుకు బచ్చలి శాకము జొన్నకూటితో మెల్లన యొక్కముద్ద దిగమింగుమ నీ పసకాననయ్యెడిన్" అని శ్రీనాథుడు జొన్నకూటి మీద అక్కసు వెళ్ల బోశాడు. నిజానికి జొన్నన్నం, జొన్న రొట్టెల్లోకి చింతచిగురు బచ్చలి పప్పు మంచి జోడీ! "చింతచెట్టు చిగురుచూడు ... చిన్నదాని పొగరుచూడు.." అంటూ ఆరుద్ర రాసిన సినిమా పాట నేటికీ ప్రసిద్ధి! చింతచెట్టు రోడ్డు పక్కన పెరిగే మహా వృక్షమే అయినా, దాని పైకి ఎక్కి చిగురు కోయటమే పెద్ద పని. అందుకే ఇంత ఖరీదు! చింతచిగురు అమ్మే స్త్రీ కుమారుణ్ణి పొట్టన పెట్టుకున్న తన కొడుకుకి విష్ణుకుండిన ప్రభువు మాధవవర్మ శిక్ష విధించాడు. ఆ ధర్మనిర్ణయంతో బెజవాడ మీద బంగారు వర్షం కురిపించి దుర్గమ్మ కనకదుర్గమ్మ అయ్యిందని ఐతిహ్యం! చింతచిగురు అమ్మకం తెలుగునాట అనాదిగా ఉన్నదనే చారిత్రక సత్యాన్ని ఈ కథ చాటుతోంది!

గాత్రశుద్ధికి, గొంతునొప్పులకు, చింతచిగురు ఉపయోగకారి! అక్బరు ఆస్థాన గాయకుడు తాన్సేన్ సమాధిని గ్వాలియర్లో ఓ చింతచెట్టు నీడన నిర్మించారు. చింతచిగురు పప్పు, చింత చిగురు పచ్చడి, గోంగూర లాగానే నిల్వపచ్చడి ఇవన్నీ తెలుగు వంటకాలే! చింతచిగురు వగరుగా కొద్దిగా పుల్లగా ఉంటుంది. వేసవి కాలంలో దొరుకుతుంది. చెమటను తగ్గించే గుణం దీనికుంది కాబట్టి, వేసవి కాలంలో దీని అవసరం ఎంతైనా ఉంది. ఏ రుతువులో దొరికేవి ఆ రుతువులకు అనుకూలంగా ఉంటాయి. ఇది ప్రకృతి ధర్మం!

ఫిల్లిప్పీన్స్ లో చింతచిగురు రసాన్ని మలే రియా జ్వరం తగ్గటానికి తాగిస్తారు. ఈజిప్టులో వేసవి పానీయంగా తాగుతారు. మిగతా కాలంలో కూడా చింతచిగురు రావటానికి తాటాకు మంట వేసి సెగ చూపిస్తే మళ్ళీ చిగురిస్తుంది. తాటాకు చప్పుళ్లకు చింత కాయలు రాలవనే సామెత దీన్నుంచే పుట్టింది. రక్తధాతు వృద్ధికీ, కాలేయాన్ని శక్తిమంతం చేయటానికీ చింతచిగురు బాగా పనికొస్తుంది. ఒక మట్టిముంతలో గ్లాసు నీళ్లు పోసి గుప్పెడంత చింత చిగురు వేసి తుప్పు పట్టని కొత్త ఇనుప మేకును ఆ నీళ్లలోవేసి బాగా మరిగించి వడగట్టి రోజూ తాగుతుంటే కామెర్లు, ఇతర లివర్ వ్యాధులు, రక్త హీనత తగ్గుతాయి. మర్నాడు ఆ మేకుని శుభ్రపరచి తిరిగి వాడుకోవచ్చు! అపకారం చేసే తార్తారిక్ యాసిడ్, గ్లూకోజు, ఫ్రక్టోజు లాంటి పంచదార పదార్థాలు కూడా చింతపండులో ఉన్నట్లు చింతచిగురులో ఉండవు కాబట్టి కొలెస్టరాల్, షుగర్ల స్థాయి తగ్గటానికి ఈ చింతచిగురు ప్రయోగం తోడ్పడుతుంది. ఎండబెట్టిన ముదురు చింతాకుని శ్రీకాకుళం ప్రాంతాల్లో 'చింతగారు' అంటారు, చింతగారు వేసి కాచిన చారుని సర్వరోగనివారిణిగా భావిస్తారు. ఇనపగరిటెని ఎర్రగా కాల్చి, అందులో తాలింపు గింజలు నేతితో వేగించి ఈ చింతగారు చారులో చుయ్యి మనేలా తిరగమోత పెట్టి ఆ వేడి మీదే తాగితే బాగా పనిచేస్తుందంటారు. లివర్ వ్యాధులకు, జీర్ణకోశ వ్యాధులకు శ్వాసకోశ వ్యాధులకు మంచి ఔషధం ఇది! చింతచిగురుని కొబ్బరిపాలతో నూరి, సాన మీద తీసిన గంధం, పసుపు, పచ్చకర్పూరం కలిపి పేస్టులా తయారుచేసి ముఖానికి రాసు కుంటే కళాకాంతులు పెరుగుతాయి.మొటిమలు తగ్గుతాయి. దీన్ని తేనెతో కడుపులోకి తీసు కుంటే చర్మవ్యాధుల పైన బాగా పనిచేస్తుంది. చింత చిగిర్చిన రుతుసూత్రాలు అనేకం ఉన్నాయి. పాత చింతకాయ పచ్చడి అంటారుగా...

నాన్నా నిన్ను చివరిచూపు చూస్తానా



నేను క్షేమం. యుద్ధంలో ఉన్న నీ క్షేమాన్ని కోరటం అత్యాశే అవుతుంది. నిన్ను చూసే, నీతో మనసారా మాట్లాడే అవకాశం నాకెలాగూ లేదు. కనీసం నిన్ను చివరిచూపు చూస్తానో లేదోననే ఆందోళనతో ఈ బహిరంగలేఖ రాస్తున్నాను. మొన్న నంబాల కేశవరావు అంకుల్‌ను అనాథగా దహనం చేసిన తర్వాత కనీసం నీ పార్థివదేహాన్ని చూడగలననే ఆశ కూడా కోల్పోయాను. నీతో ఇలా సంభాషించవలసి రావటమే అతి పెద్ద విషాదం. గత సంవత్సరం జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌లో నీవే మరణించావని వార్త పొక్కింది. అది నిజమో, కాదో తేల్చుకోలేక వారం పాటు బాధాతప్త హృదయంతో ఉండిపోయాం. ఎన్‌కౌంటర్ వార్త విన్నప్పుడల్లా మా ఇద్దరు పిల్లలు 'తాత ఎలా ఉంటాడమ్మా' అని అడుగుతున్నారు. సరిగ్గా నలభై ఏళ్ల కిందట 'నాన్న ఎలా ఉంటాడమ్మా' అని నేను మా అమ్మని అడిగిన రోజులు నా స్మృతిపథంలోకి వచ్చాయి. కాలం చూడు ఎలా గడిచిపోయిందో. నీవు అజ్ఞాతంలోకి వెళ్లి యాభై ఏళ్లు గడిచాయి. మొన్న ఎవరో అంటే విన్నాను నీవు, మల్లోజుల కోటేశ్వరరావు, గణపతి అంకుల్ మొదటితరం నాయకులని. మీ జీవితంలో మూడోవంతు ప్రజలకు అంకితం చేసారు. ఏ మనిషికైనా ఇలాంటి జీవితం అరుదుగా లభిస్తుంది. స్వాతంత్ర్య పోరాటంలో వీరుల గాథలను పుస్తకాలలో చదివాను. ఇప్పుడు స్వయంగా నా తండ్రే అలాంటి చరిత్రలో భాగమైనందుకు గర్వంగా ఉంది. నేను పుట్టేనాటికే నీవు విప్లవాన్ని ప్రేమించావని అమ్మ చెప్పింది. అంతకు మునుపే నీవు అమ్మను ప్రేమించావు. ఆమె నిన్ను, నీవు కోరుకున్న విప్లవాన్ని ప్రేమించి, పొత్తిళ్లలో ఉన్న నన్ను వదిలివేసి నీతో వచ్చింది. తల్లీ తండ్రీ ఉండి కూడా అనాథలా బతికాను.

నిరాదరణ, ఈసడింపులు జీవితాన్ని వెక్కిరించాయి. దుఃఖం కట్టలు తెంచుకొని నిద్రలేని రాత్రులు నాతో సహవాసం చేశాయి. బంధువులకు భారమైనప్పుడల్లా నేను గూడులేని పక్షినే. ఆరేళ్ల వయసులో అనుకుంటాను నేనున్న చోటుకు సంవత్సరం తర్వాత ఒకరోజు అమ్మ వచ్చింది. నేను అమ్మను గుర్తుపట్టలేదు. యథాలాపంగా నా ఆటలో నేను మునిగిపోయాను. ఆమె నా దరి చేరి అక్కున చేర్చుకొని 'నేను మీ అమ్మనని' చెప్పింది. ఈ ప్రపంచంలో ఏ తల్లికి అలాంటి పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాను. ఇక ఆ తర్వాత అమ్మ కూడా నా దగ్గరకు రావటం తగ్గిపోయింది. నేను అక్షరాలు నేర్చుకుంటున్న సమయంలోనే నా బాగోగులు చూసుకుంటున్న వారిని వదిలి మరో చోటుకు పంపించారు. హాయిగా అమ్మ ఒడిలో నిద్రించవలసిన వయసు, చందమామ కథలు వినవలసిన సమయం, గోరుముద్దలు తినవలసిన కాలంలో బతుకు చితికి, కన్నీళ్లు మింగాల్సివచ్చింది. బాలకార్మికురాలి పాత్రలోకి జీవితం తర్జుమా అయింది. ఉదయాన్నే నిద్రలేచి, నా వయసుకు తగని పనులు చేసి, అప్పటికే అలసిపోయి బడికి వెళ్లేదాన్ని. కడుపునిండా తింది, కంటి నిండా నిద్ర నాకు చాలా దూరంగా ఉండిపోయాయి. పారిపోవాలని ఉండేది కానీ గమ్యం తెలియదు. చనిపోవాలని అనిపించేది కానీ మార్గం తెలియదు. అప్పుడప్పుడు ఊళ్లోకి వచ్చే నీ సహచరులు కనుక్కునే యోగక్షేమాలే నాకు లభించే ఊరట. ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లో డాక్టర్ కావాలని ఉండేది కానీ, నాకు సరైన దారి దొరకలేదు సరికదా దారిచూపేవాళ్లూ లేరు. అప్పుడనిపించింది. అందరిలాగా నాకు అమ్మానాన్న ఉంటే ఇష్టమైన చదువు దొరికేది కదా! అని. అంతిమంగా నావి అస్థిరమైన వానాకాలం చదువులయ్యాయి. నా ప్రమేయం లేకుండానే నేను ఉండే స్థలం, చదువు నిర్ణయం జరిగి మారుతుండేవి. అలా హైదరాబాద్ నగరానికి మారిపోయాను. లక్షలాది మంది అనాథలను, వలస కార్మికులను తన ఒడిలో చేర్చుకున్న ఈ నగరం నాకింత చోటిచ్చింది. కాస్త జీవితాన్నిచ్చింది. కొంత జ్ఞానానిచ్చింది. కొత్త స్నేహాలు, రాజకీయాలు, సామాజిక చలనాలు, ఆచరణ, అధ్యయనం నాకింత మనోధైర్యాన్ని ఇచ్చాయి. ప్రపంచం అర్థమయ్యేకొద్దీ సాంత్వన లభించింది. సరిగ్గా ఈ సమయంలోనే నా జీవితాన్ని అల్లకల్లోలం చేసిన పిడుగులాంటి వార్త విన్నాను. చంటి పిల్లగా నన్ను వదిలేసిపోయిన మా అమ్మ ఎన్‌కౌంటర్ అయింది (ఆగస్టు 13, 1998). అది జరిగిన నెల రోజులకు నాకు ఆ విషయం తెలిసింది. అనాథ శవంగా మా అమ్మ మిగిలిపోయింది.

ఆమెను ఎవరో ఖననం చేసారు. పిచ్చిదానిలా హైదరాబాద్ రోడ్లు పట్టి తిరిగాను. రాత్రి, పగలని తేడా లేకుండా సంచరించాను. నిద్రాహారాలు మాని దుఃఖాన్ని ఆశ్రయించాను. ఒంటరిదాన్ని అయిపోయాను. కనిపించని శత్రువుతో మౌనంగా యుద్ధం చేసాను. తండ్రి ఉండీ రాలేదు. తల్లి మరణించింది. ఈ జీవితం ఎందుకని ఎన్నిసార్లు అన్పించిందో! ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీలో సీటురావటం నా జీవితానికి చుక్కానిలా అన్పించింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం కావటం వలన మామూలు మనిషిని కాగలిగాను. కానీ నేను పెళ్లి చేసుకున్న రోజు నీవు నా పక్కన ఉంటే ఎంత బాగుండునో కదా! నీ మనుమరాలు నా కడుపులో పడినప్పుడు ఈ వార్త నీతో చెప్పాలని ఎంత ఆశపడ్డానో. అందరు స్త్రీల వలె తల్లిదండ్రుల చేతుల మీదుగా నాకు సీమంతం జరగాలని ఎన్నిసార్లు అన్పించిందో.

బాలింత వాసన తీరకముందే నా బిడ్డకు నేనే స్నానం చేయించుకోవలసి వచ్చింది. నీ చేతుల్లో ఆడుకోవాలని, నీ భుజాల మీద కూర్చోవాలని, నీ వేలు పట్టి నడవాలని ఎన్నోసార్లు కోరుకున్నాను. కనీసం నా పిల్లలన్నైనా నీవు ఎత్తుకుంటే చూసి మురిసిపోవాలని భావించాను. డియర్ నాన్న, నేను కోరుకున్నవేవీ జరగలేదు, జరుగుతాయనే నమ్మకం లేదు. కానీ నీవు, నీ సహచరులు క్షేమంగా ఉండాలని, నీకు ఏ ప్రమాదం జరగకూడదని బిడ్డగా నా కోరిక. నీవు కోరుకున్న పోరాటం జయాపజయాలతో నిమిత్తం లేకుండా, విరామమెరుగని నీ ప్రయాణంలో 'మా నాన్న హీరోనే'నని నా పిల్లలకు చెప్పే రోజొకటి ఉంటుందని మాత్రం చెప్పగలను. నీవు మల్ల రాజిరెడ్డివో, మీసాల రాజన్నవో, సాయన్నవో, సంగ్రాంవో, మురళివో నాకు తెలియదు. నాకు మాత్రం బాపువే. ప్రేమతో

అహింసా ప్రవక్త ఆకుపచ్చని ఆలోచనలు

మన మహాత్ముడు అహింసా ధర్మ ప్రవక్త మాత్రమే కాదు, హరిత ద్రష్ట కూడా. ఇంచుమించు మూడు దశాబ్దాల క్రితం గాంధీజీ రచనల సంకలనం 'ఇండస్ట్రియలైజ్ అండ్ పెరిష్' చదువుతుండగా అందులోని కొన్ని వ్యాఖ్యలు నన్ను అమితంగా ఆకట్టుకున్నాయి. 'పాశ్చాత్య ప్రపంచం వలే పారిశ్రామికీకరణకు భారత్ పూనుకోవడాన్ని భగవంతుడు అడ్డుకోవాలి. ఒక చిన్న ద్వీప రాజ్య (ఇంగ్లాండ్) ఆర్థిక సామ్రాజ్యవాదం శృంఖలాలలో ప్రపంచం నేడు నలిగిపోతోంది. ముప్పై కోట్ల మందికి పైగా జనాభా ఉన్న ఒక దేశం ఇంగ్లాండ్ తరహా ఆర్థిక దోపిడీకి పూనుకుంటే అది ప్రపంచంపై మిడతల దండు దాడే అవుతుంది' (ఈ వ్యాఖ్యలు తొలుత 20, డిసెంబర్, 1928 'యంగ్ ఇండియా' సంచికలో ప్రచురితమయ్యాయి). పర్యావరణ ఉద్యమాల వెలుగులో ఈ వ్యాఖ్యలను పరిశీలిస్తే అవి మరింతగా అర్థమవుతాయి. సహజవనరుల సాంద్ర, ఇంధన సాంద్ర పారిశ్రామికాభివృద్ధి విపరీత పోకడలకు వ్యతిరేకంగా గాంధీ చేసిన హెచ్చరికే ఆ వ్యాఖ్యల సారాంశం.మనుషుల దురాశా తత్వ విమర్శకుడుగా, వికేంద్రీకృత, గ్రామ%-%కేంద్రిత (తత్కారణంగా తక్కువ విధ్వంసకరమైన) ఆర్థిక వ్యవస్థ ప్రతిపాదకుడుగా, హానికరమైన, వినాశకరమైన ప్రభుత్వ విధానాలపై అహింసాయుత పద్ధతులలో పోరాట పథనిర్దేశకుడుగా గాంధీ తమకు స్ఫూర్తిప్రదాత అని పర్యావరణ ఉద్యమాలు నొక్కి చెప్పుతున్నాయి. మన దేశ ప్రజలలో పర్యావరణ చైతన్యాన్ని రగిలించి, పెంపొందించిన చిప్కో, నర్మదా బచావో ఉద్యమాలను నిర్వహించిన వ్యక్తులు గాంధేయవాదులే. ఆలోచనలోనూ, కార్యాచరణలోనూ తాము గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తున్నామని వారు స్వయంగా చెప్పుకున్నారు. పాశ్చాత్య పర్యావరణ వేత్తలు మహాత్ముడిని తమ మార్గదర్శిగా అంగీకరించారు. 'స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్' అని ఘోషించిన ఆర్థికవేత్త ఇ.ఎఫ్ షూమాకర్ (1911%-%77) జర్మన్ గ్రీన్ పార్టీ సైద్ధాంతికవేత్తలు గాంధీ హరిత వివేచన ప్రభావితులే. కాలానికి ముందే ప్రభవించిన పర్యావరణవేత్తగా గాంధీజీ విశిష్టతను ధ్రువీకరించి, దృఢపరచడమే నా యీ వ్యాస లక్ష్యం. ఇందులో భాగంగా, మన ప్రస్తుత ఆందోళనలను ఎంతో ముందుగానే ఊహించిన ఆయన ఆలోచనలలోని కొన్ని ఇతర అంశాలను ప్రస్తావించదలుచుకున్నాను. మరీ ముఖ్యంగా వృక్షజాలం ప్రాముఖ్యత, ధరిత్రికి ఆకుపచ్చ ఆచ్ఛాదనం అవశ్యకత గురించి ఆయన చేసిన (ఎవరికీ పెద్దగా తెలియని) కొన్ని వ్యాఖ్యలను విపులంగా ప్రస్తావిస్తాను. 1925 డిసెంబర్‌లో గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి గాంధీ వెళ్లారు. అదొక ఎడారి సీమ. ఆయన ఆతిథేయి జయకృష్ణ ఇంద్రాజీ ('గుజరాత్ రత్నం'గా ఇంద్రాజీని గాంధీ అభివర్ణించారు). 1849లో జన్మించిన జయకృష్ణ స్వీయ శిక్షణతో రూపొందిన వృక్ష శాస్త్రవేత్త. పోర్‌బందర్ సంస్థాన ఉద్యోగి (ఇదే సంస్థానాధిపతులకు గాంధీ పూర్వీకులు కూడా తమ సేవలందించారు). ధరిత్రికి అద్భుత శోభను సమకూర్చే వృక్ష సంపదపై భారతీయులలో ఆసక్తి కొరవడడం గాంధీజీ మిత్రునికి ఆశ్చర్యం గొలిపింది. ఆయన ఇలా వ్యాఖ్యానించారు: 'ఈ దేశంలోని అపార, వైవిధ్య పూరితమైన వృక్ష జగత్తు గురించి యూరోపియన్లు విపులంగా రాశారు. మరి నా దేశస్తులకేమో తమ గృహావరణంలోని మొక్కల గురించి గానీ తమ కాళ్లకింద నలిగిపోతున్న గడ్డి మొక్కల గురించి తెలిసింది దాదాపుగా పూజ్యం'.జయకృష్ణ ఆతిథ్యంలో గడిపిన అనంతరం గాంధీ ఇలా రాశారు: 'బర్దా కొండ ప్రాంతాల్లోని ప్రతీ చెట్టు గురించీ, ప్రతీ ఆకు గురించి జయకృష్ణకు బాగా తెలుసు. మొక్కల పెంపకంలో ఆయనకు సంపూర్ణ విశ్వాసం ఉన్నది. ఆ కార్యక్రమానికి ఆయన అధిక ప్రాధాన్యమిస్తున్నారు. మొక్కలను నాటి పెంచడం ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన విశ్వసిస్తున్నారు ఈ విషయంలో ఆయన ఉత్సాహం, నమ్మకం అపూర్వమైనవి. ఆయన సహచర్యంలో అవి నాకూ సంక్రమించాయి'.

జయకృష్ణ ఒక అందమైన ప్రదేశంలో గాంధీ చేత ఒక మొక్కను నాటించారు. 'ఇదే కచ్‌లో నేను నిర్వహించిన ఆనందదాయకమైన, ప్రయోజనకరమైన పని' అని మహాత్ముడు రాశారు. జయకృష్ణ చేస్తున్న కృషి గాంధీకి దక్షిణాఫ్రికా పట్టణం ఒక దానిలో తాను స్వయంగా చూసిన మార్పులను జ్ఞప్తికి తెచ్చింది. మహాత్ముడు ఇలా రాశారు: 'జోహాన్నెస్‌బర్గ్ కూడా ఇటువంటి ప్రాంతమే. అక్కడ ఒకప్పుడు గడ్డి మినహా ఏమీ పెరిగేది కాదు. అక్కడ ఒక భవనం కూడా ఉండేది కాదు. నలభై ఏళ్ల వ్యవధిలో అదొక స్వర్ణనగరంగా అభివృద్ధి చెందింది. అంతకు ముందు ఒక బకెట్ నీటి కోసం పన్నెండు అణాలు చెల్లించేవారు. కొన్ని సందర్భాలలో సోడా %-%నీటినీ కొనుక్కునేవారు. సోడా నీటితోనే తమ ముఖాలు, చేతులు కడుక్కునే సందర్భాలు కూడా ఉండేవి. ఇప్పుడు అక్కడ నీరు ఉన్నది, చెట్లు ఉన్నాయి. బంగారు గనుల యజమానులు మొదటి నుంచీ ఆ ప్రాంతాన్ని హరిత ప్రదేశంగా అభివృద్ధిపరిచేందుకు ప్రాధాన్యమిచ్చారు. దూర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి నాటి, పెంచిన మొక్కలతో అక్కడ వర్షపాతం కూడా పెరిగింది. అడవులను నరికివేసిన చోట వర్షపాతం తగ్గడమూ, అడవులను అభివృద్ధిపరిచిన చోట వర్షపాతం పెరగడమూ సహజ ఉదంతాలు కదా'. కొన్ని సంవత్సరాల అనంతరం సబర్మతీ ఆశ్రమంలో ఒక రోజు రాత్రి గాంధీ కోరికపై తుమ్మ చెట్టు కొమ్మలను తీసుకువచ్చారు. 'వాటి చిన్ని ఆకులు అన్నీ నిద్రపోతున్నాయి' అని మహాత్ముని శిష్యురాలు మీరా బెన్ వ్యాఖ్యానించారు. దానిపై గాంధీ ఇలా ప్రతిస్పందించారు: 'చెట్లు కూడా మనలాంటి ప్రాణులే. మన మాదిరిగానే అవీ ఊపిరి పీలుస్తాయి, ఆహారం తింటాయి, నీళ్లు తాగుతాయి. మన మాదిరిగానే వాటికి కూడా నిద్ర పోవలసిన అవసరం ఉన్నది. రాత్రిపూట విశ్రాంతి తీసుకుంటున్న చెట్టు కొమ్మలు నరికి వేసి వాటి ఆకులు తెంచుకోవడం చాలా క్రూరమైన పని'. అలా రాత్రిపూట విశ్రమిస్తున్న చెట్టు కొమ్మలను తీసుకురావడం గాంధీకి చాలా బాధ కలిగించిందని మీరా బెన్ రాశారు. ఇంకా ఈ విషయమై ఇంగ్లీష్, గుజరాతీ భాషలలో ఏక కాలంలో ప్రచురితమైన ఒక వ్యాసంలో గాంధీ ఇలా రాశారు: 'కసాయివాడు కూడా కొంత మేరకు మానవీయ దృష్టితో వ్యవహరిస్తాడు. గొర్రె మాంసం తినడానికి ఇష్టపడే వ్యక్తి రాత్రిపూట నిద్రపోతున్న గొర్రెల మందను సంహరించడు. జంతువులు గానీ, మొక్కలు గానీ సృష్టిలోని ప్రాణులు అన్నిటి పట్ల మనం సమదృష్టితో వ్యవహరించాలి. కేవలం తన ఆనందానికే ప్రాధాన్యమిచ్చి, ఇతర ప్రాణుల శ్రేయస్సును పట్టించుకోనివాడు మనిషి కాడు. ఆలోచనారహితుడు'.సహజ వనరుల వినియోగంలో సంయమనం అవసరమని స్పష్టం చేసిన తరువాత భారతీయ సంస్కృతిలో చెట్టూ చేమకు గల సమున్నత స్థానాన్ని గాంధీ ప్రశంసించారు. ఆయన ఇలా రాశారు: 'వృక్షాలు, ఇతర చైతన్యశీల జీవులను పరిపూర్ణంగా గౌరవించే తత్వాన్ని భారతీయులు అలవరచుకున్నారు. అడవిలోని ప్రతీ చెట్టు వద్దకు వెళ్లి దమయంతి తన బాధను చెప్పుకున్న తీరును కవి వర్ణించాడు. శకుంతలకు పూల మొక్కలు, ఫల వృక్షాలే కాదు పక్షులు, జంతువులు కూడా ఆత్మీయ నేస్తాలే. అత్తవారింటికి వెళ్లే సందర్భంలో వాటినుంచి దూరమవుతున్నందుకు ఆమె ఎంతగా పరితపించిందో కాళిదాస మహాకవి హృద్యంగా అభివర్ణించాడు'. ఈ సందర్భంగా, చెట్ల ప్రాధాన్యాన్ని వివరిస్తూ నవీన పర్యావరణవేత్త ఒకరు అన్న మాటలను పేర్కొనడం సముచితంగా ఉంటుంది. 'వాతావరణంలోని బొగ్గు పులుసు వాయువును వేరుచేసే సామర్థ్యం వృక్షాలకు స్వతస్సిద్ధమైనది. అలా వేరుచేసిన ఆ వాయువును అవి తమ దారువుల్లో దాచిపెడతాయి. వాతావరణ విపత్తు నెదుర్కొనే సులభ, సుసాధ్య మార్గం వృక్షాలే' అని ఆ పర్యావరణవేత్త అనడం గమనార్హం. మానవాళి విచక్షణారహిత కార్యకలాపాల వల్లే భూమి అంతకంతకూ వేడెక్కిపోతోందని, వాతావరణంలో విపత్కర మార్పులు చోటుచేసుకుంటున్నాయని శాస్త్రవేత్తలు కనుగొనడానికి దశాబ్దాలకు పూర్వమే పర్యావరణ పరిరక్షణ విషయమై మహాత్మాగాంధీ మన సమాజాన్ని జాగృతం చేశారు. మొక్కలు విరివిగా నాటి, మన భూమికి పచ్చని ఆచ్ఛాదనం కల్పించాలని ఆయన నొక్కి చెప్పారు. 'మనం నాటిన మొక్కలు మహా మానులై మనకు నీడ, ఆశ్రయాన్ని ఇస్తాయి. భూమిని సారవంతంగా ఉంచేందుకు, జలవనరుల సంరక్షణకు తోడ్పడతాయి. అంతకంటే ముఖ్యంగా మానవేతర ప్రాణుల శ్రేయస్సు పట్ల మన శ్రద్ధాసక్తులకు అవి తార్కాణాలుగా ఉంటాయని' మహాత్ముడు రాశారు. పర్యావరణ సంక్షోభంతో సతమతమవుతున్న మనకు, గాంధీ ఆనాడే విన్పించిన హరిత వాణి ఆశ్చర్యం గొల్పడమేకాదు, ధరిత్రీరక్షణకై కార్యాచరణకు మనలను పురిగొల్పుతుంది.రాజకీయ వివాదాలను పరిష్కరించడంలో అహింసా పథాన్ని అనుసరించిన ఉదాత్తుడుగా, మత సామరస్యానికి మనసా, వాచా, అంటరానితనం నిర్మూలనకు పోరాడిన ధార్మికుడుగా విఖ్యాతుడైన గాంధీజీ వారసత్వం నేడు మానవాళిని కలవరపరుస్తోన్న వాతావరణ విపత్తులను అరికట్టడంలో కూడా అనేక విధాలుగా తోడ్పడగలదనడంలో సందేహం లేదు.

భారతీయులకు థాయ్‌లాండ్ గుడ్‌న్యూస్..! పర్యాటకులకు మరికొద్దిరోజులు వీసా ఫ్రీ ఎంట్రీ..!

భారతీయ పర్యాటకులకు థాయ్‌లాండ్ శుభవార్త చెప్పింది. ఆ దేశంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయాన్ని తీసుకున్నది. ప్రభుత్వం వీసా ఫ్రీ ఎంట్రీ గడువును పొడిగించింది. భారతీయులకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ పాలసీని నిరవధికంగా పొడిగించింది. గతంలో నవంబర్ 11 వరకు వీసా ఫ్రీ ఎంట్రీ గడువు ఇచ్చింది. ప్రస్తుతం మరో రెండునెలలు పొడిగించింది. దాంతో మరో రెండునెలల పాటు థాయ్‌లాండ్‌లోనే వీసా లేకుండా ఉండొచ్చు. టూరిజం అథారిటీ ఆఫ్ థాయ్‌లాండ్ జారీ చేసిన అడ్వైజరీ ప్రకారం.. భారతీయ పౌరులు వీసా లేకుండా 60 రోజుల పాటు థాయ్‌లాండ్‌లో ఉండవచ్చని పేర్కొంది. భారతీయ పౌరులు ఇంతకంటే ఎక్కువ సమయం ఉండాలనుకుంటే ఇమ్మిగ్రేషన్ కార్యాలయానికి వెళ్లి మరో 30 రోజుల గడువును పొడిగించు కోవచ్చని పేర్కొంది. ఇక థాయ్‌లాండ్‌లో ప్రముఖ బీచ్‌లు ఉన్నాయి. ఫై ఫై ఐలాండ్, ఫుకెట్, క్రాబీ, కోరల్ ఐలాండ్, పట్టాయా బీచ్‌లకు ప్రసిద్ధి. ఈ బీచ్‌లలో ఎంజాయ్ చేయొచ్చు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది మంది పర్యాటకులు ఈ బీచ్‌లకు వస్తుంటారు. అదే సమయంలో సన్‌సెట్ సైతం అద్భుతంగా ఉంటుంది. థాయ్‌లాండ్ బీచ్‌లతో పాటు చారిత్రక ఆలయాలు సైతం ఉన్నాయి. వాస్తు నిర్మాణాలకు ప్రసిద్ధి చెందిన అనేక దేవాలయాలు ఉన్నాయి. ఇందులో పట్టాయాలో ఉన్న 'సెంచరీ ఆఫ్ ట్రూత్', 'అయుతయ', 'వైట్ టెంపుల్', 'ది గ్రాండ్ ప్లేస్' ఉన్నాయి.

ఈ పండ్లు మీకు ఎక్కడైనా కనిపించాయా..? విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.. ఎందుకంటే..?

సాధారణంగా చాలా మంది తమకు తెలిసిన పండ్లనే తరచూ తింటుంటారు. వాటిల్లో సీజనల్ పండ్లు కూడా ఉంటాయి. అయితే తెలియని పండ్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నా వాటి గురించి అంతగా పట్టించుకోరు. కానీ అవే అనేక లాభాలను అందిస్తాయి. అలాంటి పండ్లను తినకపోతే అనేక ఆరోగ్య ప్రయోజనాలను కోల్పోతారు. అలాంటి పండ్లలో మల్బెర్రీ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు చాలా చోట్ల లభిస్తున్నాయి. సూపర్ మార్కెట్లతోపాటు బయట పండ్ల దుకాణాల్లోనూ చిన్న చిన్న బాక్సుల్లో ఈ పండ్లను ఉంచి విక్రయిస్తున్నారు. ఇవి అంత తియ్యగా ఉండవు. కానీ రుచిగానే ఉంటాయి. ఈ పండ్లు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. వీటిని పోషకాలకు నిలయంగా చెబుతుంటారు. ఈ పండ్లను తింటే పలు వ్యాధులను నయం చేసుకోవడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

నొప్పులు, వాపులకు..

మల్బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథోసయనిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే రెస్వెరెట్రాల్, ఆంథో సయనిన్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే కీళ్లు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మల్బెర్రీ పండ్లలో డీఎన్‌జే అనే ఓ సమ్మేళనం ఉంటుంది. దీని వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్ గా మారి రక్తంలో నెమ్మదిగా కలుస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి.

గుండె ఆరోగ్యానికి..

మల్బెర్రీ పండ్లలో ఉండే అనేక పోషకాలు హృదయ సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పండ్లను తింటుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. మల్బెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా ఉంచుతుంది. చర్మం సురక్షితంగా ఉండేలా చూస్తుంది. మల్బెర్రీ పండ్లలో ఉండే ఐరన్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయ పడుతుంది. దీని వల్ల రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

జీర్ణ వ్యవస్థకు..

మల్బెర్రీ పండ్లలో విటమిన్లు కె, ఇ సైతం అధికంగా ఉంటాయి. విటమిన్ కె వల్ల గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకడుతుంది. దీంతో రక్త స్రావం జరగకుండా ఆపవచ్చు. విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మల్బెర్రీ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మల్బెర్రీ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే క్యాన్సర్ కణాలు వృద్ధి చెందవు. దీనిపై సైంటిస్టులు అధ్యయనాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇలా మల్బెర్రీ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు, కనుక ఇకపై మీకు ఈ పండ్లు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చుకుని తినం

రంగుల రాజ్యానికి రారాజు కాపు రాజయ్య



శ్రావణమాసపు తొలివారపు వాన జల్లులతో తడిసిన మట్టివాసనతో 'ఎకోస్ ఆఫ్ ఫోక్ సోల్' పేరుతో కాపు రాజయ్య పెయింటింగ్ ప్రదర్శనలో ఆడబిడ్డలు అడవి నెమైళ్లె కనిపిస్తున్నారు. ఈ చిత్ర ప్రదర్శన మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కొలువుదీరింది. తెలంగాణ భాషా సాంస్కృతిక డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ఐఏఎస్ జయేష్ రంజన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రదర్శనలో రాజయ్య బతుకమ్మ, బోనాల పెయింటింగులు చూసి భావోద్వేగానికి గురైన మిట్టపల్లి సురేందర్.. 'ఎంతటి అందాల మహరాణివే నీ చుట్టూ పూలన్ని చెలికత్తలే' అంటూ తన పాటను రాజయ్యకు అంకితమిస్తూ, 'ముందుగా వచ్చిన పువ్వుల దీపావళి ఈ రాజయ్య పెయింటింగులు' అంటూ ముగించాడు.

రాష్ట్రానికి రాజముద్ర వలె తెలంగాణ సంస్కృతికి రాజయ్య ముద్ర ఈ పెయింటింగ్‌లు అనడంలో అతిశయోక్తిలేదు. ఆ మధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్ వచ్చింది. బ్లౌజ్, చీరెల బార్డర్‌కు కాపు రాజయ్య బొమ్మలు.. ఆశ్చర్యపడ్డా! రాజయ్య గీసిన రంగురంగుల డిజైన్లతో రవికెలు, చీరెల డిజైన్లతో పల్లె మహిళల బొమ్మలు ఆధునిక స్త్రీల దుస్తులపై వాలి ఆశ్చర్యగొలిపాయి. అప్పటి-ఇప్పటి మహిళల మధ్య కాపు రాజయ్య ఒక వారధిగా ఉన్నట్లు తోచింది. వారి స్వస్థలం సిద్దిపేట. తెలుగురాష్ట్రాల్లో ఎములాడ రాజన్నను చిత్రించిన సిద్దిపేట రాజన్నను దైవ సమానంగా కొలిచే శిష్యులున్నారు. సిద్దిపేటలోని గ్రామీణ వృత్తికారులైన కంసాలి, వడ్రంగి, కుమ్మరి, చేనేత పనివారల్లోని హస్తకళా రూపాలను, జానపద వారసత్వంలోని గాఢతను అధ్యయనం చేసి బొమ్మలు గీసే రాజయ్యను.. ఎంతోమంది పట్టణానికి వచ్చి డబ్బు సంపాదించమని చెప్పినా రానని తిరస్కరించి సొంత ఊరిలోనే ఉండిపోయిన మహా మనిషి ఆయన.

'రిస్మీలైఫ్'కి జాతీయ పురస్కారం

నాలుగేళ్ల క్రితం ప్రముఖ డైరెక్టర్ శ్యాంబెనగల్‌ని ఇంటర్వ్యూ చేసినప్పుడు తెలంగాణ పల్లెల గురించి చెబుతూ.. సిద్దిపేటను ప్రత్యేకంగా ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలో సిద్దిపేట ప్రాంతంలోని అందమైన లాండ్‌స్కేప్ ఒక్క మైసూర్‌లో తప్ప ఎక్కడా లేదన్నాడు. రాజయ్య సిద్దిపేటను విడిచిరాకపోవడం ప్రకృతితో మమేకమైన ఒక దివ్యమైన అనుబంధం ఏదో ఉండి ఉంటుంది. సిద్దిపేటలోని మార్వాడీ ఇళ్ల గోడలపై ఉండే 'నకాషీ' చిత్రాల ప్రేరణతో రాజయ్య తన చుట్టూ నివసిస్తున్న జానపదుల అమాయకత్వానికి, ఆచార వ్యవహారాలకు ముగ్ధులై వాటినే తన చిత్రాలకు వస్తువులుగా చేసుకున్నారు.



ఫోక్‌స్టైల్ విధానాన్ని ఆకళింపు చేసుకొని 'టెంపోరా' పద్ధతిలో 15 ఏండ్లపాటు వందలాది సీరిస్‌లు గీశారు. గీత కార్మికులు తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే 'రిస్మీలైఫ్' చిత్రానికిగాను రాజయ్యకు జాతీయ అవార్డు లభించింది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే చిత్రకళా సామ్రాజ్యానికి రారాజు అయిన రాజయ్య ఆధ్యాత్మిక చిత్రాలను సైతం గీశారు. 'నల్లమల కొండలు' అనే చిత్రంలో శేషుని నల్లమల కొండలాగ, తలపై తిరుమల క్షేత్రాన్ని, నడుముపై ఆహోబిల క్షేత్రాన్ని, తోకపై శ్రీశైలాన్ని చిత్రించారు. ఆ చిత్రాన్ని చూస్తే పరమ నాస్తికులు సైతం అప్రయత్నంగా 'నమో వేంకటేశాయ' అనక మానరు.

అచ్చమైన తెలుగు జానపద సృష్టి

రాజయ్య చిత్రకళా ధర్మం ఆధునికం, అబ్‌స్ట్రాక్ట్, సంప్రదాయం, జానపదం అనే నాలుగు పాదాలపై నడిచింది. మొదట 'వాష్' పద్ధతిలో ఆ తరువాత 'నకాషీ' స్టైల్‌లో అనంతరం 'టెంపరీ' తరహాలో చిత్రాలు గీసిన రాజయ్య బొమ్మలు ఒక పిక్టోరియల్ లాంగ్వేజ్. వీటికి సొంత పదకోశం, వాక్య నిర్మాణం ఉంది. కళాకారుడు కర్తాభావన లేకుండా తానే కళగా మారితే తప్ప బొమ్మల్లో ఇంత గాఢత, గంభీరాన్ని సాధించడం అసంభవం. వేములవాడ, కొమురవెల్లి, కోణార్క్, తిరుమల గుడులు, బుద్ధుని మహాభినిష్క్రమణ, తాంత్రిక, మార్మిక గీతల్లో గీసిన బొమ్మలు చూసి తరించాల్సిందే. అరుదైన కళామూర్తుల వరుసలోని వారు, అచ్చమైన తెలుగు జానపద సృష్టి కాపు రాజయ్య. బతుకమ్మ, బోనాలు, మొహర్రం, ఎల్లమ్మ జోగి లాంటి అచ్చమైన తెలంగాణ పండుగలే కాదు వీధి నాటకం, బుర్రకథ, శారదగాండ్లు లాంటి మరెన్నో తెలుగు కళా వారసత్వ సంపదలను భారతీయ కళా సీమకు మొదటగా పరిచయం చేశారు. అంతేకాదు సబ్బండ వర్ణాల కులవృత్తుల్లో జీవిత సౌందర్యాలను, ఆటుపోట్లను భారతీయ కళా చరిత్రలో దృశ్యబద్ధం చేసిందీ రాజయ్యే.

ఆ మాధుర్యాన్ని ఆస్వాదించండి

వీరు చేసిన కళా జీవన కృషికి తెలుగుజాతి చేతులెత్తి నమస్కరించాల్సిందే. సిద్దిపేట కళాభవన్ నుంచి సిటీ నడిబొడ్డుకు వచ్చిన ఈ ప్రదర్శనలో ఒక్కో పెయింటింగ్ ఒక్కో పువ్వువలే ఉండి మొత్తంగా ఈ ఎగ్జిబిషన్ కావురి హిల్స్ మీద నిండుగా పేర్చిన బతుకమ్మలా ఉంది. ఈ రోజే ఆఖరు. అద్భుతమైన, అరుదైన చిత్రాలను చూసి తరించే భాగ్యం కోల్పోకుండా వెళ్లి చూసిరండి. రంగుల్లో రంగరించిన జానపదుల జీవన మాధుర్యాన్ని ఒకసారి ఆస్వాదించి రండి..!

పంటకు పెట్టుబడేది

జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు..

రావాల్సినది రూ.624 కోట్లు

ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి

రూ.26.94 కోట్లు మాత్రమే..

గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..

పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది. ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది. ఒక గుంట జాగా నుంచి ప్రారంభం చేసి ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికి జమ చేసినట్లు తెలుస్తున్నది.

గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు..

కేసీఆర్ ప్రభుత్వం గత యాసంగి సీజన్‌లో తొలి రోజే రూ.43కోట్లు రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ చేయగా.. ఈ సారి

పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే పడ్డాయి. అప్పుడు మొత్తం 1.41 లక్షల మందికి 86,531 ఎకరాలకు సంబంధించి రైతు బంధు ఇచ్చింది. ఇప్పుడు ఈ పది రోజుల్లో 1.14 లక్షల మందికి 52,500 ఎకరాలకు మాత్రమే పడ్డాయి. దాంతో గత యాసంగిలో బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రైతు బంధు కంటే ఈ సారి చాలా ఆలస్యంగా రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో తమకు ఎప్పుడు వస్తాయోనని పెద్ద రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు జమ యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు డబ్బును ప్రభుత్వం ఈ నెల 10నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. జిల్లాలో 5,42,106 మంది రైతులకు పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,14,542 మంది ఖాతాల్లో రూ.26,94,65,516 జమ అయ్యాయి. మిగిలిన రైతులకు కూడా వేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గతంలో వేసిన విధంగానే ఈ సారి కూడా ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున జమ అవుతున్నాయి.

శ్రవణ్‌కుమార్, నల్లగొండ డీఏఓ

రైతు బంధు కోసం ఎదురుచూస్తున్న

నేను ఐదెకరాల్లో పొలం పెట్టా. విత్తనాల కోసం కావాల్సిన డబ్బులు బయట తీసుకొచ్చినప్పటికీ ఇంకా నాటు వేసిన కూలోల్లకు ఇవ్వలేదు. దాంతోపాటు ఎరువులకు కూడా డబ్బులు కావాలి. రైతు బంధు వస్తదంటే దాని కోసమే ఎదురు చూస్తున్న. ఎప్పుడు సెల్లుకు మెసేజీ వస్తదేమోనని చూస్తున్న. డబ్బులు పడగానే ఎరువులు తీసుకొని రావాలి.

తెలుగును తెలుగులో రాయలేమా?

మాతృ భాష.. అమ్మ భాష.. మదర్ టంగ్.. ఎలా చెప్పినా, ఏ భాషలో చెప్పినా సొంత భాష ప్రాధాన్యం ఉండి తీరుతుంది. తెలంగాణ తల్లి/ తెలుగు తల్లి అనగానే భావోద్విగ్నంగా ముడిపడతాం. పడాలి కూడా. భాసించేది భాష. అంటే వెలిగేది, వెలుగును పంచేది. అంటే నిజమైనవెలుగు గురించి చెప్పాలన్నా కాంతిమంతంగా వెలిగే భాష లేకపోతే సాధ్యం కాదన్నమాట.

అందుకే మండే సూర్యుడి వెలుగును
సంకేతిస్తూ భాస్కరుడు అంటున్నాం.
మాట కూడా అంతటి సూర్యుడికి

తక్కువేమీ కాదని భాష అంటున్నాం.మాట్లాడే భాష, రాసే భాష, మాండలిక భాష, ప్రామాణిక భాష, భాషా భేదాలు, భాషా భాగాలు, భాషా శాస్త్రం, భాషోత్పత్తి శాస్త్రం, మెదడు-భాష, భాష- ఆలోచనలు, భాష- సృజనాత్మకత, భాష- అభివృద్ధి%ొ% ఇవన్నీ చాలా లోతైన అంశాలు. ఏ కొద్ది మందికో తప్ప ఎవరికీ పట్టవు. భారతదేశంలో మాతృభాష పరిరక్షణలో తమిళుల స్ఫూర్తి, పట్టుదల ఇంకెవరికీ అబ్బలేదు. అది వారి రక్తంలో అణువణువునా ఉన్నది. మన రక్త పరీక్షలో లేదని తేలింది. ఇంకొన్నేళ్లకు తెలుగుభాష అంతరించిపోతుందని కొందరు అనవసరంగా భయపెడతారు. ఇంత ప్రామాణికమైన లిపి, వాడుక ఉన్న తెలుగు భాష అంతరించిపోదు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త భద్రిరాజు కృష్ణమూర్తి లాంటివారు 50 ఏండ్ల కిందటే అంచనా వేసినట్టు కనీసం చివర క్రియాపదం ఒంటికాలి మీద అయినా తెలుగు బతికి ఉంటుంది. 'ట్రైన్ లేట్‌గా వచ్చింది. బ్యాంక్ బ్యాలెన్స్ అయిపోయింది. డోర్ ఓపెన్ కాలేదు. కార్ స్పీడ్‌గా వెళ్లింది' ఇలా మనం రోజువారీ వ్యవహారంలో అద్భుతమైన తెలుగు మాట్లాడుతున్నామనుకుంటున్న తెలుగులో ముప్పాతిక భాగం తెలుగు కాదు. 'ట్రైన్ ఈజ్ లేట్. దేర్ ఈజ్ నో బ్యాలెన్స్. డోర్ ఈజ్ నాట్ ఓపెనింగ అని మాట్లాడితే బాధపడాలి కానీ-చివర క్రియా పదంలో అయినా తెలుగుభాష వాడుతున్నందుకు అసలు మనల్ని మనమే అభినందించుకోవాలి. ముప్పాతిక భాగం భాష చచ్చి, పాతిక భాగమే బతుకుతున్నదని బాధపడటం దండుగ. ఆ మాత్రం అయినా బతికిస్తున్నాం కదా అనుకుంటే పండుగ. తెలుగు భాషలో ఒత్తులు నేటితరానికి పెద్ద సమస్య. భాషా పండితులు, మేధావులు, శ్రేయోభిలాషులందరూ ఆలోచించి అసలు ఒత్తులే లేని తెలుగు భాషను ఆవిష్కరించడానికి ప్రయత్నించాలి. ఒత్తులు పలకలేని యాంకర్లను సానుభూతితో అర్థం చేసుకోవాలే గానీ, వారిని సంస్కరించడానికి ప్రయత్నించకూడదు. ఒత్తులు రాయలేనివారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పూర్తిగా ఇంగ్లిషులో రాయడంతో పోలిస్తే ఒత్తుల్లేకుండా అయినా తెలుగులో రాస్తున్నవారు దేవుళ్లతో సమానం. ఒత్తలేని జాతిని పొత్తిళ్లలో పెట్టుకొని కాపాడుకోవాలి.

'భావం ప్రధానం కానీ, భాష ప్రధానం కాదు' అన్న ఆధునికుల సిద్ధాంతాన్ని భాషా శాస్త్రవేత్తలు నిండు మనసుతో, నిర్మాణాత్మక దృష్టితో, వాస్తవ స్థితిగతుల నేపథ్యంలో అంగీకరించాలి. తెలుగు భాష అంతరించకపోవచ్చు కానీ, తెలుగు లిపి మాత్రం కచ్చితంగా అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. దానికి మనమే కారణం. కానీ, మనం ఒప్పుకోం. సినిమా పాటలు విడుదల చేసినా.. భాష తెలుగే అయినా ఇంగ్లీషు లిపిలోనే ఉంటాయి. నెమ్మదిగా తెలుగు భాషను ఇంగ్లీషు లిపిలో రాయడం ఆచారం, పద్ధతి, ఫ్యాషన్‌గా అలవాటు చేశారు. మొన్నటిదాకా ఈ 'లిపి హత్యా' నేరాలు సినిమావారే చేసేవారు. ఇప్పుడు వారికి వాణిజ్య ప్రకటన లూ తోడయ్యాయి. 'మా తాజా కూరలే కొనండి' అన్న పిలుపును.. %మీ్ఖ్ఖయి ఎబతీ్ఖశ్రీవ ఎశీఖుఅఎఅ% అని ఇం గ్లిష్ లిపిలోనే అఘోరించాలి. పొరపాటున తెలుగు లిపి లో రాస్తే%ొ% పాత రాతియుగపు గుహల్లో చెకుముకి రాళ్ల ను రాజేసి వంట చేసుకునే ఆదిమ మానవులు అనుకుంటారన్న పరమ నాగరిక ఆలోచన అయినా ఉండి ఉండాలి! లేదా వెంటనే పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని జైల్లో పెడుతారన్న భయమైనా ఉండి ఉండాలి. మాయాబజార్లో పింగళి మాట 'పెళ్లి చేయమంటే కష్టం కానీబీ చెడగొట్టమంటే చిటికెలో పని' అన్నట్టు భాషను ఉద్ధరించాలంటే కష్టం కానీ, నాశనం చేయాలంటే చిటికెలో పని. రండి బాబు రండి! రండి తల్లీ రండి! తలా ఓ చెయ్ వేసి తెలుగు లిపిని నామరూపాల్లేకుండా చేద్దాం. తిలా పాపం తలా కడివెడు పంచుకుందాం. వారం, పది రోజుల వ్యవధిలో కొన్ని కోట్లమందిని ప్రభావితం చేయగల సినిమా అతి పెద్ద మాధ్యమం. మాస్ మీడియా. అలాంటి సినిమాల్లో ఏటికి ఎదురీదుతూ పట్టుమని నలుగురైనా తెలుగు భాషను, వ్యక్తీకరణను, సంస్కృతిని, మొత్తంగా తెలుగుతనాన్ని పట్టుకొని వేలాడుతున్నందుకు వారికి ప్రత్యేకంగా నమస్కరించాలి. ఏనాడో భాషా



శాస్త్రవేత్తలు లెక్కకట్టినట్టుగా%ొ% తెలుగు సినిమాల్లో ముప్పాతిక శాతం ఇంగ్లిషును విధిగా వాడాలి. అర్థం లేని ఆరు పాటల్లో అర్థమున్న రెండుపాటలైనా పూర్తిగా ఇంగ్లిషు భాషలోనే పెట్టాలి. దీనికి హాలీవుడ్‌కు వెళ్లాల్సిన పనే లేదు. మన వాళ్లవరైనా, అందమైన తెలుగు రాయమంటే వణికిపోతారు కానీ, ఇంగ్లిషులో రాయమన్నా, పాడమన్నా అది మనకు వెన్నతో పెట్టిన మిథ్య. ఎలాగూ డిజిటల్ మీడియా అవసరాలు బాగా పెరిగాయి కాబట్టి పాటలకే కాకుండా మాటలకూ ఇంగ్లిష్ లిపిలో అక్షరాలు సినిమా మొత్తం వేయాలి. అసలు తెలుగు సినిమా మొత్తానికి ఇంగ్లిషు లిపిలో అక్షరాల్లేకపోతే సెన్సార్ వారు అనుమతించకూడదు. తెలుగు భాషను ఇంగ్లీషు లిపిలోకి దించుతున్న పుణ్య పురుషులకు ఉత్తమ %తీ్ఖఅంశ్రీ్ఖవతీ్ఖఅశీఅ%/ లిప్యంతరీకరణ అవార్డులను ఇబ్బడి ముబ్బడిగా ఇవ్వాలి!

దంతాలు పచ్చగా ఎందుకు మారుతాయి..? కారణాలు తెలిస్తే అవాక్కే..

తరచుగా బ్రష్ చేస్తున్నప్పటికీ మీ దంతాలు పసుపు రంగులో కనిపిస్తే..దానికి రెండు కారణాలు ఉండవచ్చు. పసుపు దంతాలు నోటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా తగ్గిస్తాయి. అటువంటి పరిస్థితిలో దంతాలు పసుపు రంగులోకి మారడానికి కారణం ఏమిటో..? నిపుణుల ఏమంటున్నారో..? ఈ స్టోరీలో తెలుసుకుందాం.. మంచి చిరునవ్వు మన ఆత్మవిశ్వాస స్థాయిని పెంచడానికి పనిచేస్తుంది. కానీ దంతాలు పసుపు రంగులో ఉన్నప్పుడు ఇబ్బంది పడతాం. ఈ రోజుల్లో దంతాలు పసుపు రంగులోకి మారడం ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది ఆత్మవిశ్వాసాన్ని తగ్గించడమే కాకుండా నోటి ఆరోగ్యానికి కూడా హానికరం. ఎక్కువ టీ, కాఫీ, సరిగ్గా బ్రష్ చేయకపోవడం వల్ల దంతాలపై పసుపు పొర ఏర్పడుతుంది. దంతాలు ఈ కారణాల వల్ల మాత్రమే పసుపు రంగులోకి మారవు. దాని వెనుక ఇంకా 2 కారణాలు ఉన్నాయి.మీ దంతాలు కూడా పసుపు రంగులో ఉంటే కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలి.

దంతాలు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయి..?

దంతాల పసుపు రంగులోకి మారడం రెండు కారణాల వల్ల జరుగుతుంది. ఒకటి బాహ్య మరకలు, అంతర్గత మరకలు. నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల బాహ్య మరకలు వస్తాయి. మరికొన్ని ఆహారపు అలవాట్ల వల్ల కూడా సంభవించవచ్చు. పసుపు ఎక్కువగా తినడం, టీ లేదా కాఫీ ఎక్కువగా తాగడం లేదా ఏదైనా ఐరన్ మందు తీసుకోవడం వంటివి. మీరు పొగాకు లేదా పొగ తింటే, దాని వల్ల కూడా దంతాలు పసుపు రంగులోకి మారడం ప్రారంభిస్తాయి. అదే సమయంలో దంతాలను పసుపు రంగులోకి మార్చే కొన్ని మందులు ఉన్నాయి. దీనికి మరొక కారణం దంతాల ఎనామిల్ అరిగిపోవడం. మీ వయస్సు పెరిగే కొద్దీ, దంతాల ఎనామిల్ తగ్గిపోయే కొద్దీ.. దంతాల రంగు మారుతుంది. కొంతమందికి దంతాలలో జన్యుపరంగా పసుపు రంగు ఉంటుంది. తెల్లటి రంగు ఉన్నవారికి చాలా తెల్లటి దంతాలు ఉండవు. అదే సమయంలో ముదురు రంగులో ఉన్నవారి దంతాలలో కొంచెం ఎక్కువ తెల్లదనం ఉంటుంది. నీటిలో ఫ్లోరోసిస్ అధికంగా ఉండటం వల్ల దంతాల రంగు కూడా ప్రభావితం అవుతుంది. అదే సమయంలో బాల్యంలో దంతాల అభివృద్ధి సరిగ్గా జరగకపోతే, దాని కారణంగా దంతాల రంగు కూడా పసుపు రంగులోకి మారుతుంది.

దంతాల పసుపును ఎలా తొలగించాలి?

దంతాల పసుపును తొలగించడానికి.. వైద్యులను సంప్రదించాలి. వారు బ్లీచింగ్ ఏజెంట్లతో దంతాల పసుపును తొలగిస్తారు. దీంతో పాటు మీరు ఇంట్లో బేకింగ్ సోడా, కొబ్బరి నూనె, పసుపు ఉపయోగించి దంతాలను తెల్లగా చేసుకోవచ్చు.

ట్రంప్ పేక మేడ కూలడం ఖాయం.. ఆయన స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారు

అమెరికా ఆర్థికవేత్త స్టేవ్ హాంకె తీవ్ర విమర్శలు

ఇతర దేశాలతో వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారని అమెరికన్ ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టేవ్ హాంకె తెలిపారు. సుంకాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని పనికిమాలినదిగా ఆయన అభివర్ణించారు. ట్రంప్ లెక్కలన్నీ తప్పుడు తడకలని ఆయన విమర్శించారు. ట్రంప్ కట్టిన పేక మేడ కూలిపోవడం ఖాయమని, సుంకాల కారణంగా ఏర్పడిన ఆర్థిక ప్రకంపనలు ట్రంప్ పేకమేడను కూల్చివేస్తాయని ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్షుడు భారత్‌పై విధించిన సుంకాన్ని 50 శాతానికి పెంచిన నేపథ్యంలో ప్రొఫెసర్ హాంక్ ఎన్‌డీటీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. నెపోలియన్ సలహాను పాటించడం అత్యుత్తమని ఆయన అన్నారు. తనను తాను నాశనం చేసుకునే ప్రక్రియలో శత్రువు విషయంలో ఎన్నడూ కల్పించుకోరాదని నెపోలియన్ చెప్పారని, ఇప్పుడు ట్రంప్ తనను తాను నాశనం చేసుకుంటున్నారని తాను భావిస్తున్నానని ప్రొఫెసర్ చెప్పారు. భారత్ విషయానికి వస్తే ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కొద్దికాలం మౌనంగా వేచి ఉండడం మంచిదని సలహా ఇచ్చారు. జీడీపీ కన్నా అధికంగా అమెరికా ప్రభుత్వం ఖర్చు చేస్తున్న కారణంగా భారీ వాణిజ్య లోటును ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు.

అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే

రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేసేందుకు దశాబ్దాలుగా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దెబ్బ తీశారని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు, ట్రంప్ మాజీ సహాయకుడు జాన్ బోల్టన్ వ్యాఖ్యానించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై భారీ సుంకాలను విధించడం.. భారత్‌ను కాదని చైనా పట్ల పక్షపాతం చూపడమేనని ఆయన విమర్శించారు. 01 ట్రంప్ చర్యలు తీవ్ర తప్పిదంగా ఆయన అభివర్ణిస్తూ అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సుంకాల విధింపుతో అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని, చైనాకు తక్కువ సుంకాలు విధించి తమకు భారీ సుంకాలు విధించడంపై భారత్ తీవ్రంగా ప్రతిస్పందించిందని ఆయన అన్నారు. ఆ మూడు దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా చేతులు కలిపే అవకాశం ఉందన్నారు.

అమ్మాయిల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష ఈ జ్యూస్..!

రోజుకో గ్లాసుడు తాగారంటే చిక్కులన్నీ పరార్..

బీట్‌రూట్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బీట్‌రూట్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, భాస్వరం ఉండటం వల్ల ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ముఖ్యంగా బీట్‌రూట్ మహిళల ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా ఉపకరిస్తుంది. ఇందులోని పోషకాలు..

బీట్‌రూట్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బీట్‌రూట్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, భాస్వరం ఉండటం వల్ల ఇది ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ముఖ్యంగా బీట్‌రూట్ మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.

రక్త పరిమాణాన్ని పెంచడంలో సహాయపడుతుంది. బీట్‌రూట్‌లో ఐరన్ మహిళల్లో రక్తహీనతను తొలగించడంలో భలేగా పని చేస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడుతుంది. బీట్‌రూట్‌లోని యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి.

2 / 5

పీరియడ్స్ సమయంలో నొప్పిని తగ్గిస్తుంది. బీట్‌రూట్‌లోని శోథ నిరోధక లక్షణాలు ఈ సమయంలో సంభవించే కడుపు నొప్పి, వాపును తగ్గిస్తాయి. బీట్‌రూట్‌లో నైట్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. అలసట నుంచి ఉపశమనం కలిగిస్తాయి. శక్తిని పెంచుతాయి.

బీట్‌రూట్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులోని పోషకాలు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. తద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది.

వరదను వదిలి బురద రాజకీయం

తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుటిల రాజకీయాలు పరాకాష్ఠకు చేరుకున్నాయి. లక్షల క్యూసెక్కుల వరదను సైతం తట్టుకొని నిలబడి, తెలంగాణ ప్రజల బతుకులను నిలబెడుతున్న బహుళార్థ సాధక ప్రాజెక్టును కూల్చేందుకు హస్తం పాలకులు చేస్తున్న కుట్రలు కుళ్లి కంపు కొడుతున్నాయి. కమిటీల మీద కమిటీలు, కమిషన్ల మీద కమిషన్లు వేస్తూ కొండను తవ్వి ఎలుకను అయినా పట్టుకోలేకపోయామని తెగ బాధ పడిపోతున్న హస్తం ప్రభుత్వాన్ని చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకున్నది. కరువు నేలపై సిరులు పండించిన ప్రాజెక్టును పండబెట్టేందుకు, తెలంగాణను ఎండబెట్టేందుకు పాలకులు చేస్తున్న కుతంత్రాల సాగును చూసి సాగుదారులు సలసల మరిగిపోతున్నారు. గోదావరి వరదను వదిలి బురద రాజకీయాలు చేస్తూ కరువును ఆహ్వానిస్తున్న తీరుపై కర్షకులు కన్నెర్ర జేస్తున్నారు. ఒకప్పటి నా తెలంగాణ కరువుకు కేరాఫ్ అడ్రస్, వలస పాలకుల పాపాలకు చితికిపోయి చితికి చేరే అన్నదాతలకు శాశ్వత చిరునామా. తలాపున గోదారి పారుతున్నా గొంతు తడారని దుస్థితి. ఆరు దశాబ్దాల పాటు మనపై అధికారం చెలాయించిన వలస పాలకులు రోత చేశారే తప్ప, మన రాత మార్చలేదు. మనల్ని గోసపుచ్చారే తప్ప, మన గోడు తీర్చలేదు. పంటలు పండక, కడుపులు నిండక, డొక్కలు ఎండిన తెలంగాణ బిడ్డలకు కాటికి దారులు వేశారే తప్ప, కన్నీళ్లు తుడవలేదు. మన దుఃఖంతో నిండి పరుగులు పెడుతున్న గోదారికి అడ్డుకట్ట వెయ్యలేదు కానీ, వాళ్లు మాత్రం ఆనకట్టలు కట్టుకున్నారు. అలాంటి దుర్భర పరిస్థితుల్లోనే ఉద్యమనేత కేసీఆర్ నీళ్లను ఒక ఉద్యమ నినాదంగా మలిచారు. మన నరనరాన పారించారు. మన కన్నీళ్లనే నీళ్లుగా తలచి తెలంగాణ ఉద్యమ సాగు చేశారు. క'నీళ్ల' సాగుబడితో వచ్చిన దిగుబడి మన తెలంగాణ. కాబట్టి, స్వరాష్ట్రంలో నీళ్లను తొలి ప్రాధాన్య అంశంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నారు. పాలనా పగ్గాలు చేపట్టిన తొలి రోజు నుంచే గంగమ్మను దివి నుంచి భువికి తేవాలని సంకల్పించారు. అభినవ భగీరథుడి అవతారమెత్తారు. నిత్యం మేధోమథనం చేసి, రేయింబవళ్లు శ్రమించి గంగమ్మను నెత్తిన మోస్తున్న కాళేశ్వరుడి పేరిట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. గోదారమ్మను తెలంగాణ తల్లి ఒడికి చేర్చారు. పాతాళంలో పారుతున్న గోదారికి తెలంగాణకు దారి చూపించారు. ఆ గోదారమ్మ రాకతోనే తెలంగాణ ఇంట సిరుల పంట పండింది. అట్లాంటి ప్రాజెక్టుపైనే నేడు కాంగ్రెస్ పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. ఆరోపణల అబాంధాలు వేసి కూలగొట్టాలని చూస్తున్నారు. పచ్చని తెలంగాణ మోడుబారేలా చేయాలని కుట్రలు పన్నుతున్నారు. అందులో భాగంగానే కమిషన్ పేరు చెప్పుకొని, పనికిరాని కాగితాలను ముందటేసుకొని కారుకూతలు కూస్తున్నారు.

తెలంగాణను నిలబెట్టిన ప్రాజెక్టును పడగొట్టాలని కాంగ్రెస్ సర్కారు టక్కు టమార విద్యలన్నీ ప్రదర్శిస్తున్నది. లక్షల ఎకరాల బీడు భూమి గొంతు తడిపిన ప్రాజెక్టుపై, కోట్ల మందికి అన్నం పెట్టిన ప్రాజెక్టుపై ఎన్నో కమిటీలు, కమిషన్లు వేస్తున్నది. ఇప్పటి ఘోష్ కమిషన్ మాత్రమే కాదు, గతంలో అనేక కమిటీలు కాళేశ్వరాన్ని కదిలించలేక చతికిల పడ్డాయి. మేడిగడ్డ ప్రమాదం జరిగిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) హడావుడిగా పరుగులు పెడుతూ తెలంగాణలో వాలింది. కేసీఆర్‌పై బట్టకాల్చి మీద వేసేందుకు మేడిగడ్డ ఏడవ బ్లాక్‌లో కుంగిన పిల్లర్ల పరైల మధ్య పురైలు పెట్టి వెతికింది. వాళ్లకేం కానరాకపోవడంతో నిందలేసి వెళ్తూ వెళ్తూ చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో నైపుణ్యం లేని నిపుణుల కమిటీని వేసింది. దారినపోయే దానయ్య చెప్పే కాకమ్మ కబుర్లు చెబుతూ ఆ కమిటీ ఒక నివేదిక ఇచ్చింది. కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు ఆ నివేదికలో ఏముందో భూతద్దం పెట్టి వెతకాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో ఒక కమిటీ, ఇతర నిపుణులతో మరో కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీలు ఏం చెప్పాయో ఇప్పటికీ తెలువదు. అదీ చాలాదన్నట్టు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో సర్కారు మరో విచారణ చేయించింది అయినా సంతృప్తి పడని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏడాదికి పైగా సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఆ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను పీల్చి పిప్పి చేసి తమకు కావలసిన కట్టు కథలు తయారు చేసి ఇచ్చేందుకు అధికారుల కమిటీని వేసింది. ఆ కమిటీ కూడా నివేదిక ఇచ్చేసింది. ఒక్క ప్రాజెక్టు కోసం పదుల సంఖ్యలో కమిటీలు, కమిషన్లు. అయినా ఒక్క కమిటీ కూడా పరైలను పూడ్చే మార్గం చెప్పలే. బాగు చేయాలన్న బుద్ధి సర్కారుకు లేనప్పుడు.. కమిటీలకు ఎక్కడి నుంచి వస్తుంది? అయినా ఈ కమిటీలన్నీ వేసింది.. బురద జల్లేందుకే తప్ప, మరమ్మతుల మార్గం చూపడానికి కాదు కదా?

ప్రమాదం జరిగింది ఒక్క మేడిగడ్డ ప్రాజెక్టులో మాత్రమే. అందులోనూ ఏడవ బ్లాక్‌లోనే. ఏడో బ్లాక్‌లో ఒకటో, రెండో పిల్లర్‌లు మాత్రమే కుంగిపోయాయి. ఇంకా సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు మహా కట్టడాల వలె నిలబడే ఉన్నాయి. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదు. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 203 కిలోమీటర్ల పొడవైన టన్నెల్, వందల కిలోమీటర్ల పొడవైన కాలువలు, 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం, 240 టీఎంసీల నీటిని తోడే సౌలభ్యం. ఇదీ సమగ్రంగా కాళేశ్వరం స్వరూపం. కాళేశ్వరం రూపుదిద్దుకున్నాకే ఎస్సారెస్పీ ప్రాజెక్టు బతికి బట్టకట్టి నల్లగొండ, సూర్యాపేట చివరి అంచులకు పరుగులు పెట్టింది. కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్, అన్నపూర్ణ, రంగనాయకసాగర్.. ఇలా ఎన్నో రిజర్వాయర్లు తెలంగాణ తల్లికి జలహారతి పట్టాయి. ఒక బ్యారేజీకి చిన్న ప్రమాదం జరిగినంత మాత్రాన ప్రాజెక్టు మొత్తం పనికి రాకుండా పోతుందా? మేడిగడ్డకు జరిగిన ప్రమాదం మహాసముద్రంలోని ఒక నీటి బిందువు లాంటిది. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గంధమల్లకు శంకుస్థాపన చేయలేదా? మల్లన్నసాగర్ నీళ్లతో మూసీ మురికిని కడుగుతానని ప్రగల్భాలు పలకలేదా? ఇవన్నీ కాళేశ్వరం ఫలాలు కావా? ఎఇప్పుడు కూడా ఎగువ గోదారి, కడెం నది ఎండిపోయి ఉన్నాయి. కానీ, దిగువ గోదావరిలో సంద్రం దిశగా ప్రాణహిత పరుగులు పెడుతున్నది. ఇలాంటి సందర్భంలోనే కదా కాళేశ్వరాన్ని ఉపయోగించుకోవాల్సింది. కన్నెపల్లి పంప్‌హౌజ్ మోటర్లను రన్ చేసి గోదావరిని ఎగువకు పరుగులు పెట్టించాల్సింది ఇప్పుడే కదా? గోదారిని ఎత్తిపోసి అన్నారానికి, అక్కడినుంచి సుందిళ్లకు, తద్వారా రిజర్వాయర్లు, కుంటలు, చెరువులు నింపుకోవాల్సింది. అప్పుడే చెరువులు మత్తళ్లు దుంకుతాయి. పంటలు పండుతాయి. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలనే కుట్రతో కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది నీళ్లను ఎత్తిపోయలేదు. వర్షాకాలంలో సమృద్ధిగా వాన పడటంతో నీళ్లు సరిపోయాయి. కానీ, యాసంగికి వచ్చేసరికి లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. ఈ యేడు వర్షాలు కూడా లేవు. ఆగస్టులోనే పంటలు ఎండిపోతున్నాయి. చాలా చోట్ల విత్తిన విత్తు భూమిలోనే మాడిపోతున్నాయి. ఇప్పుడు కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను ఎత్తిపోసి చెరువులు నింపకపోతే రాబోయే రోజుల్లో దుర్భర పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. నీళ్లున్నప్పుడే దారి మళ్లించాలి. లేకపోతే ఆ నీళ్ల కోసం రాష్ట్రాలతో కాదు, మనలో మనమే కొట్లాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బురద రాజకీయాలు మాని, ప్రాణహిత వరదను తెలంగాణ భూములకు మళ్లించాలి. ఇప్పుడు కూడా ఎగువ గోదారి, కడెం నది ఎండిపోయి ఉన్నాయి. కానీ, దిగువ గోదావరిలో సంద్రం దిశగా ప్రాణహిత పరుగులు పెడుతున్నది. ఇలాంటి సందర్భంలోనే కదా కాళేశ్వరాన్ని ఉపయోగించుకోవాల్సింది. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను రన్ చేసి గోదావరిని ఎగువకు పరుగులు పెట్టించాల్సింది ఇప్పుడే కదా? గోదారిని ఎత్తిపోసి అన్నారానికి, అక్కడినుంచి సుందిళ్లకు, తద్వారా రిజర్వాయర్లు, కుంటలు, చెరువులు నింపుకోవాల్సింది. అప్పుడే చెరువులు మత్తళ్లు దుంకుతాయి.

బాధల కడలిలో బ్రాహ్మణ పరిషత్



అగ్రవర్ణంగా పరిగణింపబడే బ్రాహ్మణ కులంలోని పేదలను దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్లకు కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నది. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటుచేసి పేద బ్రాహ్మణ విద్యార్థులకు, నిరుద్యోగులకు ఆర్థిక సాయం అందించాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. 2018-2023 వరకు ఏటా రూ.100 కోట్లు మంజూరు చేస్తూ పేద బ్రాహ్మణుల స్థితిగతులు మెరుగుపడటానికి దోహదపడింది. ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు, మైనారిటీలకు సాయపడినట్లే పేద బ్రాహ్మణులకు పలు రకాల పథకాలను అమలుచేసి వారి చీకటి బతుకుల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేసింది. వాటిలో విదేశీ విద్య కోసం అమలు చేసిన వివేకానంద ఓవర్సీస్ స్కీం ముఖ్యమైనది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండాలి. సమన్యాయం పాటించాలి. కుల ద్వేషం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం. కానీ, ప్రస్తుత అధికార పార్టీ నేతలు మాత్రం అందరి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని వేదికల మీద చెవులు కోసిన మేకలా అరిచి మరి ఉపన్యసిస్తూ అగ్ర వర్ణ పేదలను మాటలతో మభ్యపెడుతున్నారు. ఒక్క పైసా, అదీ ఎడమచేతితో కూడా విదిలించడం లేదు. పేపర్లలో 'అన్ని కోట్లు ఇచ్చాం, ఇన్ని కోట్లిచ్చాం' అని గొప్పగా చెబుతూ ప్రచారం చేసుకుంటున్నారు. కొట్టి ఏడ్చే వాడితో తిట్టి నవ్వే వాడితో నెగ్గడం కష్టం. ముఖ్యంగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విషయంలో అత్యంత ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం విచారకరం. ఈ పరిషత్ అమలు చేసే పథకాలను అటక మీదకు ఎక్కిస్తున్నారని వారి వ్యవహారశైలి తెలియజేస్తున్నది. ఉదాహరణకు విదేశీ విద్యా పథకం కింద 2023లోనే మంజూరైన 300 మంది లబ్ధిదారులకు రెండున్నర సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా అందించిన దాఖలా లేదు. ఈ పథకం ప్రకారం ప్రతి విద్యార్థికి నిబంధనల మేరకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తారు. 2022-23లో అమెరికా తదితర దేశాలకు మాస్టర్ డిగ్రీ చేయడానికి వెళ్లిన విద్యార్థులు బ్యాంకుల్లో రూ.40 లక్షల వరకు లోన్ తీసుకున్నారు. వారి చదువు ముగిసింది. కానీ, దురదృష్టవశాత్తు అమెరికాలో ట్రంప్ విధానాలు విద్యార్థుల భవితవ్యానికి సవాలుగా మారాయి. పార్ట్ టైం జాబులు చేయనీయటం లేదు. దాదాపు 75 శాతం విద్యార్థులు నిరుద్యోగ నిర్వేదంలో ఉన్నారు. మూడు సంవత్సరాల కాలం ముగుస్తుండటంతో హెచ్-1బీ ఆధారిత ఉద్యోగాలు రాక, తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అమెరికా ప్రభుత్వ నియమాల ప్రకారం మూడు ప్రయత్నాల్లో కూడా హెచ్-1బీ వీసా రాకపోతే అక్కడ ఉండటానికి వీలుండదు. వారు తిరిగివస్తే అప్పులు తీర్చడం కష్టమవుతుంది. అందువల్ల విద్యార్థులు మరో కోర్సులో చేరుతున్నారు. ఈ విధంగా ఉద్యోగాలు రాక, అప్పులు, ఈఎంఐలు చెల్లించలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నరకం అనుభవిస్తున్నారు. కాబట్టి, ఈ లోపు రెండు సంవత్సరాల గ్రేస్ పీరియడ్ ముగియడంతో లోన్ తాలూకు ఈఎంఐలు ప్రారంభమయ్యాయి. దాంతో తల్లిదండ్రులు అతికష్టం మీద కడుతున్నారు. ఈ ఇబ్బందుల గురించి ముఖ్యమంత్రికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదు. కారణం బ్రాహ్మణులు ధర్నాలు చేయరు, కనీసం గట్టిగా అడగలేరు. గుండెలు మండుతున్నా, తామే కాలిపోతున్నా అంతా విధి లీల అని నిట్టూర్పులు విడిచే లక్షణం కలిగినవారు. వీళ్ల మనస్తత్వం ఎరిగిన హరీశ్‌రావు స్వయంగా చొరవ తీసుకొని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ప్రతిపక్షాల ఒత్తిడి భరించలేక 2025 మార్చిలో రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి, రూ.50 కోట్లయినా ఇస్తామని మాట మార్చి, రూ.25 కోట్లు కేటాయించి, చివరకు మార్చి 21న రూ.12.5 కోట్లు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు విడుదల చేశారు. ఆ నిధులను అందరికీ సమానంగా పంపిణీ చేయాలని వైస్ చైర్మన్ శైలజ రామయ్యర్ నిర్ణయించారు. ప్రతి విద్యార్థికి రూ.4,30,000 అందిస్తామని చెప్పి బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో వేస్తామని హామీ ఇచ్చారు. కానీ, మూడు వారాలు గడిచిపోయాక ఆ నిధులను ఏలికలు తిరిగి వెనక్కి తీసుకోవడం శోచనీయం. ఇటీవల జూన్‌లో రూ.25 కోట్లు నిధులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంతా సంబురాలు జరుపుకొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మనసున్న మారాజు అని కీర్తించారు. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఫొటోలకు అస్మదీయులు క్షీరాభిషేకాలు చేశారు. జూన్ పోయి ఆగస్టులోకి వచ్చేశాం. లబ్ధిదారుల ఖాతాల్లో ఇంతవరకు నగదు జమ కాలేదు. మళ్లీ ఆ ఫండ్స్‌ను వాపస్ తీసుకుంటారేమోనని విద్యార్థులు ఆందోళన పడుతున్నారు. విదేశాల్లో విద్య కోసం వెళ్లిన బ్రాహ్మణ పేద విద్యార్థులకు అక్కడ అంట్లు తోమడానికి కూడా అనుమతి దొరకడం లేదు. అందాల పోటీలకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టిన సర్కారు, కనీసం విద్యార్థులకు రూ.25 కోట్లు ఇవ్వడానికి వెనుకాడుతుండటం విచారకరం. అధికార పార్టీ బ్రాహ్మణుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ, వారి పట్ల గల కుల ద్వేషాన్ని బహిరంగంగానే వెళ్లగక్కుతున్నది. బ్రాహ్మణులు కూడా సమాజంలో ఒక భాగమని పాలకులు గ్రహిస్తే మంచిది. బ్రాహ్మణులే కాదు, కులాలన్నిటి పట్ల ప్రభుత్వం సమన్యాయం పాటించాలి.

ఆన్‌లైన్ ఫుడ్ డెలవరీలో కొత్త మోసం..!
జాగ్రత్త పడకుంటే తీవ్రంగా నష్టపోతారు..

తాజాగా వైరల్ అవుతున్న వీడియో ప్రకారం, ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్ చేసేటప్పుడు కొత్త మోసం జరుగుతోంది. డెలివరీ బాయ్ ప్రమాదానికి గురయ్యాడని అబద్ధం చెప్పి, ఆర్డర్ రద్దు చేసి, కస్టమర్‌కు రీఫండ్ వస్తుంది. తర్వాత డెలివరీ బాయ్ నేరుగా కస్టమర్ నుంచి డబ్బులు తీసుకుంటాడు. ఈ రోజుల్లో అందరూ ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తున్నారు. మీరు కూడా అలాగే చేస్తుంటే, కొంచెం జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే మార్కెట్లో కొత్త స్కామ్ వెలుగు చూసింది. ఈ మోసం చాలా సైలెంట్‌గా జరుగుతోంది. ఈ స్కామ్ గురించి తెలుసుకుంటే.. అది కేవలం సిస్టమ్ లోపం అని మీరు అనుకుంటారు. కానీ వాస్తవానికి ఇది రెస్టారెంట్‌కు హాని కలిగించే, కస్టమర్‌లను తప్పుదారి పట్టించే ఉచ్చు తాజాగా సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. దీనిలో ఒక కంటెంట్ సృష్టికర్త తనతో జరిగిన సంఘటనను అందరితో పంచుకున్నాడు. అది కాస్త వైరల్ అయింది. ఆ వీడియోలో.. నేను నా కోసం పిజ్జా ఆర్డర్ చేశాను. 15-20 నిమిషాల తర్వాత డెలివరీ బాయ్‌కి ప్రమాదం జరిగిందని మాకు కాల్ వచ్చింది. కాబట్టి రెస్టారెంట్ నేరుగా ఆర్డర్ డెలివరీ చేస్తుందని అతను చెప్పాడు. దీని తర్వాత నేను స్వయంగా రెస్టారెంట్ వారిని సంప్రదించాను, అక్కడ మేం డైరెక్ట్ డెలివరీ చేయమని నాకు సమాధానం వచ్చింది. ఇది విన్న తర్వాత నాకు కొంచెం అనుమానం వచ్చింది. దీని తర్వాత అతను స్విగ్గీ కస్టమర్ కేర్‌తో మాట్లాడాడు. ఆ తర్వాత నాకు సమాధానం వచ్చింది. ఆర్డర్ పూర్తి కాలేదు, కాబట్టి మొత్తం డబ్బు తిరిగి ఇచ్చారు. కొద్ది సేపటి తర్వాత డెలవరీ బాయ్ పిజ్జా తీసుకొని వచ్చాడు. మీకు రీఫండ్ వచ్చి ఉంటుంది.. ఇప్పుడు మీరు నాకు పిజ్జా డబ్బులు ఇచ్చేసి ఈ ఆర్డర్ తీసుకోండి సార్ అని పిజ్జా డెలవరీ బాయ్ అన్నాడు. కస్టమర్‌కు అనుమానం వచ్చి రెస్టారెంట్‌కు కాల్ చేశాడు. ఆ రెస్టారెంట్ మేనేజర్ మాత్రం డబ్బు చెల్లించకండి.. పిజ్జా తీసుకోండి అని కస్టమర్‌కు చెప్పడంతో అతనికి అసలు విషయం అర్థమైంది. ప్లాట్‌ఫామ్ ద్వారా కస్టమర్ నుండి ఆర్డర్ తీసుకొని.. దానిని యాక్సిడెంట్ అనే అబద్ధంతో రద్దు చేస్తారు. కస్టమర్‌కి కంపెనీ నుంచి రీఫండ్ వస్తుంది. తరువాత యాక్సిడెంట్ అని అబద్ధం చెప్పిన డెలవరీ బాయ్ ఆ ఫుడ్‌ను కస్టమర్‌కు ఇచ్చి, అతని నుంచి నేరుగా డబ్బును తీసుకుంటున్నాడు. ఇది కంపెనీకి వెళ్లదు.. డెలవరీ బాయ్ జేబులోకి వెళ్తుంది. అతను యాక్సిడెంట్ అని అబద్ధం చెప్పి.. కంపెనీని మోసం చేస్తున్నాడు

ట్రక్ డ్రైవర్లకు టాటా మోటర్స్ మహిళా ఉద్యోగుల అదిరిపోయే సర్‌ప్రైజ్.. చేతితో చేసిన రాఖీలతో..

ఈ రక్షా బంధన్.. టాటా మోటార్స్ తయారీదారులు, రవాణాదారుల మధ్య అందమైన సంబంధానికి చిహ్నంగా నిలుస్తుంది. జంషెడ్‌పూర్ ప్లాంట్ దుర్గా లైన్‌లోని మహిళలు ట్రక్ డ్రైవర్ల కోసం స్వయంగా తయారు చేసిన రాఖీలు ప్రేమ, ఆప్యాయతకు చిహ్నంగా నిలుస్తున్నాయి. అవిశ్రాంతంగా శ్రమిస్తూ నిత్యం డ్రైవింగ్‌లో బిజీగా ఉండే డ్రైవరకు ఇది ఒక మధురమైన జ్ఞాపకంగా నిలుస్తుంది. ట్రక్ డ్రైవర్ల జీవితమంటేనే..అవిశ్రాంత పని.. అనుక్షణం అప్రమత్తతో ఉండాలి. ఎంతో మంది డ్రైవర్లు నిద్రలేని రాత్రులు గడుపుతుంటారు. ఈ రక్షాబంధన్ సందర్భంగా టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్.. టీవీ9 నెట్‌వర్క్ భాగస్వామ్యంతో.. సాటిలేని డ్రైవర్ల స్ఫూర్తికి సెల్యూట్ చేస్తుంది. "రక్షా కా బంధన్ టాటా ట్రక్కులు, దేశ్ కే ట్రక్కులు".. అనే నినాదాన్ని బలపరుస్తుంది. టాటా జంషెడ్‌పూర్ ప్లాంట్ దుర్గా లైన్‌లోని మహిళలు చేతితో అద్భుతమైన రాఖీలను తయారు చేశారు. ఇవి సాధారణ రాఖీలు కాదు. ట్రక్ సారథుల కోసం వారి మంచి మనస్సు, ఆశీస్సులతో చేసిన రాఖీలు. అంతేకాకుండా ట్రక్ డ్రైవర్లకు రక్షణ, గౌరవానికి సంబంధించి ప్రేమపూర్వక లేఖలు రాశారు. రాఖీలతో పాటు ఈ సందేశాలను పంపించారు. మహిళల ఈ చొరవ ట్రక్ డ్రైవర్ల సంతోషానికి కారణమైందని చెప్పొచ్చు. ఈ రాఖీలతో రక్షణ అంటే క్రాష్-టెస్ట్ చేయబడిన సేఫ్ అల్ట్రా, సిగ్నా , ప్రైమా టాటా ట్రక్కులు, ఇంజిన్ బ్రేక్‌లు, హిల్ స్టార్ట్ అసిస్ట్ వంటి యాక్టివ్ సేఫ్టీ ఫీచర్లు లేదా ఈ టాటా ట్రక్కులలో డ్రైవర్ మానిటరింగ్ సిస్టమ్, %ూాణాూూ% ఎంపికలు మాత్రమే కాదనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కొన్ని సార్లు చిన్న పనులు కూడా గొప్ప సంతోషాలకు కారణమవుతాయి. నిశబ్ద బంధాలు, దేశాన్ని కదిలించే ట్రక్కులను నిర్మించడంలో సదరు మహిళలు భాగమవడం గర్వంగా ఉందని కంపెనీ తెలిపింది. ఈ రక్షా బంధన్.. టాటా మోటార్స్ తయారీదారులు, రవాణాదారుల మధ్య అందమైన సంబంధానికి చిహ్నంగా నిలుస్తుంది.

ఓపెన్‌ఏఐ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుంది..'
సత్య నాదెళ్లకు ఎలాన్ మస్క్ వార్నింగ్!

మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల %+ూ%-5 మోడల్‌ను ప్రారంభించారు. ఆయన స్వయంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో దాని గురించి సమాచారం ఇచ్చారు. ఎలోన్ మస్క్ తన పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ ఓపెన్ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుందని అంటూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారు. సత్య నాదెళ్ల అతనికి బదులిస్తూ, 50 సంవత్సరాలలో చాలా మంది వచ్చి వెళ్లిపోయారని చమత్కరించారు. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల 5 ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిని ఆయన ఇప్పటివరక అత్యంత శక్తివంతమైన మోడల్‌గా అభివర్ణించారు. దీనిపై, టెక్ దిగ్గజం ఎలోన్ మస్క్ రాబోయే రోజుల్లో ఓపెన్ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. సత్య నాదెళ్ల అతనికి బదులిస్తూ, 50 సంవత్సరాలలో చాలా మంది వచ్చి వెళ్లిపోయారని చమత్కరించారు. ఇది అజూర్ క్లౌడ్‌పై శిక్షణ పొందిందని, ఇప్పుడు ఇది మైక్రోసాఫ్ట్ 365 కోపిలట్, మైక్రోసాఫ్ట్ కోపిలట్, గిట్‌హబ్ కోపిలట్, అజూర్ %ూ×% ఫౌండ్రీలకు శక్తినిస్తుందని ఆయన అన్నారు 5 మెరుగైన కోడింగ్ నైపుణ్యాలు, అధునాతన చాట్ ఫీచర్లను తీసుకువస్తుందని, ఇది వినియోగదారులు, డెవలపర్లు, సంస్థలకు గేమ్-ఛేంజర్‌గా ఉంటుందని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %ఽ%లో పోస్ట్ చేస్తూ, రెండున్నర సంవత్సరాల క్రితం బింగ్‌లో 4 ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు ప్రయాణం అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. పురోగతి వేగం మరింత పెరుగుతోందని ఆయన అన్నారు. 5 ను మైక్రోసాఫ్ట్ పర్యావరణ వ్యవస్థలో విలీనం చేస్తారు. మైక్రోసాఫ్ట్ కోపైలట్ ఇప్పుడు %+ూ%-5 ద్వారా శక్తినిచ్చే స్మార్ట్ మోడ్‌ను కలిగి ఉంటుంది. ఇది మెరుగైన సమాధానాలు, సృజనాత్మక అవుట్‌పుట్‌లను అందిస్తుంది. సందర్భాన్ని బట్టి స్పందిస్తుంది. మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ వినియోగదారులు సంక్లిష్టమైన ప్రశ్నలకు సమాధానాలు, సుదీర్ఘ సంభాషణలలో స్థిరత్వం, ఇమెయిల్-పత్రాల విశ్లేషణను చేస్తుంది. డెవలపర్‌ల కోసం, గిట్‌హబ్ కోపైలట్, విజువల్ స్టూడియో కోడ్‌లోని దీర్ఘ, సంక్లిష్టమైన కోడింగ్ పనులను నిర్వహిస్తాయి. అజూర్ ఫౌండ్రీలోని కొత్త మోడల్ రౌటర్ పనితీరు, ఖర్చు ఆధారంగా ప్రశ్నను ఉత్తమ మోడల్‌కు సరిపోల్చుతుంది. కానీ ఈ ప్రకటన తర్వాత, సోషల్ మీడియా పై ఒక సంచలనం చెలరేగింది. నాదెళ్ల పోస్ట్ పై టెస్లా, స్పేస్ ఎక్స్ %జఙూ% ఎలోన్ మస్క్, మైక్రోసాఫ్ట్ ను సజీవంగా తినబోతోందని వ్యాఖ్యానించారు. %ూజూవఙూ×% తో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం కంపెనీకి హాని కలిగించవచ్చని మస్క్ సూచించాడు. అయితే, కొంతమంది నెటిజన్లు 2030 వరకు మోడళ్లను ఉపయోగించే, విక్రయించే హక్కులు మైక్రోసాఫ్ట్ కు ఉన్నాయని ఎత్తి చూపారు. ఎలన్ మస్క్‌కు సత్య నాదెళ్ల బదులిస్తూ, ప్రజలు 50 సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు, అదే సరదా! ప్రతిరోజూ మనం కొత్తది నేర్చుకుంటాము, ఆవిష్కరణలు చేస్తాము, భాగస్వామ్యాలు చేసుకుంటాము. ఆయన అజూర్ లో గ్రోక్ 4 కోసం ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. గ్రోక్ 5 కోసం వేచి ఉండమని అన్నారు. నాదెళ్ల సానుకూలతను ప్రజలు ప్రశంసించారు, కొందరు ఆయన దౌత్య శైలిని భారత సంతతికి చెందిన %జజూ% ల ప్రత్యేకతగా అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మక, ఆర్థిక బలాన్ని కూడా ప్రశంసించారు. చాలా మంది మస్క్ వ్యాఖ్యను అకాలమైనదిగా భావించారు. ప్రస్తుతం, మైక్రోసాఫ్ట్ %ూ×%లో తన పట్టును బలోపేతం చేసుకుంటోంది.

వాహనదారులకు గుడ్‌న్యూస్..
ఇక టోల్ ఛార్జ్ రూ.15లే.. ఆగస్ట్ 15 నుంచి అమలు!

ప్రతి ఒక్కరూ %ఖీూఖ్ఖ%ష్ట% వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదా? ప్రతి ఒక్కరూ వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదు. అయితే, రోజువారీ ప్రయాణికులు చెల్లించే టోల్ ఛార్జీలను తగ్గించడం దీని లక్ష్యం. వార్షిక పాస్ కొనడానికి ఇష్టపడని వారికి, వారి ప్రస్తుత యథాతథంగాదేశంలోని వాహనదారులకు శుభవార్త తెలిపింది కేంద్రం. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ నిన్న జూన్ 18న ఒక కీలక ప్రకటన చేశారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రారంభం గురించి తెలియజేశారు. ఈ కొత్త పాస్ ప్రవేశపెట్టడం వల్ల ప్రైవేట్ వాహనదారులకు చాలా డబ్బు, సమయం ఆదా అవుతుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ పాస్ ద్వారా డ్రైవర్లు కేవలం రూ. 15కే టోల్ ప్లాజాను దాటగలరని, ఇది ప్రస్తుత ఖర్చు కంటే చాలా తక్కువ అని గడ్కరీ అన్నారు.

వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ధర రూ.3000

వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రయోజనాలను వివరిస్తూ నితిన్ గడ్కరీ ఈ పాస్ ధర రూ.3000గా నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో వాహనదారులు 200 ప్రయాణాలు చేయవచ్చని చెప్పారు. ఇక్కడ 'ఒక ప్రయాణం' అంటే ఒక టోల్ ప్లాజాను దాటడం. ఈ లెక్క ప్రకారం.. రూ.3000కి 200 టోల్‌లను దాటడం అంటే టోల్‌కు కేవలం రూ.15 మాత్రమే ఖర్చవుతుందని అన్నారు. సాధారణంగా, మీరు ఏదైనా టోల్ ప్లాజా గుండా ఒకసారి వెళ్ళడానికి సగటున రూ.50 చెల్లిస్తే, 200 టోల్ ప్లాజాలను దాటడానికి మీరు మొత్తం రూ.10,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ వార్షిక పాస్‌ని ఉపయోగించడం ద్వారా మీరు నేరుగా రూ.7000 వరకు ఆదా చేయవచ్చు.

వార్షిక పాస్ ప్రయోజనాలు:

కొత్త వార్షిక పాస్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న %ఖీూఖ్ఖ%ష్ట%ను తరచుగా రీఛార్జ్ చేసుకోవాలి. అయితే వార్షిక పాస్‌ను సంవత్సరానికి ఒకసారి మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. దాని చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత మీరు దానిని మళ్ళీ పునరుద్ధరించాలి. ఈ వార్షిక పాస్ జారీ చేసిన తర్వాత ప్రజలు టోల్ చెల్లించడానికి పొడవైన క్యూలలో నిలబడే ఇబ్బంది నుండి కూడా బయటపడతారు. ఇది చాలా సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చొరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.

వార్షిక పాస్ కోసం ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి

ఆగస్టు 15 నుండి ఇప్పటికే ఉన్న వినియోగదారులు వార్షిక పాస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి రాజ్‌మార్గ్ యాత్ర యాప్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ లేదా లను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు.

ఇది తప్పనిసరియా?

ప్రతి ఒక్కరూ వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదా? ప్రతి ఒక్కరూ వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదు. అయితే, రోజువారీ ప్రయాణికులు చెల్లించే టోల్ ఛార్జీలను తగ్గించడం దీని లక్ష్యం. వార్షిక పాస్ కొనడానికి ఇష్టపడని వారికి, వారి ప్రస్తుత యథాతథంగా పనిచేస్తుంది. టోల్ ప్లాజాలలో వర్తించే విధంగా వినియోగదారులు దీనిని సాధారణ లావాదేవీల కోసం ఉపయోగించాల్సి ఉంటుంది.

పిల్లల కోసం ఎల్ఐసీలో అద్భుతమైన పాలసీ..
రోజుకు రూ.150 డిపాజిట్ చేస్తే రూ.26 లక్షలు

ఎల్ఐసీ జీవన్ తరుణ్ అనేది పిల్లల విద్య, భవిష్యత్తు ప్రణాళికలకు ఆర్థిక సహాయం అందించే బీమా పథకం. ఇది పొదుపు, రక్షణ రెండింటి ప్రయోజనాలను అందించే పరిమిత ప్రీమియం చెల్లింపు పథకం. ఈ పథకం కింద పాలసీదారుడు తన.. జీవవఙుఅ ఖుతీబఅ ఖ్రశ్రీఖఅ%: ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదువుకోవాలని, సురక్షితమైన భవిష్యత్తును కలిగి ఉండాలని కోరుకుంటారు. కానీ చాలా సార్లు ఆర్థిక సమస్యలు పిల్లల కలలను నెరవేరకుండా చేస్తాయి. అటువంటి పరిస్థితిలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా "జీవన్ తరుణ్ పాలసీ" పిల్లలకు మెరుగైన భవిష్యత్తును భద్రపరచడానికి ఒక గొప్ప మార్గం. పిల్లల విద్య, యువత ముఖ్యమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పాలసీని ప్రత్యేకంగా రూపొందించారు. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 150 పెట్టుబడి పెట్టడం ద్వారా రూ. 26 లక్షల నిధిని సృష్టించవచ్చు. ఎలాగో తెలుసుకుందాం.. ఎల్ఐసీ జీవన్ తరుణ్ పాలసీ అంటే ఏమిటి?ఎల్ఐసీ జీవన్ తరుణ్ అనేది పిల్లల విద్య, భవిష్యత్తు ప్రణాళికలకు ఆర్థిక సహాయం అందించే బీమా పథకం. ఇది పొదుపు, రక్షణ రెండింటి ప్రయోజనాలను అందించే పరిమిత ప్రీమియం చెల్లింపు పథకం. ఈ పథకం కింద పాలసీదారుడు తన బిడ్డకు 25 సంవత్సరాలు నిండే వరకు నిర్ణీత కాలానికి పెట్టుబడి పెడతాడు. ప్రతిఫలంగా పెద్ద మొత్తాన్ని పొందుతాడు.

రోజుకు రూ.150 పెట్టుబడి పెట్టి 26 లక్షలు

ఈ పాలసీలో మీరు రోజుకు రూ. 150 మాత్రమే డిపాజిట్ చేస్తే ఒక నెలలో మొత్తం పెట్టుబడి రూ. 4,500 ఇన్వెస్ట్ చేస్తారు. ఈ మొత్తం ఒక సంవత్సరంలో రూ. 54,000. ఇప్పుడు మీరు ఈ పాలసీని బిడ్డకు 1 సంవత్సరం వయసులో ప్రారంభించి 25 సంవత్సరాలు కొనసాగించారని అనుకుందాం. పాలసీ చివరిలో మీరు రూ. 26 లక్షల వరకు మెచ్యూరిటీ మొత్తాన్ని పొందవచ్చు. ఇందులో సమ్ అష్యూర్డ్, వార్షిక బోనస్, చివరి అదనపు బోనస్ ఉంటాయి.

పాలసీలో చేరడానికి వయోపరిమితి ఎంత?

ఈ పథకాన్ని పొందడానికి పిల్లల వయస్సు కనీసం 90 రోజులు. గరిష్టంగా 12 సంవత్సరాలు ఉండాలి. పిల్లల వయస్సు 12 సంవత్సరాలు పైబడి ఉంటే ఈ పథకాన్ని వారి కోసం తీసుకోలేరు. పాలసీ మొత్తం వ్యవధి పిల్లల వయస్సు ప్రకారం నిర్ణయిస్తారు.

మీకు డబ్బు ఎప్పుడు వస్తుంది?

ఈ పాలసీ ప్రత్యేకత ఏంటంటే ఏదైనా కారణంగా మీరు మధ్యలో డబ్బును ఉపసంహరించుకోవచ్చు. బిడ్డకు 20 సంవత్సరాలు నిండినప్పుడు అప్పటి నుండి 24 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి సంవత్సరం కొంత మొత్తాన్ని డబ్బు తిరిగి పొందుతారు. దీని తరువాత, 25వ సంవత్సరంలో మీరు మెచ్యూరిటీ మొత్తాన్ని కలిపి పొందుతారు. ఇందులో మిగిలిన హామీ మొత్తం, అన్ని బోనస్‌లు ఉంటాయి.

పన్ను మినహాయింపు, రుణ ప్రయోజనం:

ఈ పాలసీలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు ఆదాయపు పన్ను సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. అదే సమయంలో పాలసీ మెచ్యూర్ అయినప్పుడు లేదా ప్రమాదంలో మరణ ప్రయోజనం పొందినప్పుడు ఆ మొత్తం పూర్తిగా పన్ను రహితంగా ఉంటుంది. ఎందుకంటే ఇది సెక్షన్ 10(10) కింద వస్తుంది.

100 కి.మీ రేంజ్.. కేవలం రూ.60 వేలకే.. మార్కెట్‌ను షేక్ చేసే ఈవీ

జెల్లో నైట్ ప్లస్ ముందుకు వాలుగా ఉండే ఆప్రాన్‌ను కలిగి ఉంది. దీనికి పెద్ద హెడ్‌లైట్, రెండు వైపులా టర్న్ ఇండికేటర్‌లు ఉన్నాయి. దీనికి సింగిల్-పీస్ సీటు, వెనుక వైపు టేపరింగ్ ఉన్న పదునైన డిజైన్ ఉంది.. భారతీయ ద్విచక్ర వాహన సంస్థ జెలో ఎలక్ట్రిక్ దేశంలోనే అత్యంత చౌకైన హై స్పీడ్ ఎలక్ట్రిక్ స్కూటర్ జెలో నైట్ం ను విడుదల చేసింది. ఈ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర కేవలం రూ. 59,990. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ ధరలోపు కూడా కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్ అన్ని లక్షణాలను అందిస్తోంది. ఈ స్కూటర్ 100 కి.మీ పరిధిని, క్రూయిజ్ కంట్రోల్ వంటి అధునాతన లక్షణాలను కలిగి ఉంది. దీనికి ఫాలో మీ హోమ్ హెడ్‌ల్యాంప్, ఛార్జింగ్ పోర్ట్, క్రూయిజ్ కంట్రోల్, పోర్టబుల్ బ్యాటరీ ఉన్నాయి. భద్రత కోసం దీనికి ముందు, వెనుక రెండింటిలోనూ డ్రమ్ బ్రేక్‌లు, హిల్ హోల్డ్ కంట్రోల్ ఉన్నాయి. ఈ స్కూటర్‌లో 1.8 పోర్టబుల్ (లిథియం ఫెర్రస్ ఫాస్ఫేట్) బ్యాటరీ ఉంది. ఇది 100 కి.మీ పరిధిని, థర్మల్ భద్రతను, ఇంట్లో సులభంగా ఛార్జింగ్‌ను అందిస్తుంది.

గరిష్ట వేగం గంటకు 55 కి.మీ.:

ఈ స్కూటర్ 1.5% మోటారుతో పనిచేస్తుంది. ఇది ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ గరిష్టంగా 55 %వేగాన్ని చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. అన్ని డీలర్‌షిప్‌లలో బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. అలాగే డెలివరీలు ఆగస్టు 20, 2025 నుండి ప్రారంభమవుతాయి. ఎలక్ట్రిక్ ప్రస్తుతం మార్కెట్లో నాలుగు యాక్టివ్ మోడళ్లను అందిస్తోంది, వాటిలో మూడు తక్కువ-స్పీడ్ ఎలక్ట్రిక్ స్కూటర్లు కాగా, ఒకటి - సర్టిఫైడ్ స్కూటర్

డిజైన్ చాలా సులభం:

జెల్లో నైట్ ప్లస్ ముందుకు వాలుగా ఉండే ఆప్రాన్‌ను కలిగి ఉంది. దీనికి పెద్ద హెడ్‌లైట్, రెండు వైపులా టర్న్ ఇండికేటర్‌లు ఉన్నాయి. దీనికి సింగిల్-పీస్ సీటు, వెనుక వైపు టేపరింగ్ ఉన్న పదునైన డిజైన్ ఉంది. ఇది రెండు సింగిల్-టోన్ కలర్లలో లభిస్తుంది. నలుపు, తెలుపు, గ్రే, ఎల్లో కలర్స్‌లో అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది.

స్కూటర్‌ను ప్రతిరోజూ ఉపయోగించవచ్చు:

ఈ ఆవిష్కరణ సందర్భంగా జెలో ఎలక్ట్రిక్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య బహేటి మాట్లాడుతూ.. ప్రతి రోజు ఉపయోగించే వారికి ఈ స్కూటర్ అద్భుతంగా ఉంటుందని తెలిపారు. ఇందులో అద్భుతమైన భద్రతా ఫీచర్స్ ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని దీనిని తయారు చేసినట్లు చెప్పారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com